



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com





సంపుటి : 19 | సంచిక : 129 వెల : 4 గురువారం 24 ఏప్రిల్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



## ప్రశాంతంగా ఎంఎల్సి పోలింగ్

**హైదరాబాద్ :** హైదరాబాద్ స్థానిక సం స్థల ఎమ్మెల్సీ స్థానానికి బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల రిటర్నింగ్ అ ధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఉదయం 8 గం .ల నుండి సా. 4 గం.ల వరకు పోలింగ్ నిర్వహించగా, మధ్యాహ్నం 2 గంటల వరకే 78.57 శాతం ఓట్లు పో ల్ అయ్యాయని తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రధాన కా ర్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేం ద్రాల్లో మొత్తం ఓటర్లు 112 మందిలో 88మంది ఓట ర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వివరాలు 2లో

# ఆ కేసు కొట్టేయండి..



## హైకోర్టులో సిఎం రేవంత్ పిటిషన్

**హైదరాబాద్ :**సిఎం రేవంత్ రెడ్డి తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని ఆయన ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. గత ఏడాది జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బిజెపి నేత కాసం వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు. బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఆ సభలో అన్నారని వెంకటేశ్వర్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు, కేసు విచారణ ప్రక్రియను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కొందరు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసింది. రేవంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన ఆడియో, వీడియో క్లిప్పింగులను కూడా కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు వివరాలు 2లో



## ఠారెత్తిస్తున్న ఎండలు

నిజామాబాద్ లో రికార్డు స్థాయిలో 45 డిగ్రీల ఉష్ణోగ్రత హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం అత్యవసరమైతే తప్ప పగటి సమయంలో ప్రజలు బయట తిరగవద్దు మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ

**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా బుధవారంఎండలు దంచికొట్టాయి. ఎండ తీవ్రతకు ప్రజలు అల్లాడిపోయారు. వడగాల్పులు, ఉక్కపోతతో సతమతమయ్యారు. వివరాలు 2లో

# మాల్ గ్రామ పంచాయతీకి జాతీయ అవార్డు




**యాచారం:** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్ గ్రామ పంచాయతీ ఆత్మనిర్భర్ పంచాయతీ విభాగంలో జాతీయ అవార్డును కైవసం చేసుకోవడం పట్ల పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను సమీకరించుకుని, సాధికారతకు, స్వయం సమృద్ధి కి నిర్వచనంగా మారిందని వెల్లడించారు. మాల్ పంచాయతీ ఆర్థిక స్వావల ంబన కోసం కృషి చేసిన అధికారులను మంత్రి సీతక్క అభినందించారు. మాల్ ఆదర్శంగా ప్రతి గ్రామపంచాయతీ ఎదగాలని ఆకాంక్షించారు. బీహార్‌లోని మధుబనీలో గురువారం జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా అవార్డును జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డిలతో కూడిన అధికారుల బృందం స్వీకరించనుందని మంత్రి బుధవారం హైదరాబాద్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డు కింద రూ.కోటి ప్రోత్సాహక బహుమతి లభించనుంది. ఆర్థిక స్వావలంబన సాధించిన పంచాయతీలకు ఈ అవార్డు ఇస్తారు. ప్రభుత్వ నిధుల మీద ఆధారపడకుండా సొంత ఆదాయ వనరులను మాల్ గ్రామపంచాయతీ సమకూర్చుకుంది. రంగారెడ్డి, నల్గొండ జిల్లాల కూడలిలో ఉన్న మాల్ గ్రామం ఏడాదికి రూ.90 లక్షల వరకు ఆదాయాన్ని ఆర్జిస్తోందని మంత్రి ఆ ప్రకటనలో వివరించారు.



# పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

- పిసిసి అబర్వర్ల సమావేశంలో మీనాక్షి వెల్లడి
- సమావేశానికి రానివారి పేర్లు తొలగింపు

**హైదరాబాద్,ఏప్రిల్ 23:** కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారంగాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు- పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో వివరాలు 2లో

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

- బాధితులకు అండగా గులాబీ జెండా
- రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కెటిఆర్
- కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి



**వరంగల్,ఏప్రిల్ 23:** తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు.పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరి ంచు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు వివరాలు 2లో



## టెన్త్ ఫలితాల్లో రికార్డు.. 600కు 600 మార్కులు

2లో

# పేదోడికి సన్నబియ్యం బువ్వ ఆందించాలన్న ఆలోచన

- ప్రతి ఒక్కరూ ఇందుకు అర్హులు కావాలన్న లక్ష్యం
- లబ్ధిదారుడి ఇంట భోజనం చేసిన మంత్రి పొన్నం



**హుస్నాబాద్,ఏప్రిల్ 23:** పేదోళ్లు కూడా సన్నం బువ్వ తినాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడలో సన్న బియ్యం లబ్ధిదారు తలారి చంద్రయ్య ఇంట్లో మంత్రి పొన్నం, లెక్టర్ మనుచౌదరి, ఇతర అధికారులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివరాలు 2లో



# బాధిత కుటుంబాలకు ఓదార్పు

- అండగా ఉంటామన్న అమిత్ షా

**శ్రీనగర్,ఏప్రిల్ 23:** పహల్గామ్ బాధిత కుటుంబాలతో శ్రీనగర్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్ షా నివాళులర్పించారు. అమిత్ షా.. పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు. పహల్గామ్ వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ప్రశాంతంగా ఎంఎల్‌సి పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 112 ఓటర్లలో ఎక్స్ అఫిషియో మెంబర్‌లు 31 కాగా, అందులో 22 మంది ఓటు హక్కును వినియోగించుకు న్నారు. 81 మంది కార్పొరేటర్ల లో 66 మంది ఓటు హ క్కు వినియోగించుకున్నారు.'ఉదయం 8 గంటల నుం డి 10 గంటల వరకు 37.51 శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 12 గంటల వరకు 77.68 శాతం, మధ్యాహ్నం 2 గంటల వరకు 78.57 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. సా. 4 గం.ల వరకు 78.57 శా తం పోలింగ్ జరిగిందని తెలిపారు. ఎన్నికల పరి శీలకులు సురేంద్ర మోహన్ రిటర్నింగ్ అధికారితో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను రిసెప్షన్ సెంటర్ కు బందోబస్తు మధ్య తీసుకువచ్చారు. వాటిని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు. స్ట్రాంగ్ రూం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నెల 25న ఉద్యం 8 గం.లకు ఓట్ల లెక్కింపు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.

## ఆ కేసు కొట్టేయండి..

(మొదటి పేజీ తరువాయి)

సమర్పించారు. ఈ నేపథ్యంలో, ప్రజాప్రతినిధుల కోర్టులో కొనసాగుతున్న విచారణను నిలిపివేయాలని, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ సిఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసు విచారణపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే తనకు కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కూడా ఆయన తన పిటిషన్‌లో అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

## టెన్త్ ఫలితాల్లో రికార్డు.. 600కు 600 మార్కులు



**అమరావతి,ఏప్రిల్ 23:** ఎపిలో పదో పరగతి పరీక్షల ఫలితాల్లో కాకినాడ విద్యార్థిని చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకూ ఎవరికీ సాధ్యం కాని అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకుంది. బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో కాకినాడకు చెందిన విద్యార్థిని యల్ల నేహాంజని 600కు 600 మార్కులు సాధించింది. వందకు వందశాతం మార్కులు తెచ్చుకున్న తొలి విద్యార్థినిగా నేహాంజని నిలిచింది. దీంతో ఆమెపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు.కాగా.. ఎపి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం టెన్త్ ఫలితాలను విడుదల చేశారు.లోకేష్ మాట్లాడారు. ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 4,98,585 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. 81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా 93.90% ఉత్తీర్ణతతో తొలి స్థానంలో ఉందని, 1,680 పాఠశాలలు 100% ఫలితాలు సాధించాయని ఆయన ప్రశంసించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ మంత్రి లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విజయం సాధించని విద్యార్థులు నిరుత్సాహపడవద్దని, జీవితంలో రెండో అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయని, విజయం సాధించడానికి మరొక అవకాశాన్ని అందిస్తున్నామని లోకేష్ వివరించారు.

## బాధిత కుటుంబాలకు ఓదార్పు

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాద దాడిలో దాదాపు 8-10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5-7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు- సమాచారం. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీ-ఆర్‌ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. ఇక ముస్లిమా? కాదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. ఇక సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. ఉగ్ర దాడి వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటినా భారత్‌కు బయల్దేరి వచ్చేశారు. బుధవారం అత్యవసర కేబినెట్ సమావేశానికి పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

# ఠారెత్తిస్తున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం నిజామాబాద్ లో ఏకంగా రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నిజామాబాద్ లో 45.3 డిగ్రీలు, అదిలాబాద్ 45.2, నిర్మల్ 45.1, మంచిర్యాల 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ ఏడాది 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవడం ఇదే మొదటిసారి. ఇక రాష్ట్ర రాజధానిలో కూడా ఎండ ప్రతాపం చూపించింది. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో నగర వాసులు ఎండవేడికి ఉక్కిరిబిక్కిరి అయ్యారు. రానున్న మరో 3 రోజుల పాటు ఎండల తీవ్రత మరింత పెరగనున్నట్టు వాతావరణకేంద్రం అధికారులు పేర్కొన్నారు. అత్యవసరం అయితే తప్ప పగలు బయటికి రావద్దని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.**మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ :** రానున్న 3 రోజులపాటు తీవ్రమైన వడగాల్పులు, ఉక్కపోత ఉంటుందని హైదరాబాద్ వాతావరణశాఖ అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం ఎక్కువ ఉండనుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో తీవ్రమైన ఉక్కపోత, ఎండలు, వడగాల్పులు ఉండనున్న నేపథ్యంలో ఆయా జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. పగటి సమయంలో ప్రజలు బయట తిరగవద్దని సూచించారు. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాలకు తప్ప మిగిలిన అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. రాత్రిపూట కూడా వాతావరణం వేడిగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో అనేక చోట్ల పగటి ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అయితే శుక్రవారం మాత్రం రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

# పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు.

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

(మొదటి పేజీ తరువాయి)

పోసుకుంటున్న సంస్థ టీఆర్‌ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్‌ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్‌ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్‌ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్‌ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు- చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు-, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ-ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు.11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

# పేదోడికి సన్నబియ్యం బువ్వ ఆందించాలన్న ఆలోచన

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ... సన్న బియ్యం కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయమని, దేశంలో మన రాష్ట్రంలో మాత్రమే ఈ కార్యక్రమం జరుగుతుంద న్నారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని మిగతా రాష్ట్రాల్లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేసేలా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే తాను సంతోషిస్తామని అన్నారు. అయితే సన్న బియ్యం పంపిణీ ని రాద్దాంతం చేసే ప్రయత్నం చేయొద్దు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలనీ చాలా కార్యక్రమాలు కొనసాగిస్తుంది. ఎవరు హక్కుదారులు ఎవరు వాటదారులు అనే సందర్భం ఇది కాదు. సన్న బియ్యం తింటున్న ప్రజలకు ఇంకా ఏవిధంగా మేలు చేయాలనే ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఒకవైపు సన్న బియ్యం మరోవైపు ఇందిరమ్మ ఇల్లు ,కొత్త రేషన్ కార్డులు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించడానికి మెస్ చార్జీలు ,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం , ఉద్యోగ నియామకాలు చేశాం, సన్న వడ్లకి 500 బోనస్, కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు సన్న బియ్యం పథకం ఎలా ఉంది..? అని మంత్రి మల్లవ్వను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాము రేకుల గుడిసెలో నివాసం ఉంటున్నట్లు- చెప్పింది. మంత్రిని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు మల్లవ్వ మంచి భోజనం పెట్టిందన్న మంత్రి పొన్నం ప్రభాకర్ వారి కుంటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను ఉగాది పండుగ సందర్భంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సిద్ధిపేట జిల్లా, కోహెడ మండల కేంద్రంలో సన్న బియ్యం పథకం లబ్ధిదారులతో భోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పథకానికి సంబంధించి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. సన్న బియ్యం పథకం ప్రజల మంచి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన చారిత్రాత్మక పథకంగా మారిందని, ఈ పథకం కింద, ప్రతీ పౌరుడికి కనీసం ఒకసారి సన్న బియ్యం తినేందుకు అవకాశం ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణలో మాత్రమే జరుగుతున్నందున, అది దేశంలో ఇతర రాష్ట్రాల ప్రేరణగా మారాలని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి పౌరుడికీ సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించిందని, ఉగాది పండుగ నుండి ఈ కార్యక్రమం ప్రారంభించా మన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి ఒక గొప్ప పథకమని మంత్రి పొన్నం అన్నారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింతగా ప్రజలకి చేరుకోవాలని, సన్న బియ్యం పథకంలోకి ప్రతీ పౌరుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు.జమ్మూ కాశ్మీర్ ఘటనపై కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకరం. ఇది రాజకీయాలకతీతంగా మనం ఖండించాలని అన్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా, కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని మంత్రి కోరారు.

# మీనాక్షి నటరాజన్‌తో రాజగోపాల్ భేటీ

- జానారెడ్డిపై వ్యాఖ్యలకు వివరణ ఇచ్చినట్లు సమాచారం

**హైదరాబాద్,ఏప్రిల్ 23 :** గాంధీ భవన్‌లో ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌తో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. వారం క్రితం జానారెడ్డిపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తనకు మంత్రి పదవి రాకుండా మాజీ మంత్రి జానారెడ్డి ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నాడంటూ తీవ్ర వ్యాఖ్యలే చేశారు అయితే, జానారెడ్డి ఎపిసోడ్‌పై రాజగోపాల్‌రెడ్డి.. బుధవారం స్పందించారు. 'జానారెడ్డి అంటే నాకు గౌరవం. ఆయన మా పార్టీ సీనియర్ నేత. జానారెడ్డి రాసిన లెటర్‌పై ఒక సభలో మాట్లాడాను. మంత్రి పదవి పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయం అంటూ రాజగోపాల్‌రెడ్డి చెప్పుకొచ్చారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి గట్టి హెచ్చరికలే చేశారు. పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. సీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవులు ఎవరికి ఇవ్వాలనేది అధిష్టానం చూసుకుంటుంది. మంత్రి పదవి కోరే వాళ్లు మాట్లాడితే వారికే నష్టం. ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు. అలా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కుంటారు' అంటూ రేవంత్ తేల్చి చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిస్థానం నిర్ణయమే ఫైనల్. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదన్నారు. ఈ క్రమంలో రాజగోపాల్ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.



# 'పహల్గాం' దాడిపై సుప్రీంకోర్టు ఆవేదన



**న్యూఢిల్లీ:** జమ్ముకశ్మీరులోని పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద దాడిని సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించింది. మృతులకు న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది, తదితరులు నివాళులర్పించారు. సంతాప సూచికగా 2నిమిషాల పాటు మౌనం పాటించారు.ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఈదాడిని ఖండిస్తూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించినట్లు సుప్రీంకోర్టు తెలిపింది. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్, సుప్రీంకోర్టు అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ కూడా దాడిని తీవ్రంగా ఖండించి, బాధితులకు సంఘీభావం తెలిపాయి.

# బట్టతలకు మందంటూ ప్రచారం

- భారీగా తరలివచ్చిన బట్టతల బాధితులు
- ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్,ఏప్రిల్ 23:** హైదరాబాద్ ఉప్పల్‌లో బట్టతల మందు కోసం బాధితులు క్యూ కట్టారు. ఉప్పల్ బాగాయత్‌లో ఏర్పాటు చేసిన శిబిరం.. వేలాది మంది బట్టతల బాధితులతో నిండిపోయింది. వెయ్యి రూపాయలు పెట్టి బట్టతలకు బాధితులు మందు తీసుకున్నారు. 300 ఎంట్రీ- ఫీజు.. 700 ఆయిల్ కాస్ట్ అంటూ హరీశ్ అనే వ్యక్తి భారీగా డబ్బులు వసూళ్లు చేసాడు. ఢిల్లీ నుంచి ఫ్రాంచైజ్ తీసుకొని బట్టతలకు ఆయిల్ ఇస్తామంటూ మోసానికి పాల్పడుతున్న హరీష్, వినోద్, రాజశేఖర్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలో కూడా బట్టతలపై వెంట్రు-కలు మొలిపిస్తానని ఓ యువకుడు పాతబస్తీలో హల్‌చల్ చేసిన సంగతి తెలిసిందే. ఢిల్లీకి చెందిన వకీల్ గత కొంత కాలంగా పాతబస్తీ రామనాస్పుర రోడ్డులో కింగ్ పేరుతో కటింగ్ షాపును నిర్వహిస్తున్నాడు. నెల రోజుల నుంచి బట్టతలపై జుట్టు- మొలిపిస్తానంటూ ప్రచారం చేయడంతో పెద్ద ఎత్తున యువకులు క్యూలో నిలబడి

# ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం

**రైతులకు అన్ని విధాలా ఉపయోగపడే చట్టం భూ భారతి.భూ భారతి ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్ లైన్ మనిటరింగ్ ఉండాలి...రైతులతో పాటు అధికారులకు ఒరియేంటేషన్ క్లాస్ లు నిర్వహించాలి.రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పని చేయాలి...**





**వరంగల్ జిల్లా..**భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి – 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు తెలిపారు..వర్ధన్నపేట టౌన్ పరిధిలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన భూ భారతి అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అదనపు కలెక్టర్ సంధ్యా రాణి గార్లతో కలిసి ఎమ్మెల్యే ఎమ్మెల్యే నాగరాజు గారు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు...అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ.... రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. ఆర్ఓఆర్, 1బీ, ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు...గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. రైతులు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలి ఆన్ లైన్ లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండే విధంగా ఆన్లైన్ మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కలెక్టర్ గారికి సూచించారు. వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. రైతులతో పాటు అధికారులకు ఒరియేంటేషన్ క్లాసులు నిర్వహించాలని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని ఆ దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు...అనంతరం వర్ధన్నపేట మండల పరిధిలోని కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 19 మంది లబ్ధిదారులకు 19లక్షల 2వేల 204 రూపాయల విలువ చెక్కులను కలెక్టర్ గారితో కలిసి పంపిణీ చేశారు...అనంతరం వర్ధన్నపేట మండల పరిధిలోని వెంకట్రావుపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడుతగా 1 లక్ష రూపాయలు చెక్కులను కలెక్టర్ గారితో కలిసి పంపిణీ చేశారు....ఈ కార్యక్రమంలో వరంగల్ %=ఞా%, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీఓ, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వరంగల్ జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుపత్రి భాను ప్రసాద్, కుల్ల యాకాంతం, మండల మహిళ అధ్యక్షురాలు మరుపట్ల అరుణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు...

# టెర్రరిస్టుల ఊహా చిత్రాలు విడుదల

**జమ్మూకశ్మీర్** ఉగ్రదాడికి పాల్పడిన ముష్కరుల ఊహా చిత్రాలను విడుదల చేసిన సెక్యూరిటీ ఏజెన్సీలుజమ్మూకశ్మీర్ లోని పహల్గామ్‌లో ఉగ్రదాడికి పాల్పడిన టెర్రరిస్టుల ఊహాజనిత ఫోటోలను కేంద్ర ప్రభుత్వం షేర్ చేసింది. మొత్తం ఐదుగురు టెర్రరిస్టులు ఈ దాడిలో పాల్గొన్నట్లు సమాచారం. వారిలో ముగ్గురి ఊహా చిత్రాలను కేంద్రం విడుదల చేసింది. ముగ్గురు ఉగ్రవాదులను ఆసిఫ్ ఫుజి, సులేమాన్ షా, అబు తల్హాగా గుర్తింపు .మరోవైపు ఆ దాడిలో పాల్గొన్న మరో ఉగ్రవాది ఫొటోను సైతం ఇప్పటికే విడుదల చేసిన



# మీనాక్షి నటరాజన్ గారితో సమావేశమైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హైదరాబాద్** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ గారితో సహా పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ గారిని తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల బృందం మల్లు రవి నాయకత్వంలో గాంధీభవన్ లో సమావేశం అయ్యారు. వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ తో పాటు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కూడా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి గారిని కలసిన వారిలో ఉన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు

**పేదవాడి కడుపు నింపేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీచేస్తుందన్నారు...ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే నాగరాజు గారు..**





**వరంగల్ జిల్లా...**బుదవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన దళిత బిడ్డ చేలుమాల పుష్ప – నర్సయ్య గార్ల సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి గారు మరియు అధికారులతో కలిసి గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు సహంక్తి భోజనం చేశారు.. అనంతరం సన్న బియ్యంతో కడుపునిండా భోజనం పెట్టిన ఆడబిడ్డ చేలుమాల పుష్ప – నర్సయ్య దంపతులకు బట్టలు పెట్టి గౌరవించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ.....కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయమని,సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.పేదలు సన్నబియ్యం తినాలనే లక్ష్యంతోనే సన్నబియ్యం పథకం ప్రారంభించినట్లు చెప్పారు.సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. త్వరలో ఇందిరమ్మ అభయస్తం పేరుతో 9 రకాల సరుకుల కిట్లను పంపిణీ చేయబోతున్నాం అన్నారు...ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ సీతా రామచంద్ర స్వామి



**హన్మకొండ జిల్లా,** వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ పరిధిలోని బట్టుపల్లి గ్రామంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి విగ్రహ మరియు ధ్వజస్తంభ పునః ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని అనంతరం నియోజకవర్గ పరిధిలో జరిగిన వివిధ వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ గారు.

# ఈ మూడు కారణాల వల్లే టీఆర్ఎఫ్ ఉగ్రసంస్థ పహల్గాంలో దాడులకు తెగబడిందా



**జమ్మూకశ్మీర్** ఉగ్రదాడికి పాల్పడిన నలుగురు ఉగ్రవాదుల చిత్రాలను విడుదల చేసిన నిఘా వర్గాలుజమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిలో 26 మంది చనిపోయారు. ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా అమాయకులను పొట్టన పెట్టుకున్నారు. ఇందుకు బాధ్యులుగా లష్కరే తోయిబా కు అనుబంధంగా ఉన్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించుకుంది. కాశ్మీర్ అంశమే ఈ దాడులకు కారణం అయినా ఈ సమయంలో దాడి వెనక ఉన్న మూడు ప్రధాన కారణాలేంటో ఇప్పుడు చూద్దాం.1. అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన వేళ...కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయంగా ఆకర్షింపజేసే ఉద్దేశంతోనే తరుచూ ఉగ్రవాదులు ఇలాంటి దుశ్చర్యలకు దిగుతుంటారు. 370 ఆర్థికల్ రద్దు తర్వాత ఏర్పడిన ఈ టీఆర్ఎఫ్ ఉగ్ర సంస్థ ఇవాళ తన పంజా విసిరింది. అయితే అది అదను చూసి అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మన దేశంలో పర్యటిస్తున్న తరుణంలో అతి కిరాతంగా టూరిస్టులను పొట్టనబెట్టుకుంది. తద్వారా అమెరికాతో పాటు అంతర్జాతీయంగా ఆయా దేశాల్లో కాశ్మీర్ అంశాన్ని సజీవంగా చర్చలో ఉంచే ఉద్దేశం కనబడుతుంది. దీనిపై ఇప్పుడు మన దేశ పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తో పాటు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, యూకే దేశాలు, పాకిస్థాన్, చైనా , టర్కీ , కెనడా వంటి దేశాలు , ఐక్యరాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలు కాశ్మీర్ పై స్పందించాలని, ఇది అంతర్జాతీయ సమస్యగా చర్చించాలన్న కారణంతో తరుచూ ఉగ్ర సంస్థలు ఇలాంటి కిరాతక ఘటనలకు పాల్పడుతుంటాయని అంతర్జాతీయ భద్రతా నిపుణులు చెబుతుంటారు. పహల్గాం ఘటన కూడా ఇదే తరహాలో జరిగి ఉంటుందన్న అభిప్రాయాన్ని నిపుణులు వ్యక్తం చేస్తున్నారు.2. ప్రధాని మోదీ సౌదీ అరేబియా పర్యటనలో ఉండగా.. ఇక ఉగ్రదాడికి ప్రధాని మోదీ సౌదీ అరేబియా పర్యటనకు ఏం సంబంధం అని అనుకోవచ్చు. కాని పాకిస్థాన్, సౌదీల మధ్య ఇటీవలి కాలంలో శత్రుత్వం పెరిగిందనే చెప్పాలి. రెండు దేశాలు ముస్లిం దేశాలు అయినా విదేశాంగ విధానం, వాణిజ్య పరమైన ఉద్రిక్తలు చోటు చేసుకున్నాయి. ఇరాన్ కు అనుకూలంగా పాకిస్థాన్ వ్యవహరించడం సౌదీకి నచ్చలేదు. సౌదీ అరేబియా – ఇరాన్ ల మధ్య పెద్ద ఎత్తున విబేధాలున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇరాన్ తో సంబంధాలు పాక్ పెంచుకోవడం వల్ల సౌదీ అరేబియా – పాక్ ల మధ్య దూరం పెరిగింది. ఇక 370 ఆర్థికల్ ను మన దేశం రద్దు చేసినపుడు దీనిపై మద్ధతు ఇవ్వాలని సౌదీ నేతృత్వంలోని ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కో ఆపరేషన్ ను పాక్ కోరింది. కాని సౌదీ అరేబియా మాత్రం కాశ్మీర్ అంశంపై భారత్ ను బహిరంగంగా తప్పుబట్టేందుకు ఇష్టపడలేదు. దీంతో పాక్ ఈ విషయమై సౌదీ పై గుర్రుగా ఉంది. దీంతో పాటు ఇటీవలి కాలంలో సౌదీ అరెబియా ఇండియాతో వాణిజ్య సంబంధాలతో పాటు ఇరు దేశాల మధ్య మంచి సంబంధాలు ఏర్పరుచుకోవడం పాక్ కు సుతారం ఇష్టం లేదు. ఈ కారణాలు కూడా టీఆర్ఎస్ తో దాడి చేయించేందుకు పాక్ కు ఓ ప్రేరణ కావచ్చని భద్రతా నిపుణులు చెబుతున్నారు. 3. పర్యాటకులను భయభ్రాంతులకు గురి చేసేందుకేనా...? ఆర్టికల్ 370 రద్దు తర్వాత కాశ్మీర్ లో చాలా మార్పులు వచ్చాయి. అక్కడ భూములను కొనుగోలు చేసే హక్కు అందరికి లభించింది. అప్పటకి వరకు ఉన్ కాశ్మీర్ ప్రత్యేక చట్టాలు రద్దు అయి, భారత రాజ్యాంగం పూర్తిగా అమల్లోకి వచ్చింది. అంతే కాకుండా ఏ రాష్ట్రంలో వ్యక్తి అయినా అక్కడి ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. అంతే కాకుండా పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందింది. కాశ్మీర్ లోయను సందర్శించే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. బాలివుడ్ తో పాటు ఇతర భాషా చిత్రాల చిత్రీకరణ పెరిగింది. ఓ మాటలో చెప్పాలంటే 370 ఆర్టికల్ రద్దు తర్వాత కాశ్మీర్ లోయలో పరిస్థితి బాగుందన్న ప్రచారం బాగా సాగుతోంది. ఇది ముష్కర ఉగ్ర సంస్థలకు నచ్చడం లేదు. కాశ్నీర్ తమది అని భావిస్తోన్న ఈ ఉగ్ర మూక ఓ రకమైన భయభ్రాంతులు కలిగించే చర్యకు సిద్ధమయినట్లు తెలుస్తోంది. కాశ్మీరేతరులు వ్యాపారం లేదా పరిశ్రమలు స్థాపించకుండా, అక్కడి భూములను కొనుగోలు చేయకుండా, అక్కడి ఉద్యోగాలకు పోటీగా రాకుండా ఉండేలా పహల్గాం దాడి జరిగి ఉండవచ్చన్న చర్చ సాగుతోంది. గతంలో ఉగ్రవాదుల దుశ్చర్యల వల్ల దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులు కాశ్మీర్ లోయకు రావడానికి జంకేవారు. 370 ఆర్టికల్ రద్దు తర్వాత పర్యాటకుల సంఖ్య పెరిగింది. వారికి అవసరమైన సదుపాయాలను ప్రభుత్వాలు కల్పించాయి. ఈ కారణంగా పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని హింసకు దిగితే దేశీయంగా, అంతర్జాతీయంగా ఓ ఉలికిపాటు కలిగించవచ్చన్నది టీఆర్ఎఫ్ నేతలు, పాక్ సైనిక నాయకత్వ దుష్టబుద్దిగా అంతర్జాతీయ భద్రతా నిపుణులు చెబుతున్నారు.

# నాడు విమర్శలు.నేడు ప్రశంసలు.



**మారుతున్న నేతల భావన..చెరువుల అభివృద్ధి.. అభినందనీయం -హైడ్రా కమిషనర్‌ను కలిసిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే**

**కూకట్‌పల్లి** నగరంలో చెరువుల అభివృద్ధికి హైడ్రా చేస్తున్న కృషిని కూకట్‌పల్లి ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు గారు అభినందించారు. తన నియోజకవర్గ పరిధిలోని కూకట్‌పల్లి నల్లచెరువును పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో మిగిలిన చెరువులను కూడా అభివృద్ధి చేయాలని మంగళవారం ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌తో హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్న భూ యజమానులతో పాటు ప్లాట్లు ఉన్నవారికి టీడీఆర్ కింద తగిన నష్ట పరిహారం అందేలా చూడాలని కోరారు. నకిలీలకు ఆస్కారం లేకుండా అసలు లబిదారులను గుర్తించాల వినతిపత్రంలో పేర్కొన్నారు. అభివృద్ధి చేసిన చెరువుల్లో మురుగు నీరు కలవకుండా నాలాలను డైవర్ట్ చేయాలని సూచించారు. కబ్జాలకు పాల్పడిన వారు ఎవరైనా.. పార్టీలతో సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఐడీఎల్ చెరువు, బోయిన చెరువును, ములకత్వ చెరువు నల్ల చెరువులో కొంత భాగం సుందరీకరణ చేశామని.. కోర్టు కేసులుండడంతో పనులు పూర్తి చేయలేకపోయామని ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు చెప్పారు. అసలైన లబ్ధిదారులను గుర్తించి వారికి నష్ట పరిహారం అందేలా చూస్తామని.. అలాగే నగరంలోని అన్ని చెరువుల అభివృద్ధి పనులను ప్రాధాన్య క్రమంలో చేపడతామని కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వివరించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కోటి మంది మహిళను కోటీశ్వరులను చెయ్యడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి- మంత్రి సీతక్క**
**- త్వరలోనే మహిళలకు మీసేవ.. పౌల్ట్రీ.. డైరీ వ్యాపారాలు ఏర్పాటుకు ప్రోత్సాహం అందించనున్న ప్రభుత్వం - కొత్తగూడ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను,ఈషా ప్రైవేట్ హాస్పటల్ ను ప్రారంభించిన మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**





**కొత్తగూడ మహబూబాబాద్ జిల్లా** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రములో మహిళా శక్తి క్యాంటీన్ మరియు ఇషా ప్రైవేట్ హాస్పటల్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారుఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఈ సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు రుణాలు బ్యాంక్ లీకేజీ ద్వారా అందించామని రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించడం జరుగుతుందని.. నూతనమైన ఆహార పదార్థాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారుఅదే విధంగా మహిళలు మీ సేవ కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్, డైరీ ఫాంలు, సోలార్ లైట్స్.. అదేవిధంగా 60 లక్షల పాఠశాల ఏక రూప దుస్తులను మహిళా సంఘాల ద్వారా కుట్టించామని పేర్కొన్నారు. మహిళా శక్తి క్యాంటీన్?లలో ఆహారం అమ్మ చేతి వంటల ఉండాలని.. నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు దేశానికే ఒక బ్రాండ్ గా నిలవాలని, స్థానిక వనరులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మహిళా శక్తి బిజినెస్ మోడల్స్ ను త్వరలోనే రూపొందిస్తామన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు అందించడంతో పాటు మీసేవ, పౌల్ట్రీ, డైరీ వ్యాపారాలు, క్యాంటీన్ల ఏర్పాటుకు అన్ని రకాల ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందించడంతోపాటు.. వడ్డీ లేని రుణ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు





**ములుగు** ఈ రోజు ములుగు మండలం ఇంచర్ల ఎంఆర్ గార్డెన్ లో కాశీందేవిపేట మాజీ సర్పంచ్ ఎండి అహ్మద్ పాషా గారి కూతురి వివాహానికి ములుగు మండలం బంజరు పల్లి గ్రామములోని వనం సమ్మయ్య కుమారుడు మరియు దాసరి గంగయ్య కూతురి వివాహానికి హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణా భివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల నాయకులు కార్యకర్తలు

# రామాలయ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు





**ములుగు** ఈ రోజు ములుగు జిల్లా కేంద్రములోని రామాలయ ప్రాంగణములో 10 లక్షల రూపాయల తో ఆలయ అభివృద్ధి కి భూమి పూజ చేసిన మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మంత్రి గారిని శాలువా తో సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని రాబోయే రోజుల్లో ఇంకా కొన్ని పనులు చేపట్టే విధంగా కృషి చేస్తానని ములుగు నియోజక వర్గంలోని అన్ని గుడులకు నిధులు కేటాయించి అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాజీ పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) ఖబడ్దార్ జాగ్రత్త-గరిమెళ్ళ



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** ఎన్టీఆర్ జిల్లా తిరువూరురోజు నియోజకవర్గంలోని విస్సన్నపేట విస్సన్నపేట మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గరిమెళ్ళ లోకేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) రాజకీయలో రాకముందు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లు,నిరుపేదలకు కుట్టు మిషన్లు, మెడికల్ క్యాంపులు, డయాలసిస్ పేషెంట్లకు ఆర్థిక సహాయాలు చేశారు తెలుగుదేశం పార్టీలోకి వచ్చి 2,80,000 ఓట్లు మెజార్టీతో గెలుపొందిన పార్లమెంట్ సభ్యులపై ఓడిపోయిన మాజీ ఎంపీ నీవు (కేశినేని నాని) తెలుగుదేశం పార్టీపై విషం కక్కుతున్నావు ఖబర్దార్ నీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో మీకు బుద్ధి చెబుతామని హెచ్చరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు గరిమెళ్ళ లోకేశ్వరరావు ఈ కార్యక్రమంలో మురుగుల ప్రసాద్ ,వేంపాటి వేమన , సాంబార్ నాగలక్ష్మి,స్టాలిన్,గునిశెట్టి నరేంద్ర,మేడా కమలాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ పార్లమెంటు సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) ఖబడ్డార్ జాగ్రత్త-గరిమెళ్ళ

**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** ఎన్టీఆర్ జిల్లా తిరువూరురోజు నియోజకవర్గంలోని విస్సన్నపేట విస్సన్నపేట మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గరిమెళ్ళ లోకేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) రాజకీయలో రాకముందు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లు,నిరుపేదలకు కుట్టు మిషన్లు, మెడికల్ క్యాంపులు, డయాలసిస్ పేషెంట్లకు ఆర్థిక సహాయాలు చేశారు తెలుగుదేశం పార్టీలోకి వచ్చి 2,80,000 ఓట్లు మెజార్టీతో గెలుపొందిన పార్లమెంట్ సభ్యులపై ఓడిపోయిన మాజీ ఎంపీ నీవు (కేశినేని నాని) తెలుగుదేశం పార్టీపై విషం కక్కుతున్నావు ఖబర్దార్ నీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో మీకు బుద్ధి చెబుతామని హెచ్చరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు గరిమెళ్ళ లోకేశ్వరరావు ఈ కార్యక్రమంలో మురుగుల ప్రసాద్, మేశపాం నవీన్,వేంపాటి వేమన , సాంబార్ నాగల క్ష్మి,స్టాలిన్,గునిశెట్టి నరేంద్ర,మేడా కమలాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాజనీతి శాస్త్ర విభాగంలో చల్లా స్వప్నకు డాక్టరేట్



**కాకతీయ యూనివర్సిటీ** కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగంలో పరిశోధకురాలు చల్లా స్వప్నకు డాక్టరేట్ లభించింది. 'ఆసరా పథకం- గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో దాని అమలు" అన్న అంశంపై చేసిన వివరణాత్మక పరిశోధనకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటిస్తున్నట్లు కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కె.రాజేందర్ తెలిపారు . కాకతీయ యూనివర్సిటీ కి చెందిన రాజనీతి శాస్త్ర విభాగం ప్రొఫెసర్ వి.రామచంద్రం గారి పర్యవేక్షణలో చల్లా స్వప్న పరిశోధన చేశారు. వరంగల్ నగరానికి చెందిన చల్లా స్వప్న తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ మరియు కళాశాలలో సివిక్స్ పిజిటిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ సాధించిన చల్లా స్వప్న కు యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పరిశో ధకులు,సహోద్యోగులుఅభినందనలుతెలిపారు.

# కన్నుల పండుగగా ధ్వజస్తంభం ప్రతిష్ట. సీతారాముల భరత శత్రుజ్ఞుల విగ్రహ ప్రతిష్ట

**హాజరైన తొగుట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి.**



**నారాయణఖేడ్ పెద్ద శంకరంపేట ఏప్రిల్ 24.** పెద్ద శంకరంపేట లోని నూతనంగా నిర్మితమైన రామాలయంలో సీతారామచంద్రస్వామి విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం ముందు ధ్వజస్తంభం ఏర్పాటు కన్నుల పండుగగా నిర్వహించారు. తొగుట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి సీతారామచంద్రస్వామి విగ్రహ పునః ప్రతిష్ట.. ధ్వజ స్థంభం యంత్ర ప్రతిష్ట. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని. మానవసేవ మాధవ సేవ అని ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.. తల్లిదండ్రులను దైవ సమానులుగా పూజించాలని భక్తులకు సూచించారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడిచి మానవ జన్మను సార్థకత చేసుకోవాలని పేర్కొన్నారు. ఉదయం నుండి వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు చేశారు. కాగా టీటీడీ పాలక మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి విజయపాల్ రెడ్డి. స్థానిక నాయకులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో మహిళలు యువకులు ప్రజలు ఉత్సవాలలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కాగా ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు. విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ బాధ్యులు ఉత్సవాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి స్వప్న కనకరాజు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన అందాల పోటీ

## మిస్టర్ అండ్ మిస్ రేడియన్స్ లుక్ ఆఫ్ తెలంగాణ 2025



**హైదరాబాద్, ఏప్రిల్ 23(న్యూస్ 9):** "మిస్టర్ అండ్ మిస్ రేడియన్స్ లుక్ ఆఫ్ తెలంగాణ 2025" అందాల పోటీ ఏప్రిల్ 20న అమీర్‌పేట్‌లోని సరథి స్టూడియోస్‌లో గ్రాండ్ గా జరిగింది. ఈ వేడుకలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన మిస్టర్, మిస్ మరియు మిసెస్ కేటగిరీల పోటీదారులు తమ టాలెంట్ ను ప్రదర్శించారు. సినీ ప్రముఖులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆర్గనైజర్ మరియు డైరెక్టర్ నిహాసిని వర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం తెలంగాణలో మొట్టమొదటిసారిగా ఈ స్థాయిలో నిర్వహించబడటం విశేషం. ఈ విజయానికి సహకరించిన కెమెరా సిబ్బంది, స్పాన్సర్లు, అతిథులు, జ్యూరీలు మరియు సాంకేతిక సిబ్బందికి నిహాసిని వర్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలో ప్రత్యేకంగా రూపొందించిన "రేడియన్స్ వార్" పాటను ఫైనలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. టాలీవుడ్ దర్శకుడు లంకలపల్లి ఈ పాటను విడుదల చేశారు. టైటిల్ స్పాన్సర్లుగా డా. ఉల్లిబాద్ర నరేష్ బాబు, ఫణీంద్ర గుప్తా మరియు ఇతర స్పాన్సర్లు ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపారు. మొట్టమొదటిసారి ఒక యువతి ఇంత పెద్ద ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించడం నిహాసిని వర్మ ప్రతిభకు నిదర్శనమని నిర్వాహకులు కొనియాడారు. స్టైలన్ ప్రొడక్షన్స్ ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించింది. త్వరలో విజేతల కోసం ప్రత్యేకంగా "సక్సెస్ మీట్" ఏర్పాటు చేయనున్నట్లు నిహాసిని వర్మ తెలిపారు.

# సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి (మేడ్చల్ డిస్ట్రిక్)** బస్తీలు, కాలనీల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని ధీనబంధుకాలనీలో సుమారు రూ.30 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు బుధవారం అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. బస్తీలు, కాలనీల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడ రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తయ్యేలా శ్రద్ధ తీసుకుంటున్నట్లు గాంధీ చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కాలనీ అధ్యక్షుడు ఎం.మహేందర్ నాయక్, నాయినేని చంద్రకాంత్ రావు, సంజీవరెడ్డి, వెంకటేశ్వం శెట్టి, దత్తులూరి అశోక్, వార్డ్ మెంబర్ వెంకటయ్య, మహేష్, ఇబ్రహీం, సత్తిరెడ్డి, అనిల్, లక్ష్మయ్య, పెద్దసంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన చిన్నారులును అభినందించిన ఎమ్మెల్యే మాధవరం..



**కూకట్ పల్లి (మేడ్చల్ డిస్ట్రిక్)** కెపిహెచ్బి కాలనీలో నివాసం ఉంటున్న మేడిది లలిత కుమారి తన ఇద్దరు చిన్నారులు (8) సంవత్సరాల మేడిది లేషా ప్రజ్ఞ (5) సంవత్సరాల మేడిది అభిజ్ఞలతో కలిసి గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించారు.ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం తన క్యాంపు కార్యాలయంలో వారిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఈ రికార్డు నెలకొల్పడం,అది మన నియోజకవర్గానికి చెందిన పిల్లలు కావడం ఎంతో సంతోషకరమని అన్నారు. 18 దేశాలకు చెందిన కీబోర్డ్ సంగీత కళాకారులు పాల్గొన్న కార్యక్రమంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఈ అరుదైన రికార్డు సాధించడం గొప్పతనమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డిసెంబర్ 1/2024న గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్స్ సృష్టించడానికి హోలీ మ్యూజిక్స్ స్కూల్ విద్యార్థులతో కలిసి గంట వ్యవధిలో ఇంస్టాగ్రామ్ వేదిక వీడియోలు అప్లోడ్ చేయగా. లండన్ లోని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అధినేత మిస్టర్ రీచర్డ్ స్టన్నింగ్ సంగీత కళాకారులను విజేతలుగా ప్రకటించి డిసెంబర్ 9/2024న లండన్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా వారిని అభినందించారు. ఏప్రిల్ 14/ 2025 సోమవారం వారికి హైదరాబాదులోని మణికొండలో జరిగిన వేడుకల్లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి ఆనంద్ రాజేంద్రన్ మరియు హోలీ మ్యూజిక్స్ స్కూల్ వ్యవస్థాపకులు ఆగస్టెన్ దండంగి సర్టిఫికెట్లు పథకాలు అందించారు...

# నేడు భూభారతి సదస్సుకు రైతులు హాజరు కావాలి

## తహసిల్దార్ బత్తుల భాస్కర్



**శంకరపట్నం/ ఏప్రిల్ 23** శంకరపట్నం మండలం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించే భూభారతి చట్టం అవగాహన సదస్సుకు రైతులు తప్పకుండా హాజరుకావాలని, తహసిల్దార్ బత్తుల భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ పమేల సత్పతి మరియు మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,రెవెన్యూ అధికారులు, పాల్గొననున్నట్లు తెలిపారు .మండల ప్రజలు, రైతులు,ఈ కార్యక్రమంలో పాల్గొని సందేహాలను నీవృత్తి చేసుకోవాలని కోరారు.

# విస్సన్నపేట శ్రీ సిద్ధార్థ కళాశాల విద్యార్థిని విద్యార్థుల 10 వ తరగతి ఫలితాలలో రికార్డుల మోత



కె. డింపుల్ 584/600 | కె. హర్షిత్ 582/600 | పి.బి.ఎన్ సాయిరాం 581/600
పి. సాయి ప్రసన్న 577/600 | కె. పూజిత 569/600 | సిహెచ్ సుమన శ్రీ 569/600

**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థలు అంటేనే ఒక ప్రభంజనం అని నిరూపించిన విదార్థిని విద్యార్థులు 2025 మార్చి 10 వ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో శ్రీ సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ చాటి మొదటి స్థానంలో నిలిచారని శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ మేడ మోహన్రావు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు ఏవైనా శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థలదే మొదటి స్థానం అని ఆయన అన్నారు ఈరోజు విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో కొరివి డింపుల్ ఆశ్లేష 584 మార్కులు, జక్కుల హర్షిత్ 582 మార్కులు పిబిఎన్ సాయిరాం 581, పొన్నూరు సాయి ప్రసన్న 577, కొండ వరద పూజిత 569, చన్నేళ్ల సుమనాస్రి 569 మార్కులతో తమ సత్తా చాటారని మా విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులు 500 మార్కులకు పైన వచ్చిన వారు 49 మంది కాగా ఉత్తీర్ణత శాతం 92 సాధించడం జరిగిందని ఈ సందర్భంగా విద్యాసంస్థల యాజమాన్యం మేడ మోహన్రావు, డైరెక్టర్స్ మేడ హర్ష దీప్తి లు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగింది,

# అనంతపురం తమ్ముళ్లు వర్సెస్ తమ్ముళ్లు



**అనంతపురం:**సాధారణంగా.. ఎక్కడైనా అధికార పక్షానికి.. ప్రత్యర్థి పక్షానికి మధ్య వివాదాలు జరుగుతాయి. ఇరు పక్షాలు దెబ్బలా డుకుం టాయి. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకు ంటారు. అడ్డగించుకుంటారు. పెద్ద రచ్చ కూడా చేసుకుంటారు. కానీ, ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ అవకాశం.. టీడీపీ నాయకులు ఎవరికీ ఇవ్వడం లేదు. తమలో తాము తన్నుకుంటున్నారు. పైకి కొందరు కనిపిస్తున్నారు. కొందరు మౌనంగా అంతర్గత కుస్తీలు పడుతున్నారు.దీంతో అనంత పురం రాజకీయాల గురించి చెప్పాలంటే.. తమ్ముళ్లు వర్సెస్ తమ్ముళ్లు.. అన్నట్టుగా ఉంది పరిస్థితి. ఒకప్పుడు అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరితో ఢీ అంటే ఢీ అన్న జేసీ బ్రదర్స్.. ఇప్పుడు కూడా.. ఇక్కడ నుంచి విజయందక్కించుకున్న దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్‌తో ఢీ అంటున్నారు. అంతేకాదు.. ప్రత్యేకంగా.. నియోజకవర్గంలో గ్రూపులు కూడా ఏర్పాటు చేసుకున్నారు. అయితే.. దగ్గుబాటి కూడా అంతే దూకుడుగా ముందుకు సాగుతున్నారు.ఇక, గుంతకల్లు నియోజకవర్గం గురించి ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిది అన్నట్టుగా ఉంది పరిస్థితి. దీనికి కారణం.. వైసీపీ నుంచి వచ్చి టీడీపీ తరఫున గెలిచిన.. మాజీ మంత్రి.. గుమ్మనూరు జయరాం.. తన పార్టీనాయకులపైనే ధిక్కార స్వరం వినిపిస్తున్నారన్నది రోజూ వినిపిస్తున్న మాట. పైగా.. ఎవరైనా ప్రశ్నించినా కూడా.. ఆయన స్వరం వేరేగా ఉంటోంది. సో.. మొత్తానికి ఈయన సొంత పార్టీ నాయకులపై కూడా.. కారాలు మిరియాలునూరుతూ.. స్వపక్షంలో విపక్షంగా వ్యవహరిస్తున్నారు.ఇక, కల్యాణదుర్గంలో అమిలినేని సురేంద్రబాబు.. తమ్ముళ్లకు తప్ప.. అందరికీ అందుబాటులోనే ఉంటు న్నారు. తమ్ముళ్లు ఏమైనా అడిగినా.. కూడా.. ఆయన లేదు కాదు.. అంటున్నారట. కానీ, ఇదే సమయంలో తనకు పరిచయం ఉన్న వైసీపీ నాయకులకు అందుబాటులో ఉంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఎలా చూసుకున్నా.. ఈ నియోజకవర్గంలో అమిలినేని తీరుపై తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక, శింగనమలలోనూ.. తమ్ముళ్లకు దూరంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ వ్యవహరిస్తున్నారు. అదేమంటే.. తాను నిక్కచ్చి.. అని చెబుతున్నారట. ఇదీ.. మొత్తంగా ఉమ్మడి అనంత జిల్లాలో తమ్ముళ్ల తీరు.

# చిన్నమ్మకు మంత్రి యోగం లేనట్టే



**రాజమండ్రి:**ఏపీ బీజేపీ సారథి, రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి.. ఉరఫ్ చిన్నమ్మకు కేంద్ర మంత్రి యోగం లేనట్టేనా? ఆమె పెట్టుకున్న ఆశలు ఇక తీరనట్టేనా? అంటే.. ఔననే అంటున్నారు బీజేపీ నాయకులు. గతంలో 2009-14 పురందేశ్వరి కేంద్రంలోని కాంగ్రెస్ సారథ్యంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం లో పురం దేశ్వరి మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత వరుస పరాజయాలను చవి చూశారు. 2014లో విశాఖ పట్నం నుంచి పోటీ చేసి ఓడిపో యారు. తర్వాత.. 2019 ఎన్నికల్లో అనూహ్యంగా రాజంపేట నుంచి పోటీ చేశారు. అప్పు డుకూడా పురందేశ్వరికి పరాజయం తప్పలేదు. 2024 ఎన్నికల్లో మాత్రం దశాబ్ద కాలం తర్వాత.. విజయం దక్కించుకున్నారు. ఈ నేపథ్యానికి తోడు కారణాలు ఏవైనా రాష్ట్రంలో బీజేపీ-టీడీపీ, జనసేనలతో కలిసేందుకు, చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు.. నారా లోకేష్ను తీసుకుని కేంద్ర పెద్దలతో మంతనాలు జరిపినప్పుడు కూడా.. పురందేశ్వరి కీలక పాత్ర పోషించారన్న చర్చ ఉంది. దీంతో ఆమె కేంద్రంలో బలమైన ప్రాధాన్యం కోరుకుంటున్నారు.ఈ క్రమంలోనే మంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్నారు. గత మూడు నెలల కాలంలో నాలుగు సార్లు ఢిల్లీ పర్యటనలకు వెళ్లిన ఆమె.. కేంద్ర మంత్రివర్గంలో సీటు కోసం.. శత విధాల ప్రయత్నించారన్న వాదన ఉంది. అయితే.. ఎప్పటికప్పుడు.. ఈ విషయంపై దాట వేత ధోరణి కనిపించింది. ఇక, తాజాగా.. పురందేశ్వరికి ప్రమోషన్ ఇస్తూ.. కేంద్రంలోని మోడీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. పార్లమెంటు మహిళా సభ్యులతో కూడిన పార్లమెంటు మహిళా సాధికార కమిటీ చైర్ పర్సన్‌గా పురందేశ్వరిని నియమించారు.వాస్తవానికి ఈ కమిటీ నియామకం పార్లమెంటు పరిధిలోనే జరిగినా.. కేంద్ర ప్రభుత్వ సిఫారసులు పనిచేశాయి. ఈ కమిటీ చైర్ పర్సన్‌కు కేబినెట్ కు తక్కువగా సహాయ మంత్రి స్థాయి ప్రొటోకాల్ అమలవుతుంది.

ఇక, ఈ కమిటీలో హేమమాలిని, తెలంగాణకుచెందిన డీకే అరుణ, కడియంకావ్య కూడా ఉన్నారు. మొత్తానికి ఈ పదవిని ఇవ్వడం ద్వారా.. పురందేశ్వరికి కేంద్ర మంత్రి వర్గంలో గేట్లు మూసుకుపోయినట్టేనని అంటున్నారు బీజేపీ నాయకులు.

# శ్రీనగర్ లో 80 మంది తెలంగాణ టూరిస్టులు



**జమ్మూకశ్మీర్ :**జమ్మూకశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాం ప్రాంతంలో చోటుచేసుకున్న తీవ్రమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర షాకింగ్ ఘటనగా మారిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ సమయంలో కశ్మీర్ పర్యటనకు వెళ్లిన తెలంగాణ పర్యాట కులకు సంబంధించిన కీలక అప్ డేట్ తెరపైకి వచ్చింది.అవును... తాజాగా పహల్గాం ప్రాంతంలో చోటు చేసుకున్న ఉగ్రదాడి తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. దీంతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ సమయంలో తెలంగాణ జిల్లాల నుంచి పలువురు పర్యాటకులు శ్రీనగర్ కు వెళ్లారు. అయితే తాజా ఉగ్రదాడి నేపథ్యంలో వీరు భయాందోళనలకు గురవుతున్నారు.ఈ నేపథ్యంలో సుమారు 80 మంది తెలంగాణ పర్యాటకులు శ్రీనగర్ లోని ఓ హెూటల్ లో చిక్కుకుపోయారు. దీనిపై వారు ఓ వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా.. తామంతా శ్రీనగర్ లోని హెూటల్ లో చిక్కుకు పోయామని.. తమను హైదరాబాద్ కు సురక్షితంగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ సమయంలో హెూటల్ లో చిక్కుకున్నవారిలో హైదరాబాద్ నుంచి 20 మంది, మహబూబ్ నగర్ నుంచి 15, వరంగల్, సంగారెడ్డిల నుంచి తలో 10 మంది.. మెదక్ కు చెందిన రెండు కుటుంబాలు ఉన్నాయి. వీరంతా మంగళవారం జమ్మూకశ్మీర్ పర్యటనకు వెళ్లి.. శ్రీనగర్ హెూటల్ లో చిక్కుకుపోయారు.మరోపక్క.. శ్రీనగర్ లోని ఓ హెూటల్ యాజమాన్యం.. ఆందోళనలో ఉన్న పర్యాటకులకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా... జవహర్ నగర్ ప్రాంతంలో ఉన్న హెూటల్ "ది కైసార్" యజమాని షేక్ కైసర్ స్పందిస్తూ... ప్రస్తుత పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్న పర్యాటకులకు ఉచితంగా ఆహారం, నివాసం అందించాలనుకున్నట్లు తెలిపారు. ఈ చర్య పర్యాటకుల హృదయాలను గెలుచుకుంది.

## వేసవి సెలవుల ప్రారంభం వేళ విద్యా శాఖ కీలక ఉత్తర్వులు



**హైదరాబాద్:**తెలుగు రాష్ట్రాల్లో నేటితో విద్యా సంవత్సరం ముగియనుంది. రేపు (గురువారం) నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. యాజమాన్యాల పరిధిలో ఉన్న పాఠశాలలకు ఈ నెల 24 నుంచి జూన్ 11వ తేదీ వరకూ వేసవి సెలవులను ప్రకటించారు. వచ్చే విద్య సంవత్సరం జూన్ 12న ప్రారంభం కాను న్నాయి. జూనియర్ ఇంటర్ కాలేజీలకు సెలవులు అమలు కానున్నాయి. ఇక, ఇదే సమయంలో ప్రభుత్వం సెలవుల వేళ కీలక ఉత్తర్వులు జారీ చేసింది.తాజా సర్క్యులర్‌వేసవి సెలవుల ప్రారంభం వేళ ఏపీ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు సర్క్యులర్‌ను మంగళవారం జారీ చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో పాఠశాలలకు చివరి పనిదినంగా బుధవారం (ఈ నెల 23) అని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో జూన్ 12న పాఠశాలలు పునఃప్రారం భించనున్నట్లు పేర్కొన్నారు. భారత వాతావరణశాఖ, వైద్య ఆరోగ్యశాఖ సూచనల ప్రకారం వేసవి సెలవుల్లో మార్పులకు అవకాశం ఉందని సర్క్యులర్‌లో వెల్లడించారు. కాగా, పాఠ శాలల పున ప్రారంభం సంసిద్ధత కోసం జూన్ 5 నుంచి టీచర్లు విధులకు హాజరు కావాలని స్పష్టం చేసారు. తాజా సర్క్యులర్ స్టేట్ సిలబస్ అమలు చేస్తున్న అన్ని పాఠశాలలకు వర్తిస్తుంది.ఇక, రాష్ట్రంలో జూనియర్ ఇంటర్ కాలేజీలు మాత్రం జూన్ 1న తిరిగి ప్రారంభం అవుతాయి. ఈసారి విద్యార్థులకు మొత్తం 50 రోజులు పాటు స్కూళ్లకు వేసవి సెలవులుగా ప్రకటించారు. 2025- 26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించేందుకు కొత్త పాఠ్యపుస్తకాల ముద్రణ కూడా ఇప్పటికే ప్రారంభమైంది. బడులు తెరిచిన తొలి రోజే అంటే జూన్ 12వ తేదీన విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తారు. మరో వైపు విద్యా సంవత్స రం ముగియడంతో డిప్యుటేషన్లపై పని చేస్తున్న ఆదేశాలు జారీ చేశారు.

# మిథున్ రెడ్డిని అరెస్టు చేసే అవకాశం ఉందా

**అమరావతి:**రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి వైసీపీలో కీలక నేతగా ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ కు అత్యంత సన్నిహితుల్లో మిథున్ రెడ్డి పేరు ముందు వరుసలో ఉంటుంది. అదే సమయంలో నిన్నమొన్నటి వరకు విజయసాయి వైసీపీలో నెంబర్ 2గా కొనసాగారు. అధినేతతో గ్యాప్ రావడం వల్ల తాను రెండు నుంచి రెండు వేల స్థానానికి పడిపోయానని విజయసాయిరెడ్డి స్వయంగా చెప్పడం చూస్తే వైసీపీలో ఆయన స్థానానికి ఎంతటి ప్రాధాన్యం ఉండేదో అర్థమవుతోందని అంటున్నారు. అయితే లిక్కర్ స్కాంలో ఈ ఇద్దరూ ఇరుక్కోవడం చర్చనీయా ంశమ వుతోంది.2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో మద్యం విధానంలో మార్పు తీసుకువచ్చారు. అప్ప టివరకు ప్రైవేటు వ్యక్తుల చేతిలో ఉన్న మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని నిర్ణయించారు. ఈ పాలసీని విజయసాయిరెడ్డి ఇంట్లో రూపొందించారని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ విషయాన్ని సాయిరెడ్డి కూడా అంగీకరి స్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో తన ఇంట్లో రెండు సమావేశాలు నిర్వహించి మద్యం విధానంపై చర్చించామని మీడియాలో అంగీకరించారు. అదే సమయంలో తనకు స్కాంతో సంబంధం లేదని, ఒక్క రూపాయి కూడా ముట్టలేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయనను ప్రత్యేక



దర్యాప్తు అధికారులు విచారించారు. విజయసాయిరెడ్డి తర్వాత ఎంపీ మిథున్ రెడ్డిని ప్రశ్నించారు. మిథున్ రెడ్డి విచారణ అనంతరం ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని అరెస్టు చేశారు. దీంతో విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డిని కూడా అరెస్టుచేసే అవకాశాలపై చర్చ జరుగుతోంది.లిక్కర్ స్కాంలో అభియోగాలు ఎదుర్కొంటున్న ఏ4 మిథున్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలుచేశారు. దీనిపై ఓ సారి విచారించిన న్యాయస్థానం తదుపరి విచారణ జరిపిన వరకు మిథున్ రెడ్డిని అరెస్టు చేయొద్దంటూ పోలీసులను ఆదేశించింది.

దీంతో ఆయనను పోలీసులు ఇప్పట్లో అరెస్టు చేసే అవకాశాలు కనిపించడం లేదంటున్నారు. సుప్రీం గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతే మిథున్ రెడ్డి విషయంలో నిర్ణయం తీసుకోవచ్చంటున్నారు. ఇదే సమయంలో మిథున్ రెడ్డి విషయంలో ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తోందని చెబుతున్నారు. రాయలసీమలో రాజకీయంగా కీలక కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో పరస్పర ప్రయోజనాలు కోణంలో మిథున్ రెడ్డి విషయాన్ని పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.మరోవైపు విజయసాయిరెడ్డిని పోలీసులు ఏ5గా పేర్కొన్నారు. ఏ2, ఏ3గా ప్రభుత్వ ఉద్యోగులు వాసుదేవరెడ్డి, సత్యప్రసాద్ ను పేర్కొన్నారు. ఏ1ను ఇప్పటికే అరెస్టు చేసినందున వాసుదేవరెడ్డి, సత్యప్రసాద్ ను ఏ క్షణమైనా అరెస్టు చేస్తారంటున్నారు. ఇక మిథున్ రెడ్డికి ప్రస్తుతం కోర్టు రక్షణ ఉన్నందున వరుస క్ర మంలో విజయసాయిరెడ్డి పేరును పోలీసులు తీవ్రంగా పరిశీలిస్తున్నారు. స్కాం దర్యాప్తునకు తాను స్వచ్ఛందంగా సహకరిస్తానని విజయసాయిరెడ్డి చెబుతుండటం వల్ల ఆయనను అరెస్టు చేయాలా? లేదా అప్రూవర్ గా చూపి సాక్షిగా మార్చే యాలా? అన్నదానిపై సిట్ అధికారులు తర్జనభర్జన పడుతు నా రని చెబుతున్నారు. దీంతో స్కాంపై విచారణ జరుపుతున్న సిట్ అధికారుల నెక్స్ట్ యాక్షన్ ఎలా ఉంటుందన్న టెన్షన్ కనిపిస్తోంది.

# ఒక్కటైన కాశ్మీర్ అంతటా హైఅలెర్ట్



**కాశ్మీర్ :**ఏ ఉద్దేశ్యంతో ఉగ్రవాదులు దాడులు చేశారో తెలియదు కానీ కాశ్మీరీల నుంచే ఈ దారుణ మారణ కాండకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. కాశ్మీరీలు ఒక్కటి అయ్యారు. స్వచ్ఛందంగా వారంతా బంద్ పాటిస్తున్నారు. వ్యాపారులు, ఇతర వర్గాలతో పాటు స్థానిక ప్రజలు అంతా ఉగ్ర దాడిని ఖండిస్తూ రోడ్ల పైకి రావడం మారిన కాశ్మీర్ దృశ్యాన్ని ఆవిష్కరిస్తోంది.నిజానికి చూస్తే భారత్ లో కాశ్మీర్ అంతర్భాగం అంటూ ఆరేళ్ళ క్రితం 370 అధికరణను తొలగించారు. స్వయం ప్రతిపత్తిని రద్దు చేసి దేశంతో కాశ్మీర్ ని పూర్తిగా కలిపారు. దీని మీద మొదట ఎలాంటి భిన్న వాదనలు ఉన్నా గడచిన ఆరేళ్ళ కాలంలో కాశ్మీరులో సామాజిక ఆర్థిక జీవనం మెరుగు పడింది.దేశం నలుమూలల నుంచి కాశ్మీర్ కి పర్యాటకులు పెద్ద ఎత్తున రావడంతో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగాయి. అంతే కాదు వ్యాపారాలు విస్తరించాయి ఒక విధంగా లా అండ్ ఆర్డర్ కంట్రోల్ అయింది. యాక్టివిటీ బాగా పెరిగింది. దాంతో స్థానికంగా ఉన్న అత్యధిక శాతం ప్రజలకు ఇదంతా బాగానే ఉంది.ఈ నేపథ్యంలో ఉగ్ర దాడి జరగడంతో స్థానిక ప్రజలు ఆగ్రహావేశాలకు లోను అవుతున్నారు. దీని వల్ల బయట సమాజం ప్రజలు కాశ్మీర్ కి రారని నమ్మరని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక చూస్తే కనుక ఏ ఏటికి ఆ ఏడు కాశ్మీర్ కి వెళ్ళే పర్యాటకుల సంఖ్య బాగా పెరుగుతోంది. గత ఏడాది చూస్తే కనుక మూడు కోట్ల మందికి పైగా టూరిస్టులు కాశ్మీర్ ని సందర్శించారు అన్న లెక్కలు ఉన్నాయి.ఇంతలా ఆదాయం వ్యాపారం బాగా పెరిగిన నేపథ్యంలో మళ్ళీ పాత కాశ్మీర్ ని చూపించాలనుకున్న ఉగ్ర మూకలు చేసిన ఈ వికృత చేష్టలు వల్ల సగటు కాశ్మీరీలు మండిపడుతున్నారు. దాంతో వారే పాకిస్థాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలు చేస్తూ రోడ్ల మీదకు రావడం జరిగింది. దీంతో అక్కడ ఉన్న రాజకీయ పార్టీలు కాశ్మీర్ కి ప్రత్యేక ప్రతిపత్తిని పునరుద్ధరించాలని నిత్యం డిమాండ్ చేసే వారు వివిధ వర్గాలు అంతా కూడా ఈ ఉగ్ర దాడిని ఖండించడం జరిగింది. అంతే కాదు వారంతా కూడా బంద్ కి పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించాల్సి వచ్చింది.ఇది మారిన కాశ్మీర్ రాజకీయ ముఖ చిత్రాన్ని స్పష్టం చేస్తోంది. ఆరేళ్ళుగా కాశ్మీర్ లో జరిగిన అభివృద్ధికి లా అండ్ ఆర్డర్ కంట్రోల్ కి ఇది ఒక అచ్చమైన నిదర్శనం అని అంటున్నారు.

ఇంకో వైపు చూస్తే కాశ్మీర్ సోదరులకు సాయం చేస్తామని ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ ప్రకటించడం ఆ వెంటనే ఉగ్ర దాడులు జరగడంతో కాశ్మీరీలు అంతా పాక్ మీద విరుచుకుపడుతున్నారు.భారత్ నుంచి కాశ్మీర్ ని వేరు చేయాలని చూసిన పాక్ కానీ లేదా తెర వెనక శక్తులకు కానీ ఈ పరిణామాలు మింగుడుపడటం లేదు అని అంటున్నారు. మరో వైపు చూస్తే కాశ్మీర్ లో స్థానిక ఉగ్ర వాదులు బాగా తగ్గిపోయారు. ఎక్కువ మంది విదేశీ ఉగ్రవాదులే ఉన్నారని అంటున్నారు. అయితే వారికి కొంతమంది నుంచి ఎంతో కొంత సాయం లభిస్తోంది అన్నది ఉన్నప్పటికీ మునుపటిలా కాశ్మీర్ లో భయోత్పాతం క్రియేట్ చేసి అక్కడ ప్రజలను తమ వైపునకు తిప్పుకునే సన్నివేశం అయితే ఇపుడు లేదనే అంటున్నారు.

ఇవన్నీ ఇలా ఉంటే కాశ్మీర్ నుంచే పాక్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్లు రావడం కూడా ఇక్కడ ప్రత్యేకంగా గమనించాలి. ఈ విధంగా ఉగ్ర దాడుల వల్ల దాయాది వ్యూహాలు ఏమైనా బూమరాంగ్ అయింది అని అంటున్నారు. ఇంకో వైపు కాశ్మీర్ మొత్తానికి సంబంధించి హైఅలెర్ట్ ప్రకటించారు.అనేఅ ప్రాంతాల్లో భారీగా భద్రతా దళాలను రంగంలోకి దించారు. అన్ని చోట్లా చెక్ పోస్టులా ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్ లో చీమ చిటుక్కుమన్నా క్షణాల్లో తెలుసుకునే పరిస్థితి ఉంది. ఉగ్ర మూకల కోసం కూంబింగ్ స్టార్ట్ అయింది. పరిస్థితి అయితే నివురు గప్పిన నిప్పులా ఉంది అని చెప్పాల్సి ఉంది.

# విజయసాయిరెడ్డి కేసిరెడ్డి ఎత్తుకుపైఎత్తుతో ఇరుక్కున్నారా

**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాంలో ఓ కీలక పరిణామం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. ప్రధానంగా వైసీపీ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి స్కాంలో ఇరుక్కోవడంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ కేసులో ఏ5గా సాయిరెడ్డిపై సిట్ అభియోగాలు నమోదు చేసింది. ఇదే సమయంలో విజయసాయిరెడ్డి ఆరోపించినట్లే వైసీపీ నేత, ఐటీశాఖ మాజీ సలహాదారు రాజ్ కేసిరెడ్డిని ఏ1గా పేర్కొంటూ అరెస్టు చేయడమూ సంచలనం రేపుతోంది. లిక్కర్ కేసులో పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్న ఈ ఇద్దరూ స్కాంలో ఇరుక్కోవడమే హైలెట్ గా నిలిచిందని టాక్ వినిపిస్తోంది. వాస్తవానికి స్కాంలో అప్రూవర్ విజయసాయి మారతారని అనుకున్నారు. ఆయనను నిందితుడిగా చూపించే అవకాశం లేదని భావించారు. కానీ, నిందితుల జాబితాలో విజయసాయిరెడ్డి ఐదో స్థానంలో చూపడమే హాట్ టాపిక్ అవుతోంది.లిక్కర్ స్కాంలో కర్త, కర్మ, క్రియ అంతా రాజ్ కేసిరెడ్డి అంటూ గత నెల 12న విజయసాయిరెడ్డి వెల్లడించారు. మీడియా సమావేశంలోనే విజయసాయిరెడ్డి ఈ ఆరోపణలు



చేయడం సంచలనం సృష్టించింది. అదే సమయంలో సాయిరెడ్డిని సాక్షిగా పరిగణిస్తారని టాక్ వినిపించింది. లిక్కర్ స్కాంపై తనకు అంతా తెలుసని, పోలీసులు అడిగితే మరింత సమాచారం ఇస్తానని విజయసాయిరెడ్డి అప్పట్లో చెప్పారు. ఇక 18వ తేదీన సాయిరెడ్డిని విచారించిన పోలీసులు పలు కీలక విషయాలపై వాంగ్మూలం నమోదుచేశారు. ఈ క్రమంలోనే రాజ్ కేసిరెడ్డిని ప్రధాన ముద్దాయిగా చూపారు. లిక్కర్ కేసులో సాయిరెడ్డి ప్రకటన తర్వాత రాజ్ కేసిరెడ్డిపై పూర్తిగా స్పష్టత వచ్చినట్లైందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నారు. అంటే విజయసాయి వల్లే రాజ్ కసిరెడ్డి ఇరుక్కున్నారని టాక్ నడుస్తోంది.మరోవైపు తనను స్కాంలో ప్రధాన ముద్దాయిగా నిలిపిన విజయసాయిరెడ్డికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని చెప్పిన రాజ్ కేసిరెడ్డి.. మంగళవారం నాటి విచారణలో పూసగుచ్చినట్లు వివరించాడని అంటున్నారు. లిక్కర్ స్కాంలో సాయిరెడ్డికి పాత్ర ఉందని ఆయన చెప్పడంతో నిందితుల జాబితాలో సాయిరెడ్డి ఏ5 అయ్యారని అంటున్నారు. లిక్కర్ స్కాంలో తనకు అంతా తెలుసునని, దొరికిన దొంగలు దొరకని దొంగలకు ప్రస్తుతం సగం మాత్రమే బట్టలు విప్పారని, తాను మొత్తం బట్టలు విప్పిస్తానని సాయిరెడ్డి హెచ్చరించడం వైసీపీకి టెన్షన్ పుట్టిస్తోంది. దీంతో విజయసాయిరెడ్డిని అలా వదిలేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని అప్రమత్తమైన అధిష్టానం స్కాంలో విజయసాయిరెడ్డి పాత్రపై ఆధారాలు సమర్పించాల్సిందిగా కేసిరెడ్డికి సూచించినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఎరక్కపోయి ఇరుక్కున్నట్లు ఇద్దరూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ అంటున్నారు.

# 90లలో కాశ్మీర్‌ను వణికించిన దాని చరిత్ర ఇదే



**జమ్మూకశ్మీర్ :**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ లోని బైసరన్‌లో మంగళవారం జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా సంచలనంగా సృష్టించింది. అమాయకుల మీద ఉగ్రవాదులు జరిపిన దాడిని ప్రపంచం అంతా ఖండిస్తోంది. టెర్రరిస్టులు పర్యాటకుల గుంపును లక్ష్యంగా చేసుకుని 26 మందిని అత్యంత కిరాతకంగా చంపేశారు. గాయపడిన వారు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దాడికి అంటే లష్కరే తోయిబా విభాగమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ బాధ్యత వహించింది. అయితే, కాశ్మీర్‌లో కేవలం మాత్రమే కాదు, 90ల కాలంలో ఒక భయంకరమైన టెర్రరిస్ట్ సంస్థ కూడా ఉండేది. అది కాశ్మీర్‌లో తీవ్రమైన భీభత్సం సృష్టించింది.90వ దశకంలో అనేక టెర్రరిస్ట్ సంస్థలు చురుకుగా ఉండేవి. వాటిలో ముఖ్యమైనవి జమ్మూ కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ అంటే హర్కత్-ఉల్-ముజాహిదీన్, దానితో పాటు లష్కరే తోయిబా. అయితే, 90లలో జమ్మూ కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ అత్యధిక భీభత్సం సృష్టించింది. ఈ సంస్థ 1980లో స్థాపించబడింది. దీనికి యాసిన్ మాలిక్ నాయకత్వం వహించారు.జమ్మూ కాశ్మీర్ నేషనల్ ఫ్రంట్ మే 1977లో బ్రిటన్‌లో స్థాపించారు. దీనిని అమానుల్లా ఖాన్ ప్రారంభించాడు. అమానుల్లా ఖాన్ చాలా మంది సహచరులు చనిపోవడం... సైనికకుల చేతికి చిక్కిన తర్వాత తను కోపంతో ఈ సంస్థను ప్రారంభించాడు. ఈ సంస్థకు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని మీర్‌పూర్ కమ్యూనిటీ నుంచి సపోర్ట్ లభించింది. సెప్టెంబర్ 1995లో యాసిన్ మాలిక్ నేతృత్వంలో ఒక వర్గం నుంచి విడిపోయింది.కాశ్మీరీ పండిట్‌లను తరిమికొట్టడంలో కీలక పాత్రయాసిన్ మాలిక్ నేతృత్వంలోని ఈ సంస్థ రాష్ట్రంలో స్వాతంత్ర్యం కోసం నినాదాలు చేసింది. అలా చేసిన మొదటి సంస్థ ఇదే. ఇది మొదటిసారిగా 1989 సెప్టెంబర్ 14న బీజేపీ నాయకుడు, కాశ్మీరీ పండిట్ అయిన పండిట్ టీకాలాల్ తప్లూను లక్ష్యంగా చేసుకుంది. ఈ సంస్థ మూడు ప్రభుత్వ భవనాల్లో కూడా పేలుళ్లకు పాల్పడింది. కాశ్మీరీ పండిట్‌లను కాశ్మీర్ నుంచి తరమేలా చేయడంలో కీలక పాత్ర పోషించింది. ఇది లోయలో భయం, హింసాత్మక వాతావరణాన్ని సృష్టించింది. లోయలో పెరుగుతున్న ఉగ్రవాద కార్యకలాపాల కారణంగా కాశ్మీరీ పండిట్‌లు ప్రాణాలు పారిపోయారు.

# ఉగ్రవాదిని కాపాడిన తుపాకీ లేదంటే హార్స్ రైడర్ చేతిలో

**జమ్మూకశ్మీర్ :**మంగళవారం జమ్మూకశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో భయంకరమైన ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఇప్పటివరకూ సుమారు 26 మంది మృతి చెందారు. మరోవైపు ఉగ్రవాదులు బుల్లెట్ల వర్షం కురిపిస్తున్న సమయంలో తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పర్యాటకులు నలువైపులా పరుగులు తీశారు.ఈ క్రమంలో పలువురు గాయపడ్డారు. వీరి సంఖ్య పదుల సంఖ్యలో ఉండొచ్చని చెబుతున్నారు. వీరంతా ఇప్పుడు ఆస్పత్రిలో చికిత్స



పొందుతున్నారు. ఆ భయానక దాడి సమయంలో ఉగ్రవాదులపై స్థానిక హార్స్ రైడర్ సయీద్ అదిల్ హుస్సేన్ షా వీరోచిత పోరాటం చేశాడు. ఆ సమయంలో ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో అతడు ప్రాణాలు కోల్పో యాడు. అవును... పహల్గాం ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు బుల్లెట్ల వర్షం కురిపిస్తోన్న నేపథ్యంలో.. ఆ భయానక పరిస్థితిలో స్థానిక హార్స్ రైడర్ సయీద్ ఆదిల్ హుస్సేన్ షా వీరోచిత పోరాటం చేశాడు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఉగ్రదాడికి సూత్రధారి ఖలీద్ అతనిపై పాక్ సైన్యం పూల వర్షం

**జమ్ముకశ్మీర్:**జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి యావత్ దేశాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. ఈ దాడికి బాధ్యత పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థ లష్కరే తోయినాకు చెందిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీ.ఆర్.ఎఫ్.) తీసుకుంది. ఈ సమయంలో ఈ దాడులకు సంబంధించిన ప్రధాన సూత్రధారి వ్యవహారం, అతడికి పాక్ సైన్యం మద్దతు పలు విషయాలు తెరపైకి వచ్చాయి!అవును... పహల్గాం ఉగ్రదాడి యావత్ దేశాన్ని కుదిపేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో ఇప్పటి వరకూ 26 మంది మరణించగా పదుల సంఖ్యలో గాయపడి చికిత్స పొందుతున్నట్లు చెబుతున్నారు. ఈ సమయంలో టీ.ఆర్.ఎఫ్. ఉగ్రవాద కార్యకలాపాల వెనుక ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ ప్రధాన సూత్రధారి అని చెబుతుండగా.. పలు విషయాలు తెరపైకి వచ్చాయి.లష్కరే తోయిబా డిప్యూటీ చీఫ్ సైఫుల్లా ఖలీద్ ను సైఫుల్లా కసూరి అని కూడా పిలుస్తారు. అతడు భారత్ అతిపెద్ద శత్రువు హాఫీజ్ సయీద్ కు సమీప వ్యక్తి అని చెబుతున్నారు. దేశంలో జరిగిన అనేక ఉగ్రదాడుల్లో ఇతడి పేరు చర్చకు వచ్చిన సంగతి



తెలిసిందే. ఈ సమయంలో ఖలీద్ నిత్యం లగ్జరీ కార్లలో ప్రయాణిస్తాడని అంట ున్నారు.తాజా దాడికి రెండు నెలల క్రితం సైఫుల్లా ఖలీద్ పాకిస్థాన్ లోని పంజాబ్ లో గల కంగన్ పూర్ కు చేరుకున్నట్లు చెబుతున్నారు. అక్కడ పాక్ సైన్యానికి సంబంధించి పెద్ద బెటాలియన్ ఉంది. ఈ సమయంలో.. పాకిస్థాన్ ఆర్మీ కల్నల్ జాహిద్ జరీన్ ఖట్టక్... జీహాదీ ప్రసంగం చేయడానికి ఖలీద్ ను ఆహ్వానించాడని అంటున్నారు.ఆ సమయంలో అక్కడకు చేరుకున్న ఖలీద్ పై పాక్ కల్నల్ స్వయంగా పూలవర్షం కురిపించినట్లు చెబుతున్నారు. ఈ సమయంలో.. అతడి ప్రసంగం పాక్ సైన్యాన్ని, ఉగ్రవాదులను ఉసిగొల్పేలా.. భారత సైన్యాన్ని రెచ్చగొట్టేలా సాగిందని చెబుతున్నారు.అదేవిధంగా... పాకిస్థాన్ లోని ఖైబర్ పంఖ్తుఖ్వా లో జరిగిన సమావేశంలో నూ ప్రసంగించిన ఖలీద్... "ఈ రోజు ఫిబ్రవరి 2 – 2025న నేను వాగ్దానం చేస్తున్నాను.. 2026 ఫిబ్రవరి 2 నాటికి కశ్మీర్ విముక్తి పొందుతుంది" అని చెప్పినట్లు కథనాలొస్తున్నాయి. ఈ సమావేశాన్ని పాక్ సైన్యం, ఐ.ఎస్.ఐ. సంయుక్తంగా నిర్వహించాయని సమాచారం!ఈ నేపథ్యంలోనే తాజా దాడికి పక్కాగా ప్లాన్ చేశారని.. ఈ ఉగ్రదాడిలో 5 – 6 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లు చెబుతున్నారు. ఈ దాడుల వెనుక మాస్టర్ మైండ్ ఖలీద్ కాగా... దాడి సమయంలో టీమ్ కు అసిఫ్ ఫౌజీ నాయకత్వం వహించాడని అంటున్నారు. ఇతడు గతంలో పాక్ ఆర్మీలో పనిచేశాడని.. అందుకే పేరు చివర 'ఫౌజీ' ఉందని కూడా చర్చ జరుగుతోంది.

# దేశీయ ఈ-కామర్స్ పై అగ్రరాజ్యం కన్ను

**అమెరికా:**ప్రపంచానికి పెద్దన్న అమెరికాకు ఏ దేశం మీద ప్రత్యేకంగా అభిమానం.. ప్రేమ ఉండదు. ఆ దేశం ఏం చేసినా అదంతా కూడా తన ప్రయోజనాలకు అనుగుణంగానే స్పందిస్తుంది తప్పించి.. భావోద్వేగాలు.. పాత స్నేహం.. అనుబంధం లాంటి సెంటిమెంట్లు ఏవీ ఉండవు. పక్కా వ్యాపారిగా వ్యవహరిస్తూ తనకు మేలు చేకూరే అంశాల్ని సాధించుకోవటం కోసం ఏ మంత్రాన్ని అయినా పఠించేందుకు సిద్ధమవుతారు. తాము అనుకున్నది సాధించేందుకు అవసరమైన అస్త్రాల్ని అమ్ముల పొదిలో సిద్ధంగా ఉంచుకుంటారు. అవసరానికి తగ్గట్లు వాటిని బయటకు తీస్తారు.అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భారత్ పర్యటనలో భాగంగా.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో భేటీ కావటం తెలిసిందే. ఈ భేటీ సందర్భంగా తన రహస్య ఎజెండాను తెర మీదకు తీసుకొచ్చినట్లుగా తెలుస్తోంది. భారీగా దూసుకెళుతున్న దేశీయ ఈ-కామర్స్ మీద అగ్రరాజ్యం కన్ను పడినట్లుగా తెలుస్తోంది. దీనికి కారణం లేకపోలేదు. ఎందుకుంటే.. దేశీయ ఈ-కామర్స్ రంగం విలువ రూ.10.65 లక్షల కోట్లు. ఇప్పటికే జోరుగా ఉన్న ఈ



వ్యాపారంపై పట్టు సాధించేందుకు.. తమ దేశానికి చెందిన దిగ్గజ సంస్థలైన అమెజాన్.. వాల్ మార్ట్ లకు మేలు కలిగించేలా చేయటమే అమెరికా ఉద్దేశంగా చెబుతున్నారు.
ఈ-కామర్స్ మార్కెట్ తలుపులు బార్లా తీయాలన్న ఒత్తిడిని ప్రధాని మోడీ మీద పెట్టినట్లుగా తెలుస్తోంది. అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించటంతో పాటు.. వివక్షాపూరితమైన ఆంక్షల తొలగింపుపైనా ఒత్తిడి తెస్తున్నట్లుగా చెబుతున్నారు. దేశంలో ఈ-కామర్స్ మార్కెట్ శరవేగంగా విస్తరించటం.. క్విక్ కామర్స్ కంపెనీలైతే దేశంలోని దాదాపు వంద ప్రధాన నగరాల్లో చొచ్చుకు వెళ్లటం తెలిసిందే. ఈ మార్కెట్ లో ప్రస్తుతం అమెరికా రిటైల్ దిగ్గజం వాల్ మార్ట్.. భారత అనుబంధ సంస్థ ఫ్లిప్ కార్ట్ దే. అమెరికాకు చెందిన మరో దిగ్గజ సంస్థ అమెజాన్ కూడా ఈ రంగంలో నువ్వా నేనా అన్నట్లుగా పోటీ ఇవ్వటం తెలిసిందే.ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం విదేశీ ఈ-కామర్స్ సంస్థలు ఇతర సంస్థల వస్తు.. సేవలకు మార్కెట్ వేదికలుగా మాత్రమే ఉండాల్సి ఉంటుంది. అంతే తప్పించి వస్తువుల్ని తయారు చేసి.. స్టోర్ చేసి తమ ప్లాట్ ఫామ్స్ మీద అమ్మేందుకు వీల్లేదు. ఈ ఆంక్షను ఎత్తి వేయాలన్న ఎజెండాను తీసుకొచ్చి ప్రధాని మోడీ మీద ఒత్తిడి పెడుతున్నట్లు చెబుతున్నారు. ఈ విసయంలో అమెరికా ఒత్తిడికి మోడీ సర్కారు లొంగితే దేశంలోని కిరాణా దుకాణాలకు అదో ఉరితాడుగా మారుతుందని చెబుతున్నారు.ఈ-కామర్స్ సంస్థలు అడ్డగోలు ధరలు.. డిస్కౌంట్లనను తట్టుకోలేక ఇప్పటికే దేశంలోని 10 లక్షల కిరాణా దుకాణాలు మూతపడిన అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. అమెరికా ఒత్తిళ్లకు ఓకే చెబితే దేశీయంగా దిగ్గజ సంస్థలైన హెచ్చరిక కూడా వినిపిస్తోంది.

# లిక్కర్ స్కాంతో ఫిలింనగర్ కి లింకు షాక్ లో టాలీవుడ్ వర్గాలు



**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాంలో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి అరెస్టుతో టాలీవుడ్ పరిశ్రమ వర్గాలు షాక్ తిన్నాయని ప్రచారం జరుగుతోంది. వైసీపీ ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా వ్యవహరించిన రాజ్ కేసిరెడ్డి అలియాస్ కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మద్యం వ్యాపారంతోపాటు సినీ నిర్మాణ రంగంలోనూ పెట్టుబడులు పెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రెండు సినిమాలు నిర్మించి విడుదల చేసిన కేసిరెడ్డి.. మరికొన్ని చిత్రాలకు అడ్వాన్సులు ఇచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పుడు కేసిరెడ్డి అరెస్టుతో ఆ ప్రాజెక్టులు అన్నీ కోల్డ్ స్టోరేజ్ కి చేరినట్లే అన్న టాక్ వినిపిస్తోంది.ఏపీ లిక్కర్ స్కాంపై పొలిటికల్ సర్కిల్స్ లో విపరీతమైన చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో రాజకీయాలతో పూర్తిస్థాయిలో మమేకమైన తెలుగు చిత్ర పరిశ్రమ కూడా షేక్ అవుతోంది. ఇప్పటికే పలు వివాదాలకు కేంద్రంగా టాలీవుడ్ మారిందని అంటున్నారు. పరిశ్రమలోని కీలక వ్యక్తులు వెనక ముందు చూడకుండా తీసుకుంటున్న నిర్ణయాలతో చిక్కుల్లో పడుతున్నారని అంటున్నారు. ఇటీవల బెట్టింగు యాప్స్ ప్రమోషన్లు చేశారని పలువురు నటీనటులకు తెలంగాణ ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై చర్చ జరుగుతుండగానే ప్రముఖ హీరో మహేశ్ బాబుకు ఈడీ నోటీసులు జారీ చేయడం కలకలం రేపింది. ఇదే సమయంలో కేసిరెడ్డి అరెస్టు టాలీవుడ్లో విస్తృత చర్చకు దారితీస్తోంది.వైసీపీ నేతగా అందరికీ తెలిసిన రాజ్ కసిరెడ్డి.. గత ప్రభుత్వంలో లిక్కర్ వ్యాపారం పర్యవేక్షించావరని ప్రత్యేక దర్యాప్తు అధికారులు ఆరోపిస్తున్నారు. దీనిపై నమోదైన కేసులో అరెస్టు అయిన ఆయన గతంలో రెండు సినిమాలు తీశారని చెబుతున్నారు. తొలుత హీరో సుమంత్ తో రెడ్ అనే సినిమాను కేసిరెడ్డి నిర్మించారని చెబుతున్నారు. ఆ తర్వాత ఈడీ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానరును ప్రారంభించి నిఖిల్ సిద్ధార్థ్ తో స్పై చిత్రాన్ని నిర్మించారని అంటున్నారు. ఈ సినిమాకి కార్పొరేట్ ఇమేజ్ తీసుకురావటానికి ప్రత్యేకంగా ఉప్పలపాటి చరణ్ తేజ్ ను సీఈవోగా నియమించారని చెబుతున్నారు. అయితే ఆ తర్వాత హీరో నిఖిల్ తో వివాదాలు రావడంతో స్పై సినిమా పెద్దగా ప్రచారం లేకుండానే విడుదలైంది.ఇలా తీసిన రెండు చిత్రాలు బాక్సాఫీసు వద్ద బోల్తా కొట్టడంతో నష్టాలు పూడ్చుకునేందుకు కేసిరెడ్డి మరిన్ని సినిమాలు తీయాలని నిర్ణయించినట్టు ప్రచారం జరుగుతోంది. పోయిన చోటే వెతుక్కోవాలని భావించిన కేసిరెడ్డి.. ఓ బ్యాడ్మింటన్ క్రీడాకారుడి బయోగ్రఫీని స్టోరీగా చేసుకుని సినిమా తీయాలని నిర్ణయించారని అంటున్నారు. అదేవిధంగా మెగా కాంపౌండ్ తోనూ కొన్ని చర్చలు జరిపారని చెబుతున్నారు. అయితే అవేవీ ఫలించలేదని తెలుస్తోంది. ఇదే సమయంలో ఆయన కొన్ని సినిమాల కోసం అడ్వాన్సులు చెల్లించారని ఈ వివరాలు అన్నీ మున్ముందు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయంటున్నారు. లిక్కర్ స్కాంలో అవినీతి మొత్తాన్ని రికవరీ చేయాలని ప్రభుత్వం భావిస్తే, తమకు అడ్వాన్సుగా ఇచ్చిన డబ్బును మళ్లీ వెనక్కి ఇవ్వాల్సివస్తుందా?వర్గాల్లో కనిపిస్తోందంటున్నారు

# వేల పోస్టులకు 25లక్షల అప్లికేషన్లు ప్యూన్ పోస్ట్ కోసం

**రాజస్థాన్:**ఎన్నికల ప్రచార సమయంలో రాష్ట్రంలోని పార్టీలు లక్షల్లో, కేంద్రంలోని పార్టీలు కోట్లలో ఉద్యోగ కల్పనపై అభూతకల్పన హామీలు ఇస్తారనే సంగతి తెలిసిందే! ఆ విషయంలో.. ఎన్నికలకు ముందు ఇచ్చే హామీలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పే మాటలకు ఏమాత్రం పొంతన ఉండదు.. ఫలితంగా రోజు రోజుకీ దేశంలో నిరుద్యోగం పీక్స్ కి చేరుతోందని అంటున్నారు!ఏ ప్రభుత్వం అయినా ఎన్నికల ప్రచార సమయంలో చెప్పే హామీల్లో సగం హామీని నెరవేర్చినా.. దేశంలో నిరుద్యోగుల సంఖ్య చాలా వరకూ తగ్గిపోతుందని అంటారు. అయితే.. ఆ హామీ ప్రతీసారి రాజకీయ పార్టీలకు ఆయుష్షును పెంచుతూ.. నిరుద్యోగుల ఉసురు తీస్తోంది! ఈ సమయంలో తాజాగా వేల ప్యూన్ పోస్టుల కోసం లక్షల్లో దరఖాస్తులు వచ్చిన విషయం తెరపైకి వచ్చింది.అవును... దేశంలో నిరుద్యోగం ఏ స్థాయిలో పెరిగిపోయిందో చెప్పే ఓ షాకింగ్ ఘటన తాజాగా తెరపైకి




వచ్చింది. ఇందులో భాగంగా.. తాజాగా రాజస్థాన్ లో 53 వేల పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. అయితే... ఈ 53 వేల పోస్టులకు చాలా మంది ఊహించని స్థాయిలో అన్నట్లుగా సుమారు పాతిక లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు.పైగా... ఇలా దరఖాస్తు చేసుకున్నవారిలో అత్యధికంగా ఉన్నత విద్యావంతులు ఉండటం గమనార్హం! ఇందులో భాగంగా... ఈ ప్యూన్ పోస్ట్ కోసం దరఖాస్తు చేసిన వారిలో పీ.హెచ్.డీ. చేసినవారు.. ఎంబీయే, ఎంసీఏ చేసినవారు.. గ్రూప్ 1, గ్రూప్ 2 సర్వీస్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నవారితో పాటూ ఇతరాత్ర డిగ్రీలు ఉన్నవారు ఉన్నారని అంటున్నారు.కాగా... ప్రతీ ఏటా ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు పెరుగుతున్న మాట వాస్తవమే! అయినప్పటికీ.. ఏటా కళాశాలల నుంచి విద్యార్థులుగా సమాజంలోకి ఎంటరవుతున్న తాజా నిరుద్యోగులతో పోలిస్తే ఆ సంఖ్య చాలా తక్కువని అంటున్నారు. దానికి తోడు ప్రైవేటు రంగంలో ఎంత పెద్ద ఉద్యోగానికైనా భద్రత తక్కువగా ఉంటుంది!దీంతో... చిన్నదో పెద్దదో జీవితానికి భరోసాగా ఉంటూ, ఉద్యోగ భద్రత పుష్కలంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగం ఎంత చిన్నదైనా అదే బెటర్ అనే క్లారిటీకి చాలా మంది వస్తున్నారని అంటున్నారు.

# ఏమిటీ టీఆర్ఎఫ్ ఎవరు దీన్ని క్రియేట్ చేసింది



**హిమాలయ:**హిమాలయ మంచు శిఖరాల అందాల్నిఆస్వాదించేందుకు కశ్మీర్ కు వెళ్లిన విదేశీ.. స్వదేశీ యాత్రికులపై కాల్పులు జరిపి.. 27 మంది ప్రాణాల్ని తీసిన 'పహల్గాం' దారుణ ఘటనకు కారణం తామేనని ప్రకటించుకుంది 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) ఉగ్ర సంస్థ. జమ్ముకశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని తొలగిస్తూ ఆర్టికల్ 370 రద్దు చేసిన నేపథ్యంలో ఏర్పాటు చేశారీ సంస్థను. తాజాగా పలువురు అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఈ ఉగ్రసంస్థకు సంబంధించిన వివరాలు ఇప్పుడు వెలుగు చూస్తున్నాయి.కశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని తీసేస్తూ చేపట్టిన చర్యకు వ్యతిరేకంగా ఈ ఉగ్రసంస్థను ఏర్పాటు చేశారు. తొలుత ఆన్ లైన్ లో కార్యకలాపాలు నిర్వహించినా.. ఆ తర్వాత అది లష్కరే తోయిబా లాంటి పలు ఉగ్రసంస్థల సభ్యులను తీసుకొని భౌతిక గ్రూపుగా ఏర్పాటైంది.దీని వెనుక పాకిస్థాన్ ఉంది. దాయాదికి చెందిన గూఢాచార సంస్థ ఐఎస్ఐనే టీఆర్ఎఫ్ ను క్రియేట్ చేసినట్లుగా చెబుతారు.నిఘా వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. లష్కరే తోయిబా నుంచి ప్రపంచం చూపును మళ్లించేందుకు ఈ సంస్థను ఏర్పాటు చేయించినట్లుగా చెబుతారు. లష్కరే తోయిబా ఉగ్ర కార్యకలాపాల నేపథ్యంలో 2018లో ఆ సంస్థ నిషేధిత దేశాల జాబితాలో పాకిస్థాన్ ను ఆర్థిక చర్యల టాస్క్ ఫోర్స్ చేర్చింది. దీంతో పాక్ దిద్దుబాటు చర్యల్ని చేపట్టింది. ఈ క్రమంలోనే టీఆర్ఎస్ ను ఏర్పాటు చేశారని చెబుతారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన ఏడాదిలోనే ఈ సంస్థను ఏర్పాటు చేశారు.ఈ ఉగ్ర సంస్థను ఏర్పాటు చేసింది షేక్ సజ్జాద్ గుల్ అలియాస్ షేక్ సజ్జాద్. అతడో కశ్మీరీ మిలిటెంట్. ఈ సంస్థ తొలిసారి శ్రీనగర్ లోని ప్రముఖ జర్నలిస్టు అయిన షుజాత్ బుఖారీ..అతడి భద్రతా సిబ్బంది ఇద్దరిని హతమార్చటానికి కుట్ర పన్నాడు. ఉగ్ర కార్యక్ర మాలతోఉపా చట్టం కింద సజ్జాద్ ను ఉగ్రవాదిగా కేంద్రం ప్రకటించింది. ఇతడు గతంలో లష్కరే తోయిబా కమాండర్ గా పని చేసిన అనుభవం ఉంది. ఇతడితో పాటు.. లష్కరేలో పని చేసిన పలువురు ఇందులో చేరారు.ఈ సంస్థ టార్గెట్ మొత్తం మతాల వారీగానే ఉంటుంది. కొన్ని మతాల్ని లక్ష్యంగా చేస ుకున్న ఈ సంస్థ దాడి చేసి హతమార్చిన వారిలో ఎక్కువగా కశ్మీరీ పండిట్లు.. హిందువులు.. సిక్కులు ఉన్నారు. అంతే కాదు.. ముస్లింలు కూడా ఉండటం గమనార్హం. 2020 ఏప్రిల్ ఒకటో తేదీన నియంత్రణ రేఖ వెంట.. కుప్వారాలోని కేరన్ సెక్టార్ లో నాలుగు రోజులు ఎదురు కాల్పులు జరిగినప్పుడు తొలిసారిగా టీఆర్ఎఫ్ పేరు బయటకు వచ్చింది. ఇప్పటికే పలు దాడులకు పాల్పడి.. పలువురు ప్రాణాలు తీశారు. చివరగా వీరి ఉగ్ర కార్యకలాపాల్ని చూస్తే.. 2024 అక్టోబరు 20న గండేర్ బల్ లోని సోన్ మార్గ్ లో ఒక డాక్టర్.. ఆరుగురు వలస కార్మికులను హతమార్చారు.ఈ సంస్థ తాము చేసే దారుణాలకు రిక్రూట్ మెంట్ వాడతారని చెబుతున్నారు.

# ఫేస్ బుక్ లో పరిచయం పెళ్లికి నో చెప్పిందని కత్తిపోట్లు



**కర్ణాటక** :సామాజిక మాధ్యమంలో పరిచయమైన అమ్మాయితో పెళ్లి అంటూ వెంటపడిన నంద్యాలకు చెందిన ఒక కుర్రాడు..ఆమె అందుకు నో చెప్పటంతో కత్తిపోట్లకు గురి చేసిన ఉదంతం కర్ణాటకలో చోటు చేసుకుంది. పట్టపగలు.. దారి కాచి నడిరోడ్డు మీద దాడికి పాల్పడిన వైనం సంచనలంగా మారింది. నంద్యాలకు చెందిన 27 ఏళ్ల విజయభాస్కర్ కు ఫేస్ బుక్ లో కర్ణాటకలోని హొసపేటకు చెందిన భారతితో పరిచయమైంది.ఆమె పట్టణంలోని ఒక మొబైల్ ఫోన్ కేర్ సెంటర్ లో పని చేస్తోంది. అయితే.. వీరి రెండు కుటుంబాల మధ్య దూరపు చుట్టరికం ఉన్న విషయాన్ని గుర్తించారు. ఈ ఇద్దరి మధ్య మంచి స్నేహం ఉండేది. ఇదిలా ఉండగా.. కొంతకాలం గడిచిన తర్వాత నుంచి భారతిని తాను ప్రేమిస్తున్నానని.. పెళ్లి చేసుకుంటానని వెంటపడ్డారు. అందుకు భారతి నో చెప్పింది. ఈ నేపథ్యంలో హొసపేటలోని ఆమె ఇంటికి వెళ్లిన విజయభాస్కర్.. ఆమె తల్లిదండ్రుల్ని ఒప్పించే ప్రయత్నం చేశారు.అయితే.. వారు కూడా విజయభాస్కర్ ప్రపోజల్ ను ఒప్పుకోలేదు. దీంతో కోపానికి గురైన అతడు మంగళవారం హొసపేటకు వచ్చాడు. ఇంటి నుంచి జాబ్ కోసం స్కూటీ మీద వెళుతున్న భారతిని అడ్డుకున్నాడు. తనతో పెళ్లి చేసుకోవాలని మళ్లీ ఒత్తిడి చేయటం ప్రారంభించాడు. దీంతో ఆమె చీదరించుకోవటంతో తనతో తెచ్చుకున్న కత్తితో ఆమె కడుపులో పొడిచి.. ఎడమ చేతి మీద పోట్లు పొడిచాడు. ఊహించని పరిణామానికి బాధితురాలు తీవ్ర షాక్ కు గురైంది.నడిరోడ్డు మీద జరిగిన ఈ ఉదంతంలో విజయభాస్కర్..దాడి అనంతరం ఘటనాస్థలం నుంచి పారిపోయాడు. బాధితురాలిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రాథమిక చికిత్సను అందించిన అనంతరం భారతిని మెరుగైన వైద్యం కోసం బళ్లారికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉంది. మరోవైపు దాడికి పాల్పడిన నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# తెలంగాణలో ఆరుగురు విద్యార్థులు ఆత్మహత్య

**భువనగిరి** :తెలంగాణలో ఇంటర్ ఫలితాలు మరోసారి విషాదాన్ని నింపుతున్నాయి. ఏప్రిల్ 22వ తేదీ నాడు.. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలు విడుదలయ్యాయి. అయితే పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని లేదా ఫెయిల్ అయ్యామన్న ఆవేదనతో విద్యార్థులు ఆత్మహ త్యకు పాల్పడుతున్న ఘటనలు



రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి.మొత్తంగా ఇప్పటివరకు క్షణికావేశంతో ఆరుగురు విద్యార్థులు బలవ న్మరణం చెందడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మంచిర్యాల జిల్లాలో ఒకరు, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒకరు, హైదరాబాద్ లో ముగ్గురు, మేడ్చల్ పరిధిలో ఒకరు మృతి చెందారు.మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో అశ్విత అనే ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని తక్కువ మార్కులు రావడంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.యాదాద్రి భువనగిరి జిల్లా బస్వాపురానికి చెందిన ఓ విద్యార్థి, ఫెయిలైనందుకు మనస్తాపానికి గురై బలవన్మరణం చెందాడు.హైదరాబాద్ మోతీనగర్ సమీపంలోని అవంతినగర్‌కు చెందిన ఓ యువకుడు, బల్కంపేటలోని ప్రైవేట్ కాలేజీలో ఎంపీసీ చదువుతున్నాడు. ఫెయిలవడంతో తీవ్ర దిగులుతో ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఉరి వేసుకున్నాడు.నాగోలు తట్టిఅన్నారం వైఎస్ఆర్ కాలనీకి చెందిన ఓ విద్యార్థిని, ఒక సబ్జెక్ట్‌లో ఉత్తీర్ణత సాధించలేకపోవడంతో మనస్తాపానికి గురై ప్రాణం తీసుకుంది.బంజారాహిల్స్ ఇందిరానగర్‌కు చెందిన నిష్ఠ అనే విద్యార్థిని కెమిస్ట్రీలో ఫెయిల్ కావడంతో ఆత్మహత్య చేసుకుంది.మేడ్చల్ మండలం గుండ్లపోచంపల్లి ప్రాంతానికి చెందిన మరో విద్యార్థిని, ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో ఆశించిన మార్కులు రాకపోవడంతో బలవన్మరణానికి పాల్పడింది.విద్యార్థులకు సూచనలు..పరీక్షలు ఫలితాలు మన భవిష్యత్తుకు మంచి మార్గం చూపేవి మాత్రమే. అంతే కానీ ఫెయిల్యూర్, ఓటమి అనేది ముగింపు కాదు. అవి ఒక గొప్ప ప్రారంభానికి ఆరంభం లాంటివి. ఒక్క ఫెయిల్యూర్‌తో జీవితం ఆగిపోదు. మీ విలువను మార్కులు నిర్ణయించలేవు. విద్యార్థులు ధైర్యంగా ముందుకు సాగాలి.. పరీక్షలు మళ్లీ రాసుకునే అవకాశం ఉంటుంది కానీ జీవితాన్ని మాత్రం తిరిగి తెచ్చుకోలేం. క్షణికావేశంలో ంఈ మీద మిగుల్చకండి.


# ఏపీ టెన్త్ క్లాస్ పరీక్ష ఫలితాల్లో అరుదైన రికార్డు



**కాకినాడ** :ఆంధ్రప్రదేశ్ లో పదవ తరగతి ఫలితాల్లో ఓ విద్యార్థిని అరుదైన ఘనత సాధించింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 600కి 600 మార్కులు పొందింది.దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కాకినాడకు చెందిన నేహాంజని అనే బాలికకు స్థానికంగా ఉన్న భాష్యం పాఠశాలలో బాలిక చదువుతోంది. 600/600 మార్కులు సాధించింది. దీంతో ఆ విద్యార్థినిపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.మరోవైపు ఎలమంచిలి లోని చైతన్య స్కూల్‌లో చదువుతున్న ఎండ అనిత అనే విద్యార్థిని 599 మార్కులు సాధించింది. అదే విధంగా పల్నాడు జిల్లా ఒప్పిచర్ల జడ్పీ హైస్కూల్‌లో చదువుతున్న పావని చంద్రికకు 598 మార్కులు వచ్చాయి. దీంతో ఆమెను కూడా హెచ్ఎం విజయ లలిత, తోటి ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.ఈ ఫలితాల్లో 81.14 శాతం ఉత్తీర్ణత నమోదైంది. వీరిలో అబ్బాయిలు 78.31 శాతం, అమ్మాయిలు 84.09 శాతం ఉత్తీర్ణులయ్యారు. అలాగే 1,680 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. 19 స్కూళ్లలో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదు కాగా... పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యధికంగా 93.90 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సప్లిమెంటరీ పరీక్షలు మే 19వ తేదీ నుంచి 28 వరకు నిర్వహించనున్నారు. అలానే ఏపీలోని 1,680 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవ్వగా.. 19 స్కూళ్లలో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైంది.


# శ్రీవారి భక్తులకు గోల్డెన్ ఛాన్స్ ఈ ఏడాది ఒక్కసారే

**తిరుమల:**తిరుమలలో రద్దీ కొనసాగుతోంది. దర్శనానికి కేటాయించిన సమాయానికి క్యూ లైన్ల లోకి రావాలని భక్తులను టీడీపీ కోరుతోంది. ఇదే సమయంలో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇక.. దర్శనాలు.. సేవల్లోనూ సాంకేతికత తీసుకొచ్చేలా కసరత్తు కొన సాగుతోంది. ఇక,



తిరుమలలో విశేష పర్వదినాల వేళ స్వామి వారి ప్రత్యేక దర్శనాల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. ఈ ఏడాది తిరుమలలో నిర్వహించే అతి పెద్ద పండుగకు ముహూర్తం ఖరారైంది. ఈ ప్రత్యేక సందర్భంలో తిరుమలకు వచ్చేందుకు భక్తులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.ఈ ఏడాది ఒక్కసారేతిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఒక ప్రత్యేకత ఉంది. యావత్ శ్రీవారి భక్తులు బ్రహ్మోత్సవా ల వేళ.. తిరుమల వైపే చూస్తారు. బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవం తిలికిచేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమల తరలి వస్తారు.

# ప్రభుత్వాన్ని రెచ్చగొట్టి కష్టాలు తెచ్చుకున్న ఐపీఎస్



**హైదరాబాద్:**సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సాఆర్ ఆంజనేయులు అరెస్టు ఎపిసోడ్ ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. ఎలాంటి హెచ్చరికలు లేకుండా.. కనీసం విచారించేందుకు పిలవ కుండా సీనియర్ ఐపీఎస్ ను అరెస్టు చేయడానికి ప్రభుత్వం సాహసించిందంటే.. ఆయన విషయంలో చాలా సీరియస్ గా ఉందని అర్థం చేసుకోవాల్సివుంటుందని అంటున్నారు. ఎప్పుడో దాదాపు 8 నెలల క్రితం నమోదైన కేసులో ఆకస్మికంగా.. ఉరుములేని పిడుగులా పీఎస్సాఆర్ ను పోలీసులు అరెస్టు చేశారు. తన అరెస్టు సమాచారం ముందే తెలుసని, అందుకే ముందస్తు బెయిల్ కు దరఖాస్తు చేయలేదని సీనియర్ ఐపీఎస్ చెప్పడం కూడా మేకపోతు గాంభీర్యమేనంటున్నారు. వాస్తవానికి తన అరెస్టుపై ఎలాంటి సమాచారం లేకపోవడంతోనే ఆయన జైలుకు వెళ్లాల్సివచ్చిందని అంటున్నారు.సీనియర్ ఐపీఎస్ పీఎస్సాఆర్ ఆంజనేయులు అరెస్టు రాష్ట్ర పోలీసు యంత్రాంగంలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. సినీ నటి కాదంబరి జెత్వాని, డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు వినిపించింది.

# టీచర్‌ని చెప్పుతో కొట్టిన విద్యార్థిని



**విజయనగరం:**విజయనగరంలోని ఓ కళాశాలలో చోటు చేసుకున్న సంఘటన సమాజంలో పెను కలకలం రేపింది. ఒక విద్యార్థిని తన లెక్చర ర్‌ను అందరూ చూస్తుం డగా చెప్పుతో కొట్టడం సభ్య సమాజం తలది ంచుకునేలా చేసింది. ఫోన్ తీసుకు న్నందుకు ఆగ్రహించిన ఆ విద్యార్థిని, మాటలతో మొదలుపెట్టి, చివరికి చేయి చేసుకునే స్థాయికి దిగజారింది. ఈ దృశ్యం అక్కడున్న ఇతర విద్యార్థులు, అధ్యాపకులను షాక్‌కు గురిచేసింది.విద్యార్థిని తన ఫోన్ విలువ ?12,000 అని వాదిస్తూ టీచర్‌ను దూషించింది. ఆపై తన చెప్పు తీసి టీచర్‌ను కొట్టడానికి ప్రయత్నించింది. టీచర్ ప్రతిఘటించడంతో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది.ఇతర విద్యార్థులు మరియు సిబ్బంది జోక్యం చేసుకుని వారిని విడదీశారు.గురువును దైవంతో సమానంగా భావించే మన సంస్కృతిలో ఇలాంటి ఘటనలు అత్యంత బాధాకరం. విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుల పట్ల కనీస గౌరవం చూపకపోవడం నేటి విద్యావ్యవస్థపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతోంది. విద్యార్థుల్లో పెరుగుతున్న మొండితనం, సహనం లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. తల్లిదండ్రులు తమ పిల్లలకు కేవలం చదువు మాత్రమే కాకుండా, మంచి ప్రవర్తన, పెద్దల పట్ల గౌరవం వంటి విలువలను కూడా నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ ఘటనపై కళాశాల యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి. ఇలాంటి ప్రవర్తనను ఏ మాత్రం సహించకూడదని వారు గట్టిగా సందేశం ఇవ్వాలి. విద్యార్థుల్లో క్రమశిక్షణ, గురువుల పట్ల భక్తి భావం పెంపొం దించేందుకు విద్యా సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. సమాజంలోని పెద్దలు కూడా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాల్సిన బాధ్యత ఉంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఈ సంఘటన కేవలం ఒక ఉపాధ్యాయురాలికి జరిగిన అవమానం కాదు, ఇది మన విద్యా వ్యవస్థకు, మన సంస్కృతికి జరిగిన అవమానం.

## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు అనూహ్య స్పందన



**హైదరాబాద్, ఏప్రిల్ 23:** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈరోజు ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 112 మంది ఉన్నారు.వీరిలో 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు వేసేందుకు భవన నిర్వహణ విభాగం గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా.. 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో ఓటు వేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 25న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగనుంది. గత 22 ఏళ్లుగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తోంది. అయితే 22ఏళ్ల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీలు పోటీ చేస్తున్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగారు.

ఎన్నిక నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మీటర్ల నుంచే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయం చుట్టూ బారికేడ్లను ఏర్పాట్లు చేశారు. దాదాపు 500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 22 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఎన్నికకు కోసం ఎన్నికల అధికారులు కూడా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఈరోజు జీహెచ్ఎంసీ కార్యాలయానికి సెలవు ప్రకటించారు. ఈనెల 25న ఉదయం 10 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభంకానుంది.

## తెలంగాణలో పూర్తి స్థాయిలో టీపీసీసీ ప్రక్షాళన



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో టీపీసీసీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని కార్యవర్గాల కూర్పు ఉంటుందని చెప్పారు. గాంధీభవన్‌లో ఇవాళ(బుధవారం) తెలంగాణ రాష్ట్ర పరిశీలకుల సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. పార్టీ ప్రక్షాళనకు ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ దిశానిర్దేశం చేశారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.పరిశీలకులకు మూడు దశల్లో టాస్క్ నిర్దేశించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు.

# కమలం నేతలు.. కొన్ని వివాదాలు



**అమరావతి:**రాష్ట్రంలో కమల నాథుల మధ్య వివాదాలు రచ్చ రేపుతున్నాయి. పార్టీలో సుదీర్ఘకాలంగా ఉన్న వారితో కొత్తగా వచ్చిన నాయకులు కలివిడి లేకుండా ముందుకు సాగుతున్నతీరు.. పార్టీలో ఐక్యత బదులు.. వివా దాలకు కేంద్రంగా మారుతోంది. ముందు నుంచి కూడా.. పార్టీని నడిపించిన వారిలో ఆర్ ఎస్ ఎస్ భావ జాలం ఉన్న వారు ఎక్కువగా ఉన్నారు. గతంలో రాజకీయాలను.. వారే శాసించారు. అంతేకాదు.. వారు చెప్పినట్టే.. బీజేపీ కూడా నడిచేది.అయితే.. కాలం మారింది. ప్రజల నాడినిపట్టుకునే క్రమంలో ఇతర నాయకులను, ఇతర పార్టీలకు చెంది న వారికి కూడా కమల నాథులు రెడ్ కార్పెట్ పరిచారు. ఈ క్రమంలోనే వారికి ఎంపీ సీట్లు, ఎమ్మెల్యే స్థానా లు కూడా ఇచ్చారు. ఇచ్చినప్పుడు కూడా.. కొందరు ఆర్ ఎస్ ఎస్ భావజాలం ఉన్న నాయకులు వ్యతిరే కించారు. కానీ, పార్టీ జోక్యంతో కొంత సర్దుకున్నారు. అయితే.. ఎంపీలుగా గెలిచిన వారు.. ఎమ్మెల్యేలుగా గెలిచిన వారితో ఇతర నాయకులకు సర్దుబాటు రాజకీయాలు సాగడం లేదు.

## శ్రీనగర్ విమానాశ్రయానికి పోటెత్తిన పర్యాటకులు



**జమ్మూ కాశ్మీర్ :**జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో మంగళవారం పర్యాటకులపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడి, లోయలో భయాందోళనలను సృష్టిం చింది. పర్యాటకులు ప్రాణభయంతో వణికిపో తున్నారు. దీంతో వీలైనంత త్వరగా కాశ్మీర్ ను విడిచి వెళ్ళేందుకు ప్రయత్నిస్తున్నారు. ఊహించని ఈ ఉగ్రదాడితో భయపడిపోయిన వేలాది మంది తమ స్వస్థలాలకు తిరుగు ప్రయాణమయ్యారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. కేవలం ఆరు గంటల వ్యవధిలోనే 3,300 మంది పర్యాటకులు శ్రీనగర్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరారు.కేంద్ర మంత్రి తన అధికారిక సోషల్ మీడియా ఖాతా ద్వారా ఈ విషయాన్ని వెల్లడిస్తూ.. “పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి పర్యాటకుల సురక్షితమైన ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. ఎయిర్ పోర్టులో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాం. ప్రయాణికులకు ఆహారం, నీరు అందించాం. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీనగర్ ఎయిర్ బయలుదేరాయి.

# నాడు నేడు పురుషులపైనే ఉగ్రదాడి వెనుక




**జమ్ముకశ్మీర్ :**అనునిత్యం భారత్ నాశనం కోరుకోవడమే పాక్ ఉద్దేశ్యం అనే సంగతి తెలిసిందే! కోరిక కశ్మీర్ అని పైకి చెబుతున్నా.. ఆ విషయంలో భారత్ ను అంతర్జాతీయ సమాజం ముందు దోషిగా నిలబెట్టాలనో.. లేక, కశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ సమాజం ముందు ప్రపంచ సమస్యగా చెప్పాలనో తెలియదు కానీ.. విదేశీ అతిథులు భారత్ లో పర్యటిస్తున్నప్పుడే ఉగ్రదాడులు జరుగు తుంటాయి.అవును... ఓ పక్క భారత ప్రధాని నరేంద్ర మోడీ సౌదీ అరేబియా పర్యటనలో ఉన్నారు.. మరోపక్క అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ లో పర్యటన కొనసాగిస్తున్నారు. ఈ సమయంలోనే జమ్ముకశ్మీర్ లోని పహల్గాం దాడి చోటు చేసుకోవడం గమనార్హం. దీంతో... జమ్మూకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయడానికి ఇలాంటివే సువర్ణావాకాశాలని పాక్ భావిస్తోందని అంటున్నారు!అనంత్ నాగ్ జిల్లాలో ఛత్తిసింగ్ పొరలో 2000 మార్చి 20న ఉగ్రవాదులు రెచ్చిపోయారు. సిక్కువర్గంలోని వారిని లక్ష్యంగా చేసుకుని విరుచుకుపడ్డారు. ఈ ఉగ్రదాడిలో 36 మంది ప్రాణాలను పొట్టనపెట్టుకున్నారు. అయితే.. సరిగ్గా ఆ సమయంలోనే అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ న్యూఢిల్లీలో ఉన్నారు.నాడు జమ్మూకశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయం చేయా లనే లక్ష్యంతోనే అమెరికా అధ్యక్షుడు భారత్ లో పర్యటిస్తోన్న సమయంలో పాక్ ఈ దాడికి పాల్పడినట్లు భావించారు.ఇక తాజాగా ఏప్రిల్ 22 మంగళవారం పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి కూడా అమెరికా అతిథులు భారత్ లో పర్యటిస్తున్న సమయంలోనే జరగడం గమనార్హం. ప్రస్తుతం అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ సతీసమేతంగా భారత్ లో పర్యటి స్తున్నారు. సరిగ్గా ఈ సమయంలో ఉగ్రవాదులు పర్యట కులపై రెచ్చిపోయారు. 28 మంది పురుషులను పొట్టన పెట్టు కున్నారు! అయితే... ఈ రెండు సందర్భాల్లోనూ ఉగ్రమూ కలు పురుషులనే లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం గమ నార్హం. నాడు బిల్ క్లింటన్ పర్యటన సందర్భంగా...

ఛత్తీస్ పొర గ్రామం లోకి వచ్చిన ఉగ్రమూకలు.. సైనిక సిబ్బంది తనిఖీల నిమిత్తం పురు షులు బయటకు రావాలని ఆదేశించారు. ఆ తర్వా త వారం దరినీ కాల్చి చంపారు.ఇక తాజా ఘటనలోనూ మహి ళలను, చిన్న పిల్లలను వదిలేసి కేవలం పురుషులపైనే ఉగ్రమూ కలు దాడి చేశాయి.

# బయలుదేరిన పాక్ విమానాలు బోర్డర్ నుంచి కీలక పోస్టులు



**జమ్ముకశ్మీర్ :**జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటన ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ స్పందించింది. ఈ ఘటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని పాతపాటే పాడింది! మరోపక్క ఆ దేశ మిలటరీ అప్రమత్తమవ్వడంతో సరిహద్దుల్లో కీలక పరిణామలు చోటు చేసుకుంటు న్నాయి!అవును... జమ్ముకశ్మీర్ లోని పహల్గాం లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని చెప్పిన పాక్.. ఆ దాడి అనంతరం తమ మిలటరీని అప్రమత్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటన తర్వాత పాక్ యుద్ధ విమానాలు కరాచీ నుంచి ఉత్తరాన ఉన్న వైమానిక స్థావరాలకు బయల్దేరినట్లు వార్తలొస్తున్నాయి.ఈ మేరకు ఎక్స్ లో విమానాల ట్రాకింగ్ స్క్రీన్ షాట్లు షేర్ అవుతున్నాయి. వీటి ప్రకారం.. పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ విమానాలు.. కరాచీలోని సౌత్ ఎయిర్ కమాండ్ నుంచి నార్త్ వైపుగా లాహోర్, రావల్పిండి సమీపంలోని స్థావరాల వైపుగా బయలుదేరు తున్నాయి. వాస్తవానికి ఇండియన్ బోర్డర్ సమీపంలో పాక్ కు అత్యంత కీలకమైన నూర్ ఖాన్ బేస్ ఉంది.ఈ సమయంలో రెండు విమానాలు అటు వైపు బయలుదేరినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా... ఒక రవాణా విమానంతో పాటు నిఘా కార్యకలాపాలు, వీఐపీలను తరలించేందుకు వాడే మరో విమానం ఆ పోస్టుల్లో కనిపిస్తున్నాయి!గతానుభవాలతో అప్రమత్తం!:వాస్తవానికి ఇటీవల కాలంలో ఉగ్రదాడులు అనగానే పుల్వామా ఘట్న గుర్తుకురాకమానదనే సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... 2019లో జరిగిన ఈ ఉగ్రదాడిలో ఏకంగా 40 మంది సైనికులు అమరులయ్యారు. అయితే.. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. బాల్ కోట్ లోని జైషే మహ్మద్ గ్రూప్ ట్రైనింగ్ సెంటర్స్ పై వైమానిక దాడులు నిర్వ హించింది.దీంతో.. ఉగ్రమూకలకు అది తేరుకోలేని దెబ్బగా చెబుతారు! ఇలాంటి గతానుభవాలను దృష్టిలో ఉంచుకున్న పాక్ తాజా ఉగ్రదాడి ఘటన అనంతరం అప్రమత్తమైనట్లు తెలు స్తోంది. ఇందులో భాగంగానే బోర్డర్ వైపు కదులుతున్నట్లు తెలు స్తోంది. అయితే.. ఈ పరిణామాలపై ధృవీకరణ లేదు!

# సోషల్ మీడియా రోడ్లపై కొట్లాట బెజవాడ బ్రదర్స్ యుద్ధం



**బెజవాడ:**బెజవాడ బ్రదర్స్ మధ్య రాజకీయ యుద్ధం పరాకాష్టకు చేరుకుంటోంది. సోషల్ మీడియా వేదికగా ఒకరిపై ఒకరు నిప్పులు చెరుగుతున్నారు. పేరు పెట్టకుండానే విమర్శలు గుప్పించుకుంటున్నారు. అన్నదమ్ములు బంధానికి ఏ మాత్రం విలువనివ్వకుండా ఇద్దరూ రాజకీయ ఆధిపత్యం కోసం విమర్శల కత్తులు దూసుకుంటుండటంతో వారి మధ్య పోరు రక్తికట్టిస్తోంది. నీ కార్యాలయానికి చార్లెస్ శోభరాజ్ పేరు పెట్టాలంటూ ఒకరు.. సోషల్ మీడియా రోడ్లపై సైకో తిరుగుతోందంటూ మరొకరు దెప్పి పొడుచుకుంటుండటం చర్చనీయాంశమవుతోంది.

గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరిన విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని రెండు రోజులుగా సోషల్ మీడియాలో తన సోదరుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై యుద్ధాన్ని ప్రకటించారు. గత ఎన్నికల్లో ఇద్దరూ ప్రత్యర్థులుగా తలపడిన విషయం తెలిసిందే. తమ్ముడు చేతిలో ఘోరంగా ఓడిపోయిన నాని ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పొలిటికల్ రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే ఇటీవల కాలంలో మళ్లీ రీ ఎంట్రీకి ఆయన ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అంతేకాకుండా తనకు అన్నిరకాలుగా కంఫర్టుగా ఉండే టీడీపీతో టచ్ లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. అయితే కేశినేని నాని విషయంలో ఎంపీ కేశినేని చిన్ని డెసిషన్ ఫైనల్ అన్నట్లు పార్టీ పెద్దలు తేల్చిచెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తన అన్న రావడానికి తనకు ఏ మాత్రం అభ్యంతరం లేదని, అయితే గతంలో చంద్రబాబు, లోకేశ్ పై తీవ్ర విమర్శలు చేసిన నాని చేరికకు కూటమి పార్టీలు అన్నీ ఒకే చెప్పాలని ఎంపీ చిన్ని పుల్లలు వేస్తున్నారని అంటున్నారు. దీంతో తన రాజకీయ పునరాగమనానికి అడ్డుపడుతున్న ఎంపీ చిన్నిపై మాజీ ఎంపీ నాని రెండు రోజులుగా ఫేస్ బుక్ పోస్టింగులతో యుద్ధం ప్రకటించారు.రెండు రోజుల క్రితం ఎంపీ చిన్ని సన్నిహితుల కోసం విశాఖలో 60 ఎకరాల భూమిని కట్టబెట్టడాన్న ప్రశ్నించిన మాజీ ఎంపీ నాని.. బుధవారం మరో పోస్టు పెట్టారు. విజయవాడలో ఎంపీ కార్యాలయానికి ఎన్టీఆర్ పేరు పెట్టడాన్ని ఆక్షేపిస్తూ తన ఫేస్ బుక్ పేజీలో ఓ పోస్టు పెట్టారు మాజీ ఎంపీ కేశినేని నాని. ఇది విజయవాడ ప్రజలు చరిత్రలో లేని విధంగా భారీ మెజారిటీతో తనను గెలిపించుకున్నారు అని గర్వంగా చెప్పుకునే ప్రజాప్రతినిధిగారి కార్యాలయం పేరు .కానీ, ఇక్కడ కూర్చుని ఆయన చేసేది ఇసుక వ్యాపారం, ఫ్లై ఆష్ తోలకం, గ్రావెల్ అమ్మకం, భూ దందాలు, బ్రోకరేజీలు, పేకాట గృహాలు, రేషన్ బియ్యం మాఫియా దగ్గర వసూళ్లు వగైరా వగైరా.. అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు మాజీ ఎంపీ నాని.. “ఎన్టీఆర్ అంటే తెలుగు ప్రజల ఆరాధ్య దైవం. నీతికి నిజాయతీకి మారుపేరు ప్రజా సేవ అంటే చాలా పవిత్ర కార్యక్రమం అని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడు. కాబట్టి నీ కార్యాలయానికి ఎన్టీ ఆర్ పేరు మార్చి చార్లెస్ శోభరాజ్ భవన్” అంటూ పేరు మార్చు కోవాలని సలహా ఇచ్చారు. ఇది భారీ మెజార్టీతో గెలిపించిన విజయవాడ ప్రజల కోరిక అంటూ ముగించారు.ఇక తన సోదరుడు మాజీ ఎంపీ నాని ఫేస్ బుక్ పోస్టులో తనను టార్గెట్ చేయడంతో ఎంపీ నాని కూడా విమర్శల కత్తి దూశారు. “ఎన్టీఆర్ జిల్లా ప్రజలకు ముఖ్య గమనిక.సోషల్ మీడియా రోడ్ల మీద మతి భ్రమించి తిరుగుతున్న సైకో.చిప్పు దొబ్బి సోషల్ వా ల్స్ పై కసి,పగ, ద్వేషంతో రగిలిపోతూ చేశారు.

# ముగ్గురు ఉగ్రవాదుల చిత్రాలు విడుదల



**జమ్ముకశ్మీర్:**జమ్ముకశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడి ఒక్కసారిగా తీవ్ర విషాదం నెలకొల్పిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో మృతుల సంఖ్య పెరుగుతోందని అంటున్నారు! మరోపక్క పదుల సంఖ్యలో క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సమయంలో ఈ దారుణ మారణకాండకు పాల్పడిన ముగ్గురు ముష్కరుల ఊహాచిత్రాలు విడుదలయ్యాయి.అవును... పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు ముష్కరుల ఊహాచిత్రాలను ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీస్ విడుదల చేశాయి. వీరిని ఆసిఫ్ ఫౌజీ, సులేమాన్ షా, అబు తాలాగా గుర్తించారు. వీరికి... మూసా, యూనిస్, ఆసిఫ్ అనే కోడ్ నేమ్ లు ఉన్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే ప్రకటించినట్లుగానే వీరంతా “ది రెసిస్టెన్సీ ఫ్రంట్” (టీ.ఆర్.ఎఫ్.) లో సభ్యులే!మరోపక్క వీరిలో కనీసం ఇద్దరు విదేశీయులని భావిస్తున్నట్లు ఏజెన్సీలు చెబుతున్నాయి! ఈ విషాదాన్ని తట్టుకోవడానికి దేశం కష్టపడుతోన్న తరుణంలో.. ఉగ్రవాదులను పట్టుకోవడంతో పాటు ఈ దాడి వెనుక ఉన్న అజ్ఞాత శక్తులను, క్రూరమైన ప్రణాళికలను వెలికితీసేందుకు భద్రతా సంస్థలు ఇప్పటికే పని మొదలుపెట్టాయి! స్థానిక అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి!బైసరోన్ లోయనే ఎందుకు..?మంగళవారం సాయంత్రం 3 గంటల సమయంలో ప్రయాణికులు సందడిగా ఉన్న సమయంలో ఉగ్రదాడి మొదలైంది. ఆ సమయంలో ముష్కరులు తొలుత బాధితులు అందరినీ ఒకచోటుకు చేర్చి వారి గుర్తింపులను చెక్ చేశారని అంటున్నారు. ఇక దాడి సమయంలో ముష్కరులు హెల్మెట్లను ధరించి.. బాడీ కెమెరాలతో దాడిని చిత్రీకరించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని తెలుస్తోంది.ఆ సంగతి అలా ఉంటే... ఉగ్రవాదులు బైసరన్ లోయనే ఎందుకు ఎంచుకున్నారనే విషయం తెరపైకి వచ్చింది. అయితే... ఈ ఎంపిక వెనుక వ్యూహాత్మక ఎత్తుగడే ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా.. ఈ ప్రాంతంలో ఎక్కువ భద్రతా ఏర్పాట్లు ఉండవనే కారణంతోనే వారు ఈ ప్రాంతాన్ని దాడికి ఎన్నుకున్నట్లు చెబుతున్నారు.ఇదే సమయంలో పహల్గాం నుంచి ఇక్కడకు 6.5 కి.మీ. దూరం ఉండగా.. అక్కడకు కాలినడకన, లేదా.. గుర్రాలపైనే సాధ్యమవుతుందని.. దాడి గురించి తెలిసినప్పటికీ భద్రతా బలగాలు ఇక్కడకు రావడానికి సమయం పడుతుందని భావించారని అంటున్నారు. పైగా ఈ లోయ చుట్టూ అటవీ ప్రాంతం ఉండటంతో తప్పించుకోవడం తేలిక అని వారు ప్లాన్ చేశారని అంటున్నారు.

## యూపీఎస్సీ సివిల్స్ లో 11వ ర్యాంకు సాధించిన సాయి శివాని విజయ రహస్యం



**వరంగల్:**క్రమశిక్షణ, పట్టుదల, ప్రణాళిక ఇవి ఉంటే ఎటువంటి పనినైనా ఈజీగా చేయవచ్చు, ఎంతటి గొప్ప విజయాలను అయినా ఈజీగా సాధించవచ్చు. సామాన్య కుటుంబంలో పుట్టి గొప్ప గొప్ప విజయాలను సాధించిన స్ఫూర్తి ప్రదాతలు ఉన్నారు. ఇక ఆ కోవకు చెందిన యువతి వరంగల్ జిల్లాకు చెందిన ఇట్టబోయిన సాయి శివాని. సివిల్స్ లో 11వర్యాంకు సాధించి విజయం సాధించిన సాయి శివాని ప్రయాణంపై వన్ ఇండియా ప్రత్యేక కథనం.ఆల్ ఇండియా 11వ ర్యాంకు సాధించిన సాయి శివానిఇట్టబోయిన సాయి శివాని, చిన్ననాటి నుండి కలెక్టర్ కావాలన్న కోరికతో, ఆ కోరికను నెరవేర్చుకోవడం కోసం అవిశ్రాంతంగా శ్రమ చేసి ఫైనల్ గా అనుకున్నది సాధించింది. సివిల్స్ ఫలితాలలో వరంగల్ కు చెందిన ఇట్టబోయిన సాయి శివాని ఆల్ ఇండియా 11వ ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభను చాటింది. తెలుగు రాష్ట్రాల టాపర్ గా నిలిచింది. ఎలాంటి కోచింగ్ లేకుండా, ఇంట్లోనే తనకు తాను ప్లాన్ చేసుకుని ప్రణాళికబద్ధంగా చదివింది.సివిల్స్ లో ర్యాంక్ సాధించాలని ఐదేళ్లు తపన పడిన సాయి శివాని, తాను అనుకున్నది సాధించింది. వరంగల్ నగరంలోని శివనగర్ వాసవి కాలనీలో నివాసముండే సాయి శివాని కుటుంబం ఒక మధ్యతరగతి కుటుంబం. తండ్రి ఇట్టబోయిన రాజు మెడికల్ రిప్రజెంటేటివ్, తల్లి రజిత గృహిణి. సాయి శివానికి చెల్లెలు సూర్య సఖి, తమ్ముడు సాయి శివ ఆదిత్య ఉన్నారు. సాయి శివాని చిన్ననాటి నుండి చదువులో ఎప్పుడు ముందుండేది.పట్టు వదలకుండా సివిల్స్ కు ప్రిపేర్చిన్నప్పటి నుంచి కలెక్టర్ కావాలన్న కోరిక ఆమె మనసులో బీజంగా ఉండేది. అది కాస్త బీటెక్ పూర్తి చేసిన తర్వాత సివిల్స్ ప్రిపరేషన్ వైపు ఆమెను నడిపించింది. సివిల్స్ తొలి ప్రయత్నం ఆమెను నిరాశకు గురిచేసింది. ప్రిలిమ్స్ లోని ఫలితం ఆశించిన విధంగా రాకపోవడంతో సాయి శివానితో పాటు ఆమె కుటుంబ సభ్యులు కూడా నిరాశపడ్డారు. అయినప్పటికీ మళ్లీ పట్టు వదలకుండా సాయి శివాని సివిల్స్ కు ప్రిపేర్ అయింది.ఇంటి వద్దనే చదువుకుంటూ ఆన్లైన్లో తనకు అవసరమైన అంశాలను తెలుసుకుంటూ ఒక పద్ధతి ప్రకారం ప్రిపేర్ అయింది. మొత్తం మూడు సంవత్సరాల కాలంలో సివిల్స్ లో జాతీయ స్థాయిలో 11వ ర్యాంకు సాధించి అందరితో శభాష్ అనిపించుకుంది. బయట ప్రపంచానికి దూరంగా, సరదాలను, సంతోషాలను పక్కనపెట్టి, సోషల్ మీడియా ప్రసక్తే లేకుండా తదేకదీక్షతో ఒక గదికే పరిమితమై సాయి శివాని చదువుకుంది.గది గోడల నిండా స్ఫూర్తినిచ్చే రాతలుపదో తరగతి పిల్లవాడు సైతం మొబైల్ ఫోన్ మెయింటైన్ చేస్తున్న నేటిరోజుల్లో ఇప్పటివరకు మొబైల్ ఫోన్ కూడా లేకుండా సాయి శివాని తన చదువును సాగించింది. ఒకే గదిలో ఉంటూ తన ఆహారం, నిద్ర అన్నీ చదువుగానే మార్చుకుంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

## జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిరసన





**మేడ్చల్ మల్కాజ్గిరి:**మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేనందున చెట్టు కింద కూర్చుని ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.గ్రేటర్ హైదరాబాదులోని మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వద్ద మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చెట్టు కింద టేబుల్ కుర్చీ వేసుకొని ప్రజలు ఇచ్చే అర్జీలను ప్రజా సమస్యలను తెలుసుకుంటూ,సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు .ప్రజలు అనేక సమస్యలతో సతమత అవుతున్న తరుణంలో వారి అర్జీలను తెలుసుకుంటూ ఇందులో ముఖ్యంగా ప్రజా పాలనలో ప్రభుత్వం ఇచ్చిన హామీ గ్యాస్ సబ్సిడీ , 200 యూనిట్లలోపు కరెంటు బిల్లు సబ్సిడీ , నెరవేరకపోవడం,వికలాంగులకు సదరం సర్టిఫికెట్ అందించడంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్కీముల ద్వారా వికలాంగులు ఇబ్బందులు ఎదుర్కోవడం, అర్హులైన పేదలకు పెన్షన్లు అందకపోవడం, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు రావడంలేదని,ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడు వస్తాయని, రాజీవ్ యువ వికాస్ పథకాలు ఎప్పుడు అందుతాయని . ప్రజలు అడుగుతున్నారని ఈ విషయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్తే దాటవేత ధోరణిలో సమాధానాలు చెబుతున్నారని మరి ముఖ్యంగా కెసిఆర్ గారి ప్రభుత్వంలో దాదాపు అన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యే గారి క్యాంప్ ఆఫీస్ నిర్మించి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించేందుకు ఎమ్మెల్యే గారిని కలిసి విన్నవించుకునేందుకు ఏర్పాటు చేశారు కానీ మల్కాజిగిరి నియోజకవర్గంలో ఇంతవరకు క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తే జిహెచ్ఎంసి కమిషనర్ గారికి అక్కడి నుండి అడిషనల్ కమిషనర్ (ఎస్టేట్స్) జోనల్ కమిషనర్ నుండి డిప్యూటీ కమిషనర్ గారికి తెలియజేయాలని ఈ విధంగా తిప్పుతున్నారు తప్ప పనులు మాత్రం చేయడం లేదు.అదేవిధంగా ఎమ్మెల్యే గారికి ప్రభుత్వ వ్యక్తిగత సహాయకున్ని పిఏ కేటాయించాలని అసెంబ్లీ సెక్రటరీ, జి ఏ డి, అధికారులకు తెలియజేసిన స్పందన లేకపోవడం అందుకే మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు చెట్టు కింద కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్నాము . మల్కాజ్గిరి నియోజకవర్గం ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే ఆ సర్కిల్ కార్యాలయంలో అవసరమైతే కలెక్టర్ గారి కార్యాలయం సమీపంలో కూర్చొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్ , మురుగేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి ,జెఏసి వెంకన్న ,జీకే హనుమంతరావు, అమినుద్దీన్ , రాము యాదవ్, చిన్న యాదవ్, శివకుమార్ ,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్య ఉంటే తన దృష్టికి తీసుకరండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ జిల్లా** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి శాఖ పరమైన, వ్యక్తిగత సమస్య వుంటే తన దృష్టికి తీసుక రావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు.అర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు.ఆర్మడ్ రిజర్వ్తో పాటు హెూంగార్డ్స్ పాల్గొన్న ఈ సమావేశం లో పోలీస్ కమిషనర్ ముందుగా సిబ్బంది శాఖ పరమైన సమస్యలను అడిగి తెలుసు కోవడంతో పాటు, సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం తీసు కోవాల్సిన చర్యలు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పరిపాలన విభాగం అధికారులు అడిగి తెలుసుకోవడంతో పాటు



త్వరిత గతిన సమస్యలు పరిష్కరించాలని సీపీ అధికారులను అదేశించారు.అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది చాలా కీలకమని, మీరందరు కీలకమైన విధులు నిర్వహిస్తున్నారని, కావున వ్యక్తిగత శ్రద్దతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, మీరు నిర్వహించే విధులపై ఫిర్యాదులు రావద్దని, మీకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని మీకు ఏదైనా సమస్య వుంటే ముందుగా మీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుక వెళ్లాలని, వీలైనంత వరకు సదరు అధికారులు సమస్యలు పరిష్కరించ బడతాయని మీ సమస్యలు పరిష్కరించేందుకు సిబ్బందికి అందు బాటులో ఉంటానని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ సమావేశంలో డీసీపీ లు రవి, సురేష్ కుమార్, ఏ ఎస్పీ మనన్ భట్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, అనంతయ్య, సురేంద్రతో పాటు ఆర్ ఐ పాల్గొన్నారు.

# తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ వార్షిక దినోత్సవ"అభినందన్" వేడుకలు

**వరంగల్ జిల్లా :**హనుమకొండ జిల్లా తెలంగాణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ హసన్ పర్తి విద్యార్థుల ప్రయోజనం కోసం అభినందన్ అనే శీర్షికతో వార్షిక దినోత్సవాన్ని జరుపుకుంది. ఇది ఉత్సాహం, గొప్ప సంతోషంతో ఒత్తిడిని నిర్మూలించింది. ఈ కార్యక్రమం విద్యార్థుల స్వాభావిక ప్రతిభ, సృజనాత్మకత మరియు ఏడాది పొడవునా సాధించిన విజయాలను ప్రదర్శించిందని ప్రిన్సిపాల్ కె. అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా గత కొన్ని సంవత్సరాలుగా విద్యా నైపుణ్యం, క్రీడా విజయాలు మరియు పాఠ్యేతర కార్య కలాపాలలో రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు 100 కంటే ఎక్కువ అవార్డులను పంపిణీ చేశారనీ ప్రిన్సిపాల్ సగర్వంగా తెలిపారు.ఈ కార్యక్రమం ఏ టి పి వి. లీల స్వాగత ప్రసంగంతో మరియు ప్రిన్సిపాల్ కె. అశోక రెడ్డి విద్యా నైపుణ్యం గురించి సంక్షిప్త గమనికతో ప్రారంభమైంది, తరువాత నృత్యం, సంగీతంతో సహా వరుస ప్రదర్శనలు జరిగాయి. విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ నైపుణ్యాలను మరియు ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. ఈ




సందర్భంగా ముఖ్య అతిథి, కిట్స్ వరంగల్ లోని కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు జెవివి తెలంగాణ ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ డి. ప్రభాకరాచారి మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆత్మ గౌరవాన్ని సాధించడానికి వ్యక్తిత్వం, ఆత్మ విశ్వాసం మరియు వైఖరిని పెంపొందించు కోవాలని సూచించారు. బాలిక దేశానికి గర్వ కారణం కాబట్టి వారు పాఠశాల విద్య ప్రారంభం నుండి క్రమబద్ధంగా జీవితాన్ని గడపాలి. ఆరోగ్యం, జ్ఞానం మరియు నైపుణ్యం ప్రస్తుత డిజిటల్ విద్యా వ్యవస్థకు ముఖ్యమైన పారామితులు అని సగర్వంగా తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులు (రిటైర్డ్) యం ఈ ఓ రామకృష్ణ రాజు, అజయ్ (స్మైల్ ఫౌండేషన్), శ్రీపతి గౌడ్ (మాజీ ఎస్ యం సి) ప్రసంగించారు. యువ మనస్సులను పెంపొందించడంలో మరియు విద్యార్థులు రాణించేలా ప్రోత్సహించడంలో పాఠశాల చేస్తున్న కృషిని కొనియాడారు. అధ్యాపక మరియు బోధనేతర సోదరులు రాజకుమారి, కె.ఎన్.తులసి, డి.విజయలక్ష్మి, డి.సుచరిత, పి.సుధారాణి, జి.అరుణ కుమారి, ఎం.శ్వేత, ఎం.శ్రీలత, వి.ప్రసూన, కె.ఎన్.వి.రాజగోపాల్, చాంద్ సుల్తానా, డి. జయ సీతారామ్, డి. జయ సీతారామ్, ముబీనా, ఎన్. వినయ్ అవార్డు గ్రహీతలను మరియు పాల్గొన్న విద్యార్థులను హృదయ పూర్వకంగా అభినందించారు.పాల్గొన్న వారందరికీ, నిర్వాహకులకు మరియు అతిథులకు కృతజ్ఞతలు తెలుపుతూ, వార్షిక దినోత్సవ వేడుక కృతజ్ఞతా ప్రసంగంతో ముగిసింది. ఈ కార్యక్రమం గొప్ప విజయాన్ని సాధించింది. ఇది పాఠశాల సమగ్ర విద్య పట్ల నిబద్ధతను ప్రతిబింబించింది.

# ప్రభుత్వం చేపట్టిన రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా స్లాట్ బుకింగ్ విధానం రద్దు చేయాలి




## చేర్యాల డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్

**జనగామ నియోజకవర్గం:** చేర్యాల పట్టణ కేంద్రంలో ఈరోజు డాక్యుమెంట్ రైటర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు వంటావార్పు కార్యక్రమం మరియు అర్ధ నగ్న ప్రదర్శన చేశారు ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ కి వినతి పత్రం అందజేశారు, డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్కి మద్దతుగా చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య పంతులు మద్దతు తెలిపారు,తదనంతరం మీడియా సమావేశం నిర్వహించారు, మీడియా సమావేశంలో డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంకెన అంజిరెడ్డి , ఉపాధ్యక్షులు తాడెం వెంకటస్వామి, కార్యదర్శి నవీన్, లు మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని లేకుంటే ప్రజలు, ప్రభుత్వం, తీవ్రంగా నష్టపోతారని దీనివలన ఒకరోజులో అయిపోయే రిజిస్ట్రేషన్ రెండు మూడు రోజులు పడుతుందని రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ఒకరోజు ముందుగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని దీనివలన ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడతారని అన్నారు ఈ సిస్టం వలన ప్రభుత్వ ఖజానా కు నష్టం వాటిల్లుతుందని దీనిని ప్రభుత్వం రద్దుచేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు, ప్రభుత్వం చెప్పిన విధంగా 15 నిమిషాల్లో రిజిస్ట్రేషన్లు కావని స్లాట్ బుకింగ్ విధానం వల్ల రెండు మూడు రోజులు టైం పడుతుందని అన్నారు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా స్లాట్ బుకింగ్ విధానం వలన ఒకవేళ సర్వర్లు మొరాయిస్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అంతరాయం



ఏర్పడుతుందని దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు అందుకే స్లాట్ విధానం రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు దీనివలన ఎక్కువ మొత్తంలో రిజిస్ట్రేషన్లు అవుతాయని ప్రభుత్వ ఖజానాకు ఆదాయం పెరుగుతుందని అన్నారు ప్రభుత్వం మా డాక్యుమెంట్ రైటర్ల పొట్ట కొట్టే కార్యక్రమం చేస్తుందని ఈ విధానాన్ని రద్దు చేయకుంటే రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్ ఆఫీసుల ముందు భారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు నిరాహార దీక్షలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఇంకా ఈ కార్యక్రమంలో అంబాల శ్రీనివాస్, తాడెం కృష్ణమూర్తి, తాడెం శ్రీనివాస్, పచ్చిమడ్ల శ్రీధర్,తుమ్మ కృష్ణ,గుర్రం కిరణ్,పాల్గొన్నారు

# పహల్గం ఉగ్ర దాడిపై మాజీ ఎమ్మెల్యే ఖండన



. **శ్రీ కాళహస్తి నియోజకవర్గం:**జమ్ము కాశ్మీర్లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని అన్నారు.పర్యాటకులను లక్ష్యం గా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా అభి వర్ణించారు.రాజకీయాలకు అతీతంగా,ఈ దాడు లకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడ వలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు. బాధితులకు తగిన న్యాయం జరిగే విదంగా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు మాజీ శాసనసభ్యులు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# 3 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి

**మేడ్చల్ కాప్రా:**తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుం డా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.బుధవారం స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి గారితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. 3 కోట్ల రూపాయల నిధులతో శ్రీనివాస్ నగర్ భవాని నగర్ మరియు మార్కండేయ నగర్ మరియు కమల నగర్ లో రోడ్డు బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి కుమార స్వామి లక్ష్మి నారాయణ పటేల్ ,మనేమ్మ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇది పెండ్లి ఆహ్వాన పత్రిక కాదు మన ఇంటి పార్టీ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆహ్వాన పత్రిక

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి



**మేడ్చల్ కాప్రా:**డిఆర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జమ్మిగడ్డ లో ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ, 25 ఏళ్ల గులాబీ పండుగ మన ఇంటి పార్టీ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఆహ్వాన పత్రిక పంచిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కావాలని ఇంటిటికి తిరుగుతూ బొట్టు పెడుతూ, ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తప్పకుండ రావాలని ఇంటిటికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 27 న 25 ఏళ్ల గులాబీ పండుగకు ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చెయ్యాలని, తెలంగాణ ప్రజల కోసం పాటుపడేది బిఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్ వస్తేనే మళ్ళీ తెలంగాణ బాగుపడ్తుంది అని కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాలు అందుతాయని, కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, మళ్ళి తెలంగాణలో కేసీఆర్ పాలనే రావాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు,ప్రతి ఇంటికి తిరుగుతూ బొట్టు పెడుతూ ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ జెండా అవనతం



. **శ్రీకాళహస్తి నియోజకవర్గం:**పెహల్గాం ఉగ్రదాడి మృతులకు నివాళులు అర్పించిన శ్రీకాళహస్తి జనసేన ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా పార్టీ నేతలు.జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజులపాటు సంతాప దినాలు పాటిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం ఈరోజు ఉదయం శ్రీకాళహస్తి పట్టణం లోని నియోజకవర్గ జనసేన కేంద్ర కార్యాలయంలో ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా జనసేన పతాకాన్ని అవనతం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కావలి శివకుమార్, పేట చంద్ర శేఖర్, తోట గణేష్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, నితీష్, రాజ్య లక్ష్మి, జ్యోతీ రామ్, సురేష్, డుమ్ము రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# చలి ఉత్సవాలు పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా
## కాంగ్రెస్ నాయకుడు పాచి పెంట చిన్న స్వామి



**అరకులోయ:** ఈఏడాది జనవరి నెల చివరిలో ఆంధ్రా ఊటీ అరకులోయలో నిర్వహించిన చలి ఉత్సవాల వలన కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా అయిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిన్నస్వామి అన్నారు.అరకులోయ పట్టణ కేంద్రంలోని బి కాలనీ,సి కాలనీ ప్రాంతాలలో బుధవారం కాంగ్రెస్ బృందంతో పర్యటించిన ఆయన విలేఖరులతో మాట్లాడారు. అల్లూరి జిల్లా కలెక్టర్, జిల్లా ఐఏఎస్ అధికారులు ఈఏడాది జనవరి 28 నుండి ఫిబ్రవరి 2 వరకు నిర్వహించిన కోట్లాది రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆయన ఆరోపించారు. అరకులోయ చలి ఉత్సవాలు ఎవరి ఆనందం కోసం జరిపేరని, దీనివలన గిరిజనులకు చేకూరిన ప్రయోజనం ఏమిటని ఆయన ప్రశ్నించారు.చలి ఉత్సవాలకు వ్యయం చేసే కోట్లాది రూపాయలు నిధులు అరకులోయ పట్టణంలో త్రాగునీటి సమస్యకు,డ్రైనేజీల పరిశుభ్రతకు,ఇతర అభివృద్ధికి ఖర్చు చేసి ఉంటే పట్టణ ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరేదని ఆయన అన్నారు.అరకులోయ పట్టణంలోని బి కాలనీ,సి. కాలనీ,సరభగూడ,కంటబౌన్సూడ,నిస్సానిగూడ ప్రాంతాలలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. పలు ప్రాంతాల్లో సి సి రోడ్లు లేవని, కాలువల నిర్మాణం శూన్యమని, పట్టణ మంతా దుర్గంధమేనని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ఐ టి డి ఎ అధికారులు స్పందించి తక్షణమే పై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు కూడా సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు కన్నోరి ప్రవీణ్, కిల్లో రాజు, బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం స్ఫూర్తిదాయకం....

### అనారోగ్యంతో బాధపడు తున్న బాధిత కుటుంబానికి రూ 10 వేలు సహకారం అందించిన ఎమ్మెల్యే అంజిబాబు....



**భీమవరం:**ఆపదలో ఉన్నవారికి తోటి వారికి సహాయం చేయడం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం తోలేరు గ్రామానికి చెందిన జన సైనికులు గన్నాబత్తుల అమ్మిరాజు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై స్పందించిన భీమవరం జాతీయ కాపు సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు యర్రంశెట్టి శివకృష్ణ గారి ఆధ్వర్యంలో రూ 10 వేలు సహకారాన్ని ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ అమ్మిరాజు కుటుంబానికి అండగా ఉంటా మని అన్నారు. కార్యక్రమంలో జద్దు శ్రీనివాసరావు, కొప్పినిడి భాస్కరరావు, పాపోలు ఆంజనేయులు, యర్రంశెట్టి శ్రీనివాస్ రావు, పిసిని సంతోష్ కుమార్, సర్పంచ్ యర్రంశెట్టి నాగసాయి, తిరుమల బలరామకృష్ణ, జీవిఐటి అప్పారావు, పిసిని రమణమ్మ, యర్రంశెట్టి బ్రహ్మాజీ, కొట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం కొనుగోలులో ప్రభుత్వంతో మిల్లర్లు భాగస్వామ్యం కావాలి






**ఏలూరు:-**రైతాంగం కోసం పెద్దమనస్సుతో మన స్ఫూర్తిగా రైస్ మిల్లర్లు పనిచేయాలి కనీస మద్దతు ధరకు కట్టుబ డి వుండాలి.. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకూడదు. వివిధ జిల్లాల రైస్ మిల్లర్ల సమావేశంలో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్..రబీ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రైస్ మిల్లర్లు మానవతా ధృక్పధంతో వ్యవహరిం చాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.మంగళవారం ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో రాష్ట్రంలోని పలు జిల్లాల రైస్ మిల్లర్ల ప్రతినిధులు, ఎగుమతి దారులతో రబీ ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఉత్పత్తులకు గిట్టుబాటు ధరకు మించి రావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి విషయంలో రైతులకు మంచిచేసేందుకు నిజాయితీగా పనిచేస్తు న్నామన్నారు .ఈ సమయంలో రబీ ధాన్యం కొనుగోలులో బాధ్యతగా పని చేస్తున్న ప్రభుత్వంతో రైస్ మిల్లర్లు కూడా భాగస్వా ములు కావా లని స్పష్టం చేశారు.అంతిమంగా రైతాంగం కోసం పెద్దమన స్సుతో మనస్ఫూర్తిగా రైస్ మిల్లర్లు పనిచేయాలని కోరారు. ఈ విషయంలో ఎటువంటి సహకారం అవసరమైనా అందిస్తామ న్నారు క్షేత్రస్థాయి, జిల్లాలో ఉన్న ఇబ్బందులను తెలుసుకొని రైతులకు మేలు జరిగేలా చురుకుగా కనీస మద్దతు ధరకు ధాన్యం సేకరించాలని కోరారు. రానున్న వాతావరణ పరిస్థితు లు దృష్టిలో ఉంచుకొని రైతులనుంచి ధాన్యం కొనుగోలు ను ముమ్మరం చేయాలన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలోను చేయ నివిధంగా ఆంధ్రప్రదేశ్ లో ధాన్యం కొనుగోలు చేశా మన్నారు. అదే విధంగా రబీ ధాన్యం కొనుగోలు విషయంలో కూడా ప్రణాళి క బద్ధంగా వెళ్లాలన్నారు. గోనె సంచుల విషయం లో ఏమైనా ఇబ్బందులు ఉంటే చర్యలు తీసుకుంటామని, అవ సరమైతే ప్రత్యమ్నాయచర్యలు తీసుకుంటామన్నారు.ధాన్యం కొనుగోలు టార్గెట్ విషయంలో ఎటువంటి అపోహలకు తావివ్వరాదన్నారు. ధాన్యం కొనుగోలులో కనీస మద్దతు ధరకు కట్టుబడి వుండాలని,ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ డా. మనజీర్ జీలానీ సమూన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ గౌర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, పౌర సరఫరాల సంస్థ డిఎం శివరామమూర్తి, డిఎస్ఓ వై. ప్రతాప్ రెడ్డి, వివిధ జిల్లాలకు చెందిన రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.


# గిరిజన ప్రాంతాలలో పర్యావరణ అనుకూలమైన పరిశ్రమలు ఏర్పాటుచేస్తాం



**బుట్టాయిగూడెం:-**పరిశ్రమల ఏర్పాటుద్వారా గిరిజన ప్రాంతాలు అభివృద్ధితోపాటు గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ పులిరాముడుగూడెంలో ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించిన మంత్రి

గిరిజన ప్రాంతాలలో పర్యావరణ అనుకూలమైన పరిశ్రమలు ఏర్పాటుచేసి గిరిజనుల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. బుట్టాయిగూడెం మండలం పులిరాముడుగూడెంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ గిరిజనుల ఆర్థికభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గిరిజన ప్రాంతాలను సాధారణ ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. అందమైన అటవీ ప్రాంతంలో ఎన్నో సహజ వనరులుంటాయని, వాటిని ఉపయోగించే గిరిజన ప్రాంతంలో పర్యావరణానికి ఎటువంటి హాని కలగని రీతిలో పరిశ్రమలు ఏర్పాటుచేసి, అందు లో గిరిజనులను భాగస్వాములను చేసి వారి ఆర్థికాభి వృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుతో ఆయా ప్రాంతాలకు అభివృద్ధి చెందడంతోపాటు గిరిజన యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కలుగుతా యన్నారు. పోలవరం నియోజకవర్గంలో ఏడాదిలోగా రోడ్లు, డ్రైనేజ్, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామ న్నారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి కూటమిప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేస్తున్నాయని, వాటితో పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతు న్నామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 27 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో 20 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజిలు నిర్మాణం చేస్తామన్నారు. పోలవరం నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ మహిళకు ఉచిత గ్యాస్ సిలండర్లు అందిస్తామని, గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కపిస్తున్నామ న్నారు.ఈ సందర్భంగా పులిరాముడుగూడెంలో త్రాగునీటి సమస్యను తెలియజేయగా గురువారం నుండి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని ఐటిడిఏ పి ఓ ను మంత్రి ఆదేశించారు. గ్రామాన్ని బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా, మే,1వ తేదీ నుండి బస్సు సర్వీస్ ను ప్రారంభిస్తామని, ప్రజలందరూ బస్సు సర్వీస్ ను వినియోగించుకోవాలన్నారు. రోడ్ల సమస్య ను మంత్రి దృష్టికి తీసుకురాగా ఏడాదిలోగా పోలవరం నియోజకవర్గంలో రోడ్లు నిర్మిస్తామన్నారు.వైద్య సౌకర్యాలపై మంత్రికి విన్నవించగా, ప్రతీ రోజు 12 గంటలకల్లా ఓ.పి . ని పూర్తిచేయాలని, గిరిజనులను మెరుగైన వైద్య సేవలందించాలని వైద్య సిబ్బందిని మంత్రి ఆదేశించారు. మలేరియా, టైఫాయిడ్ వంటి వైరల్ జ్వరాలకు సంబంధించి టెస్టింగ్ కిట్లు, మందులు పూర్తిస్థాయిలో పి .హెచ్.సి. లో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉచిత గ్యాస్ సిలండర్లను మహిళలు కోరగా, ఇంకా నమోదు కానీ మహిళల పేర్లను పరిశీలించి , సమస్యను పరిష్కరించి వెంటనే వారికి కూడా ఉచి గ్యాస్ సిలండర్లు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి అంత్యోదయ అన్న యోజన కార్డులు జారీ చేయాలనీ, గ్రామంలో లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, స్థానిక నాయకులూ కుటికలపూడి గోవిందరావు, జి. సువర్ణరాజు, ప్రభృతులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగి మండలంలో SSC ఫలితాల్లో అగ్రగామిగా నిలిచిన ఏపీ టీ డబ్ల్యూ ఆర్ స్కూల్










**రాజవొమ్మంగి:**అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజ వొమ్మంగి మండలంలో రాజ వొమ్మంగి స్థానిక ఏపీ టీ డబ్ల్యూ ఆర్ పాఠశాలలో 2025 బి 26 సంవత్సరముగాను 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు పాఠశాల లో 80 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 80 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు వారిలో 77 మంది ప్రథమ స్థానంలోనూ ఇద్దరూ ద్వితీయ స్థానంలోనూ ఒకరు తృతీయ స్థానంలోనూ ఉత్తీర్ణత సాధించినట్లుగా పాఠశాల ప్రిన్సిపాల్ వి సుబ్రహ్మణ్యం తెలిపారు వీరిలో600 మార్కులకు గాను 550 మార్కులు సాధించిన కుడుముల సబిత మండలంలో అగ్రస్థానంలో నిలిచిందని 545 మార్కులు సాధించిన చింతల రాజేశ్వరి పాఠశాలకు ద్వితీయ స్థానంలోనూ, 530 మార్కులు సాధించిన సోముల సత్యవాణి తృతీయ స్థానంలోనూ ఉన్నారు వీరికి పాఠశాల ప్రిన్సిపాల్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు

# నేర నియంత్రణలో సీసీ కెమెరాలే కీలకం- సీ.ఐ నాయక్



**దేవరపల్లి:** దేవరపల్లి: ఇటీవల దేవరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక సీసీ కెమెరాల పనితీరును సీఐ నాయక్ గోపాలపురం ఎస్ఐ సతీష్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం సీఐ నాయక్ మాట్లాడు తూ నేరాల నియంత్రణలోను ,శాంతి భద్రతల పరిరక్షణలోను ఈ కెమెరా లు కీలకపాత్ర పోషించనున్నా యని తెలిపారు. దేవరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ముఖ్యమైన కూడళ్లలోను,రద్దీగా ఉండే ప్రదేశాల్లోను ,నేరాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్న ప్రదేశాల్లోను ఈ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని,ఈ కెమెరాలు 24 గంటలు పనిచేస్తూ ప్రతి కదలికను తమలో నిక్షిప్తం చేసుకుంటాయని,అత్యధిక రిజల్యూషన్ కలిగి ఉండటంవల్ల, చిన్న పాటి వివరాలను కూడా స్పష్టంగా చూడవచ్చని తెలియజేశారు.తదుపరి ఎస్ఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ,ఈ సీసీ కెమెరాల ద్వారా మేము నిరంతరం ఆయా ప్రాంతా లను పర్యవేక్షిస్తూ ఉంటామని, ఎక్కడైనా అనుమానాస్పదంగా వ్యక్తులు సంచరిస్తున్నా లేదా ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించినా తక్షణమే తగిన చర్యలు తీసుకోవ డం జరుగు తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.

# గరుడ వాహనంపై శ్రీవారి గ్రామోత్సవం.....



**భీమవరం:**శ్రీవెంకటేశ్వర స్వామి వారి 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్స వాల్లో భాగంగా బుధవారం రాత్రి గరుడోత్సవం నిర్వహించారు. భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అధ్య క్షులు కంతేటి వెంకటరాజు పర్యవేక్షణలో శ్రీవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గరుడ వాహనంలో హౌసింగ్ బోర్డు కాలనీలో ఉత్స వంగా ఊరేగించారు. వంద లాది మంది మహిళలు స్వామి వారికి హారతులు ఇచ్చారు. పారాయణ బృందం కోలాటం నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో మందిర కార్యదర్శి కుక్కల బాల, సరిపడకల రామారావు, జానపాటి మధు, పెన్నడ శ్రీను, కడలి వెంకటేశ్వరరావు, అల్లు రామారావు, కడలి ఫణి కుమార్, అల్లం రమేష్, నళిని మోహన్, ఏడిద త్రిమూర్తులు, పద్మావతి మహిళా పారాయణం బృందం పాల్గొన్నారు.

# ఎంపీపీ పాఠశాల నందు వార్షికోత్సవం..

### ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు



**అనంతగిరి:**అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ శివలింగపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు ప్రధానోపాధ్యాయురాలు పుడెల తిరుమల ఆధ్వర్యంలో వార్షికోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ రూడి శ్రీకాంత్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి కొన్ని విషయాలు వివరించారు అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటలు నిర్వహించి తర్వాత మాట్లాడుతూ బహుమతుల అందజేసారు అలాగే ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ యొక్క పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాఠశాల సహోపాధ్యాయులు ప్రధాని మహాదేవ్ పి.ఎం.సి సభ్యులు శివాజీ,సునీత,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ద

# మండలంలో పదవ తరగతి టాపర్లు వీరే...

**అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో 2025 సంవత్సర పదవ తరగతి ఫలితాలలో గుమ్మకోట బాలుర గురుకుల పాఠశాలకు చెందిన టి.భరత్ అనే విద్యార్థికు 471 మార్కులు వచ్చినట్టు ప్రిన్సిపాల్ నరసింహమూర్తి తెలిపారు. అదేవిధంగా బాలికల లో మొదటి స్థానం జీనబాడు పంచాయతీకి చెందిన పాఠశాల విద్యార్థి ని సిరగం, లలితశ్రీ కు 467 మార్కులు వచ్చినట్టు పాఠశాల హెచ్ఎం మల్లేశ్వరి తెలిపారు.ఈ ఫలితా లతో విద్యార్థి విద్యార్థినీ లకు ఏటిడబ్ల్యు వెంకట రమణ తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు

# మండలంలో వైసీపీ నాయకులు ఆగడాలు

**కొయ్యూరు:** అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం చిడి పాలెం పంచాయితీ కాకర పాడు గ్రామకాపురస్తులు బీసీ కులానికి చెందిన ఆవగడ్డ ముసలి నాయుడు టిడిపి సానుభూతి పరుడు ఇతను 40 సంవత్సరాలుగా కాకరపాడు గ్రామములో నివాసం ఉంటున్నాడు మొన్న జరిగిన పీస కమిటీ ఎన్నికలకు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఉన్నాడని ఛీడిపాలెం పంచా యతీ వైసీపీ సర్పంచ్ ఎంపీటీసీ ఇద్దరూ?. తనకు అండగా ఉన్నారని ధైర్యంతో, కొలికెల కన్న య్య కత్తి పట్టుకుని ఆవు గడ్డ ముసలినాయుడు ఉన్న తాటకు ఇల్లుని ధ్వంసం చేసి దౌర్జన్యం గా కత్తి పట్టుకొని ఇంటి పైకెక్కి కట్టి ఉన్న తాటాకులన్నీ పీకేసి నీ దిక్కున చోట చెప్పుకోమని ?.వారం రోజులలో ఇల్లు వదిలి వెళ్లిపొమ్మని లేదంటే వైయస్సార్సీపీకి అనుకూలంగా ఉండమని లేదంటే ఈ ఇంటి స్థలంలో తాటాకు ఇల్లు కట్టుకుని నివసించుటకు నీకు హక్కు లేదని హెచ్చరించారు?. నేను కూలి పని చేసుకొని జీవించే వాడినని నేను మొదటి నుంచి టీడీపీ లో కార్యకర్తగా ఉన్నానని తెలుగుదేశం పార్టీ పెద్దలు న్యాయం చేయాలనీ కోరుకుంటూన్నామన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని పూజిత

**చింతలపూడి:-**ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితలో పూజిత సాధించిన 585 మార్కులు చరిత్రలో నిలిచి పోతుందనీ చింతలపూడి విద్యాశాఖ అధికారులు రామారావు, కిరణ్ తెలిపారు.చింతలపూడిలో సుబ్బరాజు ప్రభుత్వ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 585 మార్కులు సాధించిన పూజితని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ చింతలపూడి మండలం లో ప్రభుత్వం పాఠశాలలో రికార్డు సాధించిందనీ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులు, ఉత్తమ బోధన వల్లన ఇది సాధ్యమైనట్లు తెలిపారు.ఇదే పాఠశాలలో 8 మంది కి 500 పైగా మార్కులు రావటం ఆనందగా ఉందని తెలిపారు.చింతలపూడి ప్రభుత పాఠశాల లో గత సంవత్సరం 58శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ సంవత్సరం 70 ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. దీనికి సహకరించిన చింతలపూడి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యా యులను అభినందించారు. అనంతరం సుబ్బరాజ హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు మురళి కృష్ణని ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం పూజితలను ఘనంగా సత్కరించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శంషాబాద్ లో మెగా జాబ్ మేళా



### అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి యువతకు తాను ఇచ్చేది జాబు కాదు ఒక భరోసా - సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి

**శంషాబాద్ ఏప్రిల్ 23,** రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సాతంరాయ్ రాజ్ మహల్ ఫంక్షన్ హాల్ వేదికగా బుధవారం నాడు మెగా జాబ్ మేళా కందకట్ల సిద్ది రెడ్డి నిర్వహించారు ఈ కార్యక్రమంలో కందకట్ల సిద్దు రెడ్డి మాట్లాడుతూ... యువకులు ప్రతి ఒక్కరు ఖాళీ ఉండకుండా జాబు చేసుకోవడం ఎంతో మంచిదని, సమయాన్ని వృధా చేసుకోకుండా జాబులో చేరి ఉపాధి చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో 100 పైగా కంపెనీలకు సంబంధించిన వివిధ రకాల జాబులు ఇంటర్వ్యూల ద్వారా జాబ్ మేళా నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా 4000 నుంచి 5000 వరకు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అన్నారు. సామాజిక సేవ చేయడం నాకు ఎంతో ఇష్టమని కనుక నేను నా సొంత నిధులతో వివిధ రకాల కంపెనీలతో మాట్లాడి యువతకు ప్రోత్సహించడం నా యొక్క గమ్యమని అన్నారు యువకులకు తాను ఇచ్చేది జాబు కాదు వారి కుటుంబానికి ఒక భరోసా అని ఆయన అన్నారు రాబోయే రోజులలో సామాజిక సేవ కోసం ముందడుగులో ఉంటానని సూచించారు శంషాబాద్ కు చెందిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిద్దు రెడ్డి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, స్థానిక నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గీతంలో సిబ్బంది శ్రేయస్సు కోసం క్రీడా పోటీలు

### మూడు రోజుల పాటు అలరించనున్న బ్యాడ్మింటన్, క్యారమ్ టోర్నమెంట్లు

**పటాన్ చెరు** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని అధ్యాపకులు, సిబ్బంది మధ్య స్నేహం, వారి శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న మూడు రోజుల బ్యాడ్మింటన్, క్యారమ్ టోర్నమెంట్ బుధవారం ప్రారంభమైంది. డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ తో కలిసి గీతం హైదరాబాద్ మహిళా సెల్ నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలలో బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్, మహిళల డబుల్స్, మిక్స్ డ్ డబుల్స్, అలాగే క్యారమ్ పురుషుల, మహిళల డబుల్స్ విభాగాలలో పోటీలున్నాయి. ఏప్రిల్ 23న ప్రారంభమైన, 25వ తేదీ (శుక్రవారం) వరకు కొనసాగే ఈ పోటీలలో వివిధ విభాగాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొంటూ, క్రీడా-జట్టు స్ఫూర్తిలను ప్రదర్శిస్తున్నారు. విజేతలను వారి ప్రతిభ, అంకితభావాన్ని గుర్తించేలా ముగింపు వేడుకలో ప్రశంసా పత్రాలను ఇచ్చి



సత్కరించనున్నారు.ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బందితో సహా పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు.డైరెక్టరేట్ ఆఫ్ స్పోర్ట్స్ సహకారం, మద్దతుతో సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్



ఈ టోర్నమెంటును సమన్వయం చేస్తున్నారు.ఈ చొరవ, అధ్యాపకులు, సిబ్బంది వృత్తిపరంగా, వ్యక్తిగతంగా నిరంతరం అభివృద్ధి చెందేలా, సమ్మిళిత, శ్రేయస్సు ఆధారిత ప్రాంగణ సంస్కృతిని పెంపొందించడానికి గీతం హైదరాబాద్ నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తోంది.

# పహల్గాం మృతులకు కొవ్వొత్తుల నివాళి



**ఏలూరు జిల్లా ఏప్రిల్ 23.:** కుక్కునూ రు మండలకేంద్రంలోపహల్గంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన 27 మంది ప్రయాణికుల ఆత్మకు శాంతి కలగాలని కూటమి నాయకులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. టిడిపి, జనసేన మండల అధ్య క్షులు నాగేశ్వరరావు,యుగంధర్, ఉపసర్పంచ్ పిచ్చుకరాజు, బిజెపి మండల కోశాధికారి లక్ష్మణాచార్యులు మాట్లాడుతూ ఉగ్రవాదుల దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.నాయకులు మంత్రి గోపాలక ృష్ణ,నరేంద్ర రాజు,నరేశ్, హరిబాబు, రాము, సీతారామయ్య,రమణరాజు తదితరులు ఉన్నారు

# శ్రీశైల క్షేత్ర చారిత్రక సంపద పరిరక్షణకు చర్యలు తీసుకోండి.. ఆలయ ఈవో ఆదేశాలు

**శ్రీశైలం :** క్షేత్ర చారిత్రక సంపద పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఈవో ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు. ముఖ్యంగా క్షేత్రంలోని పలు ప్రాచీన శాసనాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పరిపాలన అంశాల పరిశీలనలో భాగంగా పలు పురాతన కట్టడాలను తెలుగు విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ఆర్.చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ఈవో పరిశీలించారు.అనంతరం ఈవో మాట్లాడుతూ.. దివ్యక్షేత్రంగా, పవిత్ర తీర్థంగా, ఆధ్యాత్మిక కేంద్రంగా, సాంస్కృతిక, విద్య, వైద్య నిలయంగా శ్రీశైల క్షేత్రం వెలుగొందిందని చెప్పేందుకు క్షేత్ర చారిత్రకసంపద ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. అందుకే క్షేత్రంలోని చారిత్రక సంపద పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ఇటీవల పునరుద్ధరించిన పంచ మఠాలను భక్తులు ఒకేసారి దర్శించేందుకు వీలుగా అన్ని మఠాలను కలుపుతూ ఏకదారిని నిర్మించే పనులను ప్రారంభించేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. విభూతి మఠం ముందు భాగంలో గల ప్రాచీన మెట్ల మార్గానికి మరమ్మతులు చేసి, ఆ మార్గాన్ని పునరుద్ధరించేందుకు కూడా చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ప్రాచీన రాతి విగ్రహాలను తగువిధంగా పరిరక్షించాలని సూచించారు. పంచ మఠాల ప్రాశస్త్యం తెలిసే విధంగా క్షేత్ర పరిధిలో అక్కడక్కడ సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్, శ్రీశైలప్రభ విభాగాన్ని ఆదేశించారు.శ్రీశైల క్షేత్ర చారిత్రక సంపద పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను



ఈవో ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు. ముఖ్యంగా క్షేత్రంలోని పలు ప్రాచీన శాసనాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పరిపాలన అంశాల పరిశీలనలో భాగంగా పలు పురాతన కట్టడాలను తెలుగు విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ఆర్.చంద్రశేఖర్ రెడ్డితో కలిసి ఈవో పరిశీలించారు.రుద్రాక్ష మఠం, విభూతి మఠ సమీపంలో పురాతన చిత్ర లిపి ఉన్నట్లుగా చరిత్రకారులు గుర్తించారని ఈవో తెలిపారు. ఈ మఠాల సమీపంలో బండపరుపుపై ( షీట్క్) ఈ చిత్ర లిపిని గుర్తించారని పేర్కొన్నారు. ఈ లిపి ప్రస్తుత వ్యవహార ఆంగ్ల శకానికి చాలా పూర్వకాలం నాటివని పలువురు చరిత్రకారులు భావిస్తున్నారని చెప్పారు. చరిత్ర నిపుణుల సహకారంతో ఈ చిత్ర లిపి విశ్లేషణకు చర్యలు చేపడతామని అన్నారు. ఇందుకుగాను చరిత్ర, శాసన పరిశోధకుల సలహాలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దేవస్థానానికి సంబంధించిన అన్ని ఉద్యానవనాలలో కూడా మరింతగా బిల్వం, కదంబం, ఉసిరి మొదలైన దేవతా వృక్షాలను నాటాలని సూచించారు. సందర్శకులలో అవగాహన కలిగేందుకు ఆయా ఉద్యానవనాల్లో చెట్ల వద్ద వాటి సాధారణ నామం, శాస్త్రీయ నామం తెలిసే విధంగా నామ ఫలకాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# భవన నిర్మాణ సంఘం రాష్ట్ర కమిటీకి బాధ్యతలు ఎన్నికైన



నర్ర గిరి, అన్నెపు ప్రభు

**రాజ్యపాలన శంషాబాద్ ఏప్రిల్ 23, :** భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీకి ఎన్నికైన శంషాబాద్ సీపీఐ కార్యదర్శి నర్రగిరి, అన్నెపు ప్రభులను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. శంషాబాద్ లో రెండు రోజులుగా జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల లో శంషాబాద్ కు చెందిన నర్రాగిరి అన్నపు ప్రభులను రాష్ట్ర కమిటీ సభ్యులుగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేసిందని ఆసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు విలేకరుల సమావేశంలో తెలిపారు. వారిద్దరిని రాష్ట్ర నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ... సీపీఐ సీఐటీయూ అగ్ర నాయకత్వం నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతను శాయశక్తుల సద్వినియోగం చేస్తానని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని ఆయన అన్నారు కార్మిక సంఘానికి కార్మికులు కలిసికట్టుగా పనిచేసి సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కేటాయింపులో ప్రభుత్వం విఫలం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, ఏప్రిల్ 23 :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేటాయింపులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేనందున మర్రి రాజశేఖర్ రెడ్డి చెట్టు కింద కూర్చుని ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో మల్కాజ్‌గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వద్ద చెట్టు కింద టేబుల్ కుర్చీ వేసుకొని ప్రజలు ఇచ్చే అర్జీలను ప్రజా సమస్యలను తెలుసుకున్నానని అన్నారు. సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేటాయింపులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేనందున మర్రి రాజశేఖర్ రెడ్డి చెట్టు కింద కూర్చుని ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో వారి అర్జీలను తెలుసుకుంటూ



ఇందులో ముఖ్యంగా ప్రజా పాలనలో ప్రభుత్వం ఇచ్చిన హామీ గ్యాస్ సబ్సిడీ , 200 యూనిట్లలోపు కరెంటు బిల్లు సబ్సిడీ నెరవేరకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. వికలాంగులకు సదరం సర్టిఫికెట్ అందించడం, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్కీముల ద్వారా వికలాంగులు ఇబ్బందులు ఎదుర్కోవడం, అర్హులైన పేదలకు పెన్షన్లు అందకపోవడం, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు రావడంలేదని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడు వస్తాయని, రాజీవ్ యువ వికాస్ పథకాలు ఎప్పుడు అందుతాయని ప్రజలు అడుగుతున్నారని మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అధికారుల దృష్టికి తీసుకెళ్తే దాటవేత ధోరణిలో సమాధానాలు చెబుతున్నారని, ముఖ్యంగా కేసీఆర్ ప్రభుత్వంలో దాదాపు అన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నిర్మించి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించేందుకు ఎమ్మెల్యేని కలిసి విన్నవించుకునేందుకు ఏర్పాటు చేశారని అన్నారు. కానీ మల్కాజిగిరి నియోజకవర్గంలో ఇంత వరకు క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో కలెక్టర్ దృష్టికి, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు, అక్కడి అడిషనల్ కమిషనర్ (ఎస్టేట్స్), జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌కు తెలియజేయాలని తిప్పుతున్నారు తప్ప పనులు మాత్రం చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకి ప్రభుత్వ వ్యక్తిగత సహాయకున్ని కేటాయించాలని అసెంబ్లీ సెక్రటరీ, జీఏడీ, అధికారులకు తెలియజేసిన స్పందన లేకపోవడంతో మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు చెట్టు కింద కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే ఆ సర్కిల్ కార్యాలయంలో అవసరమైతే కలెక్టర్ కార్యాలయం సమీపంలో కూర్చొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

# ధాన్యం తూకంలో మోసం.. రైతుల ఆందోళన



**కట్టంగూర్, ఏప్రిల్ 23 :** నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని ఈదులూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో తేడా వచ్చిందని బుధవారం రైతులు ఆందోళన నిర్వహించారు. కొనుగోలు కేంద్రంలో మూడు కంప్యూటర్ కాంటాలు ఉండగా అందులోని ఒక కాంటాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం బస్తా 40 కేజీల 700 గ్రాముల ఉండాల్సి ఉండగా అదే బస్తాను గ్రామంలోని మరో కంప్యూటర్ కాంటాలో తూకం వేయగా 41 కేజీల 500 గ్రాములుగా చూపించింది. దాంతో రైతులు కొనుగోలు కేంద్రంలో ఆందోళన చేపట్టారు.క్వింటాలుకు రెండున్నర కేజీల వరకు అదనంగా తూకం వేయడంతో తీవ్రంగా నష్టపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తూకంలో జరిగిన మోసంపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న సీసీ శంకర్ కొనుగోలు కేంద్రానికి వచ్చి కాంటా వెయిట్ సరి చేస్తామని చెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. నిరసన కార్యక్రమంలో గుడుగుంట్ల వెంకన్న, తవిటి నాగార్జున, బీసం లింగయ్య, నార్ల సత్యనారాయణ, నిమ్మనగోటి వెంకన్న, బెల్లి శేఖర్ పాల్గొన్నారు.

# డాక్టర్ సంగీతకు విలియం షేక్స్పియర్ అవార్డు 2025 ప్రధానం

**అబిడ్స్, ఏప్రిల్ 23:** విలియం షేక్స్పియర్ రచనలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా చదువుతారని, విశ్లేషిస్తారని ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ మాజీ అధిపతి ప్రొఫెసర్ ఏ కరుణాకర్ అన్నారు. బుధవారం ప్రపంచ ఆంగ్ల భాష దినోత్సవం, విలియం షేక్స్పియర్ జయంతిని పురస్కరించుకొని కింగ్ కోఠిలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కళాశాల ఆడిటోరియంలో వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు.విలియం షేక్స్పియర్ రచనలు ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా చదువుతారని, విశ్లేషిస్తారని ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ మాజీ అధిపతి ప్రొఫెసర్ ఏ కరుణాకర్ అన్నారు. బుధవారం ప్రపంచ ఆంగ్ల భాష దినోత్సవం, విలియం షేక్స్పియర్ జయంతిని పురస్కరించుకొని కింగ్ కోఠిలోని సెయింట్ జోసెఫ్ డిగ్రీ, పీజీ కళాశాల ఆడిటోరియంలో వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. షేక్స్పియర్ ఒక ఆంగ్ల నాటక రచయిత, కవి , నటుడు అతను ఆంగ్ల భాషలో గొప్ప రచయితగా, ప్రపంచంలోని



ప్రముఖ నాటక రచయితగా విస్తృతంగా పరి గణించబడ్డాడని ఏ.కరుణాకర్ అన్నారు. వికాస భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కె రామ్ గోపాల్ రెడ్డి గత 25 సంవత్సరాలుగా ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం ఉచిత సేవలందిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త, ఆంగ్లభాషాధిపతి, సాహితివేత్తగా సేవ లందిస్తున్న డాక్టర్ ఎం సంగీతను ఈ ఏడాది విలియం షేక్స్పియర్ ఎక్సలెన్సీ అవార్డు 2025 ను ముఖ్య అతిథి శాలువా, జ్ఞాపిక, పూలమాల, ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించి అవార్డును ప్రదానం చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు వివాహ వార్షికోత్సవం సందర్భంగా

### లక్ష్మీదేవి పల్లి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 23.** కెసిఆర్ దంపతులను భగవంతుడు నిండు నూరేళ్లు ఆయుష్షు కల్పిస్తూ భగవంతుని దివ్య ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ గౌ శ్రీ వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో లక్ష్మీదేవిపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది..ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఉర్దుఘర్ ఛైర్మెన్ అన్వర్ పాషా, ఆత్మ కమిటి డైరెక్టర్ శేషాద్రి వినోద్, సర్పంచ్ తాడూరి రజాక్, మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, బిఆర్ఎస్ నాయకులు కనకరాజు, కోళ్ల మోహన్, టీ ట్రైబ్స్ మునీర్ బాయ్, రాజవరపు మురళి, బద్రు, బాలు, రాధాకృష్ణ, పొదిలి వెంకటాచలం, ఎర్రబడి శీను, చిర్ర వెంకన్న, శ్రీకాంత్ నాయక్, పెంచాల సంపత్, బాలకృష్ణ, సురేష్, లావుడియా వెంకటేష్, తరాల దాము, కొంపల్లి వెంకన్న, పూర్ణాచారి, లావుద్య ప్రసాద్, హెూలీతండ రాజు, ఎదురుగడ్డ సురేష్, మెరుపు రమేష్, మెకానిక్ గోనె సురేష్, శ్రీను మెకానిక్, పొగాకు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ రాగా స్కూల్ లో వార్షిక పరీక్షల ఫలితాల సందడి





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 23.** స్థానిక కొత్తగూడెం మేదర బస్తి మున్సిపాలిటీ లోని శ్రీ రాగా స్కూల్లో 2024- 25 సంవత్సరము నకు గాను వార్షిక పరీక్షల ఫలితాలు ప్రకటించారు.ఈ ఫలితాలు నర్సరీ నుండి 9వ తరగతి వరకు ప్రకటించారు. ఈ విద్యా సంవత్సరం స్కూల్లో నిర్వహించిన యాక్టివిటీస్ స్కిల్స్ లో అనగా 1.స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 2.కల్చరల్ ఈవెంట్స్ 3.ఇంగ్లీష్ లో స్పోకెన్ స్కిల్స్ 4.వేదిక్ మాథ్స్ 5. సైన్ అండ్ టెక్నాలజీ 6. ఐఐటి గ్రాండ్ టెస్ట్ 7.జి కే గ్రాండ్ టెస్ట్8. ఫుడ్ ఫేస్ట్ 9. బెస్ట్ టీచర్ అవార్డ్ ఇలా వివిధ రకాల యాక్టివిటీస్ లో విద్యార్థులు సామర్థ్యాన్ని అభివృద్ధి చేసి ఆక్టివిటీస్ లో గెలుపొందిన విద్యార్థులకు ఈరోజు మెమొంటోలు గోల్డ్ మెడల్స్ ఐఐటి మెరిట్ సర్టిఫికెట్ అతిథుల చేతుల మీదుగా అందించడం జరిగింది. విద్యార్థులు తల్లి దండ్రులు మరియు ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా ఈ ఫలితాల సంబరాన్ని ఆస్వాదించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ మల్లారపు వరప్రసాద్ మరియు డైరెక్టర్ మల్లారపు కవిత లు హాజరైనారు వరప్రసాద్ మాట్లాడుతూ అలుపెరుగని 20 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో మండలం జిల్లా రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ఎన్నెన్నో విజయాలతో విజయం వైపు దూసుకెళ్తూ ఎంతోమంది విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేస్తుంది మా శ్రీ రాగ స్కూల్ అని అన్నారు డైరెక్టర్ కవిత మాట్లాడుతూ శ్రీరాగా లో చదువుకున్న విద్యార్థులే భవిష్యత్తులో మంచి పొజిషన్ తో ఏదో ఒక సందర్భంలో శ్రీ రాగా కు ముఖ్యఅతిథిగా రావాలన్నదే మా కోరిక అని అన్నార.వచ్చేవిద్యా సంవత్సరం(2025-26) కు కూడా అత్యధిక సంఖ్యలో విద్యార్థులు శ్రీ రాగా స్కూల్లో జాయిన్ అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, సర్వే సర్వేశ్వర రావు రాంసింగ్, కౌసర్, నాగమణి, గాయత్రి, అనూష, శోభ రాణి, అయినవి అన్నపూర్ణ హైందవి మహేశ్వరి కవిత జ్యోతిక, హారిక మరియు పేరెంట్స్ హాజరైనారు.

# తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ గని మేనేజర్ బెజ్జంకి రాజేశ్వర్ రావు గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది.

### టి బి జి కే ఎస్ దశల వారి పోరాటం లో భాగంగా ఈరోజు 23వ తారీఖున





**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 23.** గని మేనేజర్లకు డిపార్ట్మెంట్ హెడ్ లకు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసానా వీరభద్రం, కొత్తగూడ%శీ% ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య టీబీజీకేఎస్ యూనియన్ కార్మిక నాయకులు 1)సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన భోగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృత పరచడం2)సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు 3)సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దు 4)సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయుట గురించి 5)రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలి, వంటి డిమాండ్లతో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ యూనియన్ సెంట్రల్ సభ్యులు బూర్గుల రవికుమార్ ఫిట్ సెక్రటరీలు జివిస్ శ్రీనివాస్, పిచ్చయ్య ఆంజనేయులు, , బ్రాంచ్ సెక్రటరీలు ఈశ్వర్, అశోక్, తిరుపతయ్య, రామకృష్ణ, అనిల్, ఉపేందర్, రమేష్ కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన వేములవాడ శాత్రాజుపల్లి గురుకుల మహిళా డిగ్రీ కళాశాల



**రాజన్న సిరిసిల్ల ( ఏప్రిల్ 23)** వేములవాడ మండలం శాత్రాజుపల్లిలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. కె. లావణ్య గారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఆమె మాట్లాడుతూ,పుస్తకం అనేది మానవ జీవితంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పుస్తకాలు మనకు విజ్ఞానాన్ని అందిస్తాయి. మనం చూడలేని ప్రపంచాలను పరిచయం చేస్తాయి. ఒక మంచి పుస్తకం మన ఆలోచనలను, మన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దగలదు. అందుకే ప్రతి రోజు కొంత సమయాన్ని పుస్తకాల కోసం కేటాయించాలి. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ చదవాలని అలవాటు చేసుకోవాలి. ఎందుకంటే ఒక మంచి పుస్తకం మనకు మంచి మిత్రుడిలా ఉంటుందని అందుకే కళాశాల లో రీడింగ్ క్లబ్ ఏర్పాటు చేయడంలో ముఖ్య ఉద్దేశ్యం ఇదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పుస్తక పఠన ప్రాధాన్యాన్ని పాటలు, కవితలు, ఉపన్యాసాల రూపంలో అందరికీ తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి. సుమలత, లైబ్రేరియన్ డా. జి. శ్రీలత, అకాడమిక్ కో ఆర్డినేటర్ సి.హెచ్. నిర్మల హృదయ, స్టాఫ్ సెక్రటరీ జి. రజిని,అధ్యాపక బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చింతల పల్లెలో ఘనంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం.



### ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న సెస్ ఛైర్మన్ చిక్కాల రామారావు

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 24** తంగళ్ళపల్లి మండలం చింతలపల్లి గ్రామంలో పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ నేతలు. తంగళ్ళపల్లి మండలం చింతలపల్లె గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య కన్నుల పండుగగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం గ్రామస్తులు ఘనంగా నిర్వహిం చారు. పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావ్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, మాజీ సర్పంచ్ వలకొండ వేణుగోపాలరావు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సిద్దన్న,సాయి రావు,ప్రశాంత్ యాదవ్, లచ్చయ్య, గ్రామస్తులు తదితరులున్నారు.

# స్నేహితుల ప్రోద్భలంతో ఈతకు వెళ్లొద్దు : ఎస్సై రఘుపతి



**రాయపోల్, ఏప్రిల్ 23 :** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటి ంచిన విషయం తెలిసిందే. ఈ సందర్భ ంగా విద్యార్థులు చల్లదనం కోసం చుట్టుప క్కల ఉండే కుంటలు, చెరువుల వద్దకు వెళ్లొద్దని రాయపోల్ ఎస్సై రఘుపతి సూచి ంచారు. స్నేహితుల ప్రోద్భలంతో ఈతకు వెళ్లడం లాంటివి చేసి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని ఎస్సై రఘుపతి పేర్కొన్నారు.ఈ విషయమై ఆయన మాట్లాడు తూ.. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. చెరువులు, కుంటల వద్దకు ఎటువంటి రక్షణ సదుపాయాలు లేకుండా వెళ్లనీయొద్దని తల్లిదండ్రులకు నిర్దేశించారు. విద్యార్థులు చల్లదనం కోసం చుట్టుపక్కల ఉండే కుంటలు, చెరువుల వద్దకు వెళ్లొద్దని రాయపోల్ ఎస్సై రఘుపతి సూచించారు.స్నేహితుల ప్రోద్భలంతో ఈతకు వెళ్లడం లాంటివి చేసి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు.సరైన ఈత రాకుంటే నీళ్లలో మునిగిపోయి చనిపోయే ప్రమాదం ఉందని.. ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై రఘుపతి సూచించారు.

# గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు జరపాలి


### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 23.** కొత్తగూడెం చుంచుపల్లి ప్రపంచ కార్మికుల పర్వదినం మేడే ఉత్సవాలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన చుంచుపల్లి సిపిఐ కార్యాలయం రజబ్ అలీ భవన్లో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ కార్మికులు, పేద ప్రజల పక్షాన నిల్చున్నది ఎర్రజెండానేనని, వారికి అనేక హక్కులు, సౌకర్యాలు సాదించి పెట్టింది ఎర్రజెండానేనని అన్నారు. కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక ఏఐటీ యూసీ, సిపిఐ పోరాటం ఉందని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టం సాధించి పెట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశామని, భవిషత్తులో మరింత అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల చట్టాలని, హక్కులను కాలరాసే చర్యలకు పాల్పడుతోందని దీని గ్రామీణ కార్మికులు, ప్రజలు వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల్లో కలసిరావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా అన్ని గ్రామాల్లో, కార్మిక క్షేత్రాల్లో జెండావిష్కరణలు జరపాలని, సదస్సులు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి చికాగో అమరవీరుల స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దీటి లక్ష్మీపతి, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, కంటెం శ్రీనివాసరావు, మాడే రాంప్రసాద్, కంటెం సత్యనారాయణ, దారా శ్రీనివాస్, కోడి లింగయ్య, మాధవరావు, రమణయ్య, లక్ష్మయ్య, రాధాకృష్ణ, దేవరగట్ల రాంబాబు, సాగర్, సత్తిబాబు, రాజు, మిర్యాల రాము పాల్గొన్నారు.

# పెహల్గాం ఉగ్రదాడిని కండిస్తున్నాం

### ఉగ్రమూలాలను అంతం చేస్తేనే దేశానికి, పౌరులకు రక్షణ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 23.** కొత్తగూడెం పెహల్గాం లో పౌరసమాజంపై ఉగ్రవాదుల దాడి అమానుశమని, ఈ దాడిని, హత్యాకాండను కండిస్తున్నామని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సబీర్ పాషా అన్నారు. పెహెల్గం ఉగ్రదాడిపై వారు స్పందిస్తూ ఈ విధమైన దాడులు హత్యాకాండ, హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవటం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, ఉగ్రవాదాన్ని తుద ముట్టించి ప్రజలకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఉగ్రము మూలాలను అంతం చేస్తేనే దేశానికి దేశ పౌరులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. దేశ ప్రజల ప్రాణబద్రతకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. అమాయక ప్రజలను చంపడం ద్వారా ఉగ్రవాదులు సాధించేది ఏంటని ప్రశ్నించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి వారు సంతాపం ప్రకటించారు, గాయపడినవారుత్వరగాకోలుకోవాలనిఆకాంక్షించారు

# జిల్లా పోలీస్ కార్యాలయం మరియు పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే సిబ్బంది కి హెల్మెట్ లు అందించిన : ఎస్ పి

### పోలీస్ అధికారుల,సిబ్బంది సంక్షేమనికి అధికప్రాధాన్యత.స్వీయ రక్షణ కోసం ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి.



**రాజన్న సిరిసిల్ల** బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే సిబ్బంది కి హెల్మెట్ అందజేషిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్,ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ నిత్యం విధులలో బిజీగా ఉండే పోలీస్ అధికారుల,సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని,విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని,అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని డ్యూటీలు నిర్వహించే సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.స్వీయ రక్షణ కోసం ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు.ఎస్పీ గారి వెంట సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ, గ్రిహూమ్ హౌసింగ్ ఫైనాన్స్ యాజమాన్యం , సిబ్బంది ఉన్నారు.

# పాల్వంచలో ప్రభుత్వ ఆసుపత్రిలో మొదలైన నూతన వైద్య సదుపాయాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 23.** పాల్వంచ ప్రభుత్వ ఆసు పత్రిలో నూతనంగా మంజూరైన అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. కొత్తగా చెవి, ముక్కు, గొంతు, దంత, కంటి మరియు ఎముకలు కీళ్ళ విభాగాలలో ఓపిడి మరియు సర్జరీ కి సంబంధించిన పరికరాలు ఇటీవలే స్థానిక ఎం.ఎల్.ఎ గారి చేతుల మీదుగా ప్రారంభించబడి అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా మోకాళ్ళ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స కానీ మరే ఇతర విరిగిన ఎముకలు మరియు కీళ్ళ కు సంబంధించిన శస్త్రచికిత్స చేయబడును. అలాగే కంటికి సంబంధించిన పూర్తి స్థాయి ఓపీ చూడబడును మరియు అన్ని రకాల వైద్య పరీక్షలు ,చెవి, ముక్కు, గొంతు సంబంధించిన ఓపీ మరియు గొంతు, ముక్కు సంబంధించిన ఆపరేషన్లు దంత విభాగానికి సంబంధించిన అన్ని రకాల ఆపరేషన్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రియాంక క్షేమం.. ఇంటికి పయనం



**తంగళ్ళపల్లి ఏప్రిల్ 23** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి మంత్రి ప్రియాంక క్షేమంగా ఉన్నారు. కడప జిల్లాలో ఆమెను గుర్తించిన కుటుంబ సభ్యులు ఆమెను తీసుకొని స్వగ్రామానికి బయలుదేరారు. ఈరోజు రాత్రి లేదా రేపు ఉదయం జిల్లాకు చేరుకోనున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సమంత పెళ్లికి లైన్ క్లియర్ ఆ నెలలోనే ముహూర్తం

స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కెరీర్ తొలి రోజుల్లో మోడలింగ్ చేసిన ఈ బ్యూటీ 2010లో విడుదలైన ఏ మాయ చేశావే చిత్రంతో తెలుగు చిత్రసీమలోకి అడుగుపెట్టింది. తొలి చిత్రంతోనే అందర్నీ మాయ చేసింది. అలా నటించిన తొలి చిత్రంతోనే సూపర్ హిట్ కొట్టింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత ఎన్టీఆర్ బృందావనం, మహేశ్ బాబు దూకుడు చిత్రాలతో స్టార్ హీరోయిన్ హోదా దక్కించుకుంది. ఆ తర్వాత ఈగ, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, అత్తారింటికి దారేది చిత్రాలతో అగ్రశ్రేణి హీరోయిన్ జాబితాలోకి వెళ్లిపోయింది.అయితే 2010లో రిలీజైన ఏమాయ చేశావే చిత్రంలో యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్యతో పరిచయం ఏర్పడి ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. దీంతో వీరి వివాహం 2017 అక్టోబర్ 6, 7 తేదీల్లో గోవాలో జరిగింది. హిందు, క్రిస్టియన్ సంప్రదాయాల ప్రకారం వీరి పెళ్లి జరిగింది. అయితే వ్యక్తిగత కారణాల వల్ల వీళ్లిద్దరూ అక్టోబరు 2, 2021లో విడిపోయారు. ఈ విషయాన్ని నాగ చైతన్య ట్విట్టర్ ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఇక సమంత సైతం నాగచైతన్యతో



విడిపోతున్నట్లు తన అధికారిక ఇన్ స్టా ఖాతాలో పోస్ట్ చేసింది.సామ్ తో విడాకుల అనంతరం అక్కినేని నాగ చైతన్య ఇటీవల హీరోయిన్ శోభిత ధూళిపాళ్లతో రెండవ పెళ్లి చేసుకున్నాడు. అయితే సమంత కూడా రెండో పెళ్లి చేసుకొని సంతోషంగా ఉంటే చూడాలని సోషల్ మీడియాలో సామ్ ఫ్యాన్స్ రోజూ వందల పోస్టులు పెడుతున్నారు. ఈ క్రమంలో 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' వెబ్ సిరీస్ కు దర్శకత్వం వహించిన రాజ్ నిడుమోరుతో సమంత డేటింగ్ చేస్తున్న విషయం ఖరారు అవడంతో ఆమె ఫ్యాన్స్ ఖుషీ అయ్యారు.ఇటీవలే ఆమె తిరుమలకు రాజ్ నిడుమోరుతో కలిసి వచ్చిన నేపథ్యంలో ఇక ఆమె పెళ్లికి సంబంధించిన వార్తలు ఊపందుకున్నాయి. తాజాగా మరో సంచలన వార్త బయటకు వస్తోంది. ఆమె మరో రెండు నెలల్లో రాజ్ నిడుమోరుతో ఆమె పెళ్లి జరగనున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరి మ్యారేజ్ ఈపాటికే జరగాల్సి ఉండగా.. నాగచైతన్యతో విడాకుల అంశం కోర్టులో ఉండటంతో ఆగినట్లు తెలుస్తోంది. మరో రెండు నెలల్లో ఆ వ్యవహారం కొలిక్కి వస్తుందని ఆ తర్వాత ఘనంగా వీరి మ్యారేజ్ జరగనుందని సమాచారం.సమంత నాగచైత్య విడాకుల వ్యవహారం తుది తీర్పు వచ్చే వరకు వీళ్లిద్దరు చట్టప్రకారం పెళ్లి చేసుకోలేరట. దీంతో మరో రెండు నెలలు ఎదురు చూడాల్సిందేనని సమాచారం. మరోవైపు సమంత అనారోగ్యంగా ఉన్న సమయంలో రాజ్ నిడుమోరు ఆమెపై చూపించిన శ్రద్ధ, ప్రేమపై సమంత మనసు కరిగిపోయిందట. దీంతో ఆమెనే ముందుగా రాజ్ కు ప్రపోజ్ చేసినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఏదేమైనా మా సమంతకు ఓ తోడు దొరికిందని ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక సమంత నిర్మాతగా వ్యవహరించిన 'శుభమ్' కాబోతోంది.

# పహల్గాం దాడి ఎఫెక్ట్ ప్రభాస్ 'ఫౌజి' నుంచి ఆమెని తొలగించాలి, హీరోయిన్ ఇమాన్విపై ట్రోలింగ్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఫౌజి. హను రాఘవపూడి దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. బ్రిటిష్ టైం పీరియడ్ నేపథ్యంలో ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా ఈ చిత్రాన్ని హను రాఘవపూడి తెరకెక్కిస్తున్నారు. తన చిత్రాల్లో హను రాఘవపూడి కొత్త హీరోయిన్లని పరిచయం చేయడానికి ఇష్టపడుతుంటారు. కృష్ణగాడి వీర ప్రేమ గాధ చిత్రంతో మెహ్రీన్ ని, అందాల రాక్షసి చిత్రంతో లావణ్య త్రిపాఠిని, సీతారామం చిత్రంతో మృణాల్ ఠాకూర్ ని పరిచయం చేసింది ఈ దర్శకుడే. ప్రభాస్ ఫౌజి చిత్రం కోసం ఇమాన్వి అనే సోషల్ మీడియా సెలెబ్రిటీని హను రాఘవపూడి హీరోయిన్ గా తీసుకువచ్చారు. ఫౌజిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇమాన్వి సోషల్ మీడియాలో డ్యాన్సర్ గా సూపర్ క్రేజ్ సొంతం చేసుకుంది. అలాంటి అమ్మాయి ప్రభాస్ కి హీరోయిన్ గా నటిస్తుంది అంటే అందరిలో ఆసక్తి ఉండడం సహజం. అయితే కశ్మీర్ లో పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఇమాన్విపై ట్రోలింగ్ జరుగుతుండడం ఆశ్చర్యంగా ఉంది. ఊహించని విధంగా ఆమెకి వ్యతిరేకంగా నెటిజన్లు



పోస్ట్ లు పెడుతున్నారు. ప్రభాస్ సినిమా నుంచి వెంటనే ఇమాన్విని తొలగించాలి అని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. అసలేం జరిగిందంటే.. పహల్గాంలో ఉగ్రవాదులు మారణ హోమం సృష్టించారు. దీనితో నెటిజన్లు పాకిస్తాన్ పై భగ్గుమంటున్నారు. ఇమాన్వి పాకిస్తాన్ కి చెందిన అమ్మాయి అని నెటిజన్లు కొందరు పేర్కొంటున్నారు.
అయితే ఇమాన్వి గురించి సరైన సమాచారం ఎక్కడా దొరకడం లేదు. ఆమె తండ్రి పాకిస్తాన్ లో మాజీ మిలిటరీ అధికారి అని నెటిజన్లు వాదిస్తున్నారు. పాకిస్తాన్ మూలాలు ఉన్న నటీనటుల్ని చిత్ర పరిశ్రమ నుంచి బహిష్కరించాలి అని పెద్ద ఎత్తున డిమాండ్ వినిపిస్తోంది. ఈ క్రమంలో ఇమాన్విని కూడా ప్రభాస్ మూవీ నుంచి వెంటనే తొలగించాలి అని పోస్ట్ లు పెడుతున్నారు. అయితే మరికొన్ని చోట్ల ఆమె బ్యాగ్రౌండ్ గురించి వేరుగా ఇన్ఫర్మేషన్ ఉంది. ఇమాన్వి ఇండియాకి చెందిన అమ్మాయే అని.. ఆమె ఢిల్లీలో పుట్టింది అని కొన్ని చోట్ల సమాచారం ఉంది. వాళ్ళ ఫ్యామిలీ కాలిఫోర్నియాలో స్థిరపడ్డారు అట. మొత్తంగా ఇమాన్వి బ్యాగ్రౌండ్ గురించి కన్ఫ్యూజన్ నెలకొంది. నెటిజన్లు ఏమో ఆమె పాకిస్తాన్ కి చెందిన అమ్మాయి అంటూ విరుచుకుపడుతున్నారు.

# అర్జున్ సన్నాఫ్ వైజయంతిమూవీ 5 రోజుల కలెక్షన్లు.. విజయశాంతి, కళ్యాణ్ రామ్‌కిది అసలు పరీక్ష

కళ్యాణ్ రామ్, విజయశాంతి కలిసి నటించిన మూవీ అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ప్రదీప్ చిలుకూరు దర్శకత్వం వహించిన ఈ మూవీ గత శుక్రవారం విడుదలైన విజయం తెలిసిందే. కళ్యాణ్ రామ్, విజయశాంతిల మధ్య తల్లి కొడుకు ఎమోషన్స్ నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందించారు.యాక్షన్ ప్రధానంగా సాగే మూవీ ఇది. శుక్రవారం విడుదలైన ఈ మూవీ మిశ్రమ స్పందన రాబట్టుకుంది. సినిమా కలెక్షన్ల పరంగానూ స్పందన అలానే ఉంది. మొదటి వీకెండ్‌లో బాగానే ఉంది.కానీ సోమవారం నుంచి కాస్త స్ట్రగుల్ స్టార్ట్ అయ్యాయి. ఆడియెన్స్ థియేటర్ కి రావడానికి ఆసక్తి చూపించలేకపోవడం కూడా ఈ మూవీకి కొంత మైనస్‌గా మారింది. దీంతో ఆ బాక్సాఫీసు స్ట్రగుల్ మరింత పెరుగుతుంది.ఈ నేపథ్యంలో అర్జున్ సన్నాఫ్ వైజయంతి మూవీ ఇప్పుడు ఐదు రోజుల్లో ఎంత కలెక్ట్ చేసిందనే లెక్కలు వినిపిస్తున్నాయి. మొన్నటి వరకు 12కోట్లు వసూలు చేసినట్టు టీమ్ ప్రకటించింది. మంగళవారం ఇంకాస్త డల్ అయినట్టు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు సుమారు 13 కోట్ల వరకు వసూలు చేసిందని సమాచారం.ఈ లెక్కన ఈ మూవీ ఇప్పటి వరకు దాదాపు రూ.



6.5కోట్ల షేర్ మాత్రమే సాధించింది. అయితే ఈ మూవీ థియేట్రికల్ బిజినెస్ 19 కోట్లు అని సమాచారం. అంటే ఈ సినిమా బ్రేక్ ఈవెన్ కావాలంటే ఇంకా 12కోట్ల వరకు షేర్ రావాలి. దాదాపు 24కోట్ల గ్రాస్ సాధించాలి. ఇప్పుడున్న స్పందన చూస్తుంటే అది సాధ్యమేనా అనే డౌట్ వస్తుంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.విజయశాంతి చాలా సెలక్టీవ్‌గా మూవీస్ చేస్తుంది. రీఎంట్రీ తర్వాత ఆమె నటించిన రెండో చిత్రమిది. గతంలో మూవీలో నటించింది. అది పెద్ద హిట్ అయ్యింది.ఆ తర్వాత చాలా మంది మేకర్స్ ఆమెని అప్రోచ్ అయినా చేయలేదు. కేవలం కళ్యాణ్ రామ్ కోసం మాత్రమే చేసింది. అది కూడా ఇందులో తన పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండటం, తన గత చిత్రాన్ని తలపించేలా ఉండటంతోనే ఆమె చేసింది.సినిమా చేయడం మాత్రమే కాదు, ప్రమోషన్స్ లోనూ పాల్గొంది. తన భుజాలపై బాధ్యత వేసుకుని యాక్టివ్‌గా ప్రమోషన్స్ చేసింది. ఆమె కష్టం సినిమా జనాల్లోకి వెళ్లేందుకు, బాగా ప్రమోట్ అయ్యేందుకు హెల్ప్ అయ్యింది. కానీ ఆడియెన్స్ ని థియేటర్ కి తీసుకురావడంలో విఫలమవుతుంది.
ఇక ఇందులో కళ్యాణ్ రామ్‌కి జోడీగా సాయీ మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించింది. శ్రీకాంత్ ముఖ్య పాత్రలో అలరించారు. ఈ మూవీని అశోకా క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మించాయి. కళ్యాణ్ రామ్, అశోక్ వర్ధన్ ముప్ప, సునీల్ బలుసు నిర్మాతలు.

# స్టార్ నిర్మాతలతో పవన్ కళ్యాణ్ అత్యవసర భేటీ..



ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం మూడు సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. మరోవైపు నియోజకవర్గం అభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి పనుల్లో పాలుపంచుకుంటూ ప్రభుత్వ నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తాను పూర్తి చేయాల్సిన సినిమాలు ఆలస్యం అవుతూ వస్తున్నాయి. దీంతో ఆయా చిత్రాల నిర్మాతలు పవన్ కల్యాణ్ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. పవన్ స్టార్ ఇమేజ్ ను నమ్ముకుని ఇప్పటికే షూటింగ్ కోసం భారీగా ఖర్చు పెట్టారు నిర్మాతలు. కానీ ఇలా అర్థాంతరంగా ఆయన సినిమాలు ఆగిపోవడంతో నిర్మాతలు తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు సమాచారం.ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు, ఉస్తాద్ భగత్ సింగ్, ఓజీ చిత్రాలు చేస్తున్నారు. ప్రస్తుతం మూడు సినిమాల షూటింగ్స్ కూడా పవన్ రాకకోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నాయి. కానీ పవన్ కు మాత్రం రాష్ట్ర విధుల్లో తీరిక లేకుండా ఉండటం వల్ల షూటింగ్స్ కు హాజరు కాలేని పరిస్థితి ఈ నేపథ్యంలోనే ఆయా నిర్మాతలతో పవన్ కల్యాణ్ అత్యవసర భేటీ నిర్వహించినట్లు సమాచారం అందుతోంది. ఈ మీటింగ్ లో హరిహర వీరమల్లు, ఉస్తాద్ భగత్ సింగ్, ఓజీ చిత్రాల నిర్మాతలు పాల్గొన్నట్లు ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.అయితే ముందుగా 'హరి హర వీరమల్లు' చిత్రాన్ని మే 10 లోపు పూర్తి చేయాలని మీటింగ్ లో పవన్ కల్యాణ్ చెప్పాడట. ఈ సినిమాకు కేవలం నాలుగు రోజుల డేట్స్ ఇస్తే చాలని నిర్మాత ఏఎం రత్నం కోరడంతో పవన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత రానున్న మే నెలలోనే ఓజీ చిత్రాన్ని పూర్తి చేయడానికి పవన్ కల్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. అందుకు తగిన ఏర్పాట్లు చేయమని నిర్మాత %ణఎఎ% దానయ్యతో అన్నాడని టాక్. ఇక ఓజీ చిత్రాన్ని సెప్టెంబర్ 5న విడుదల చేయాలనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు సమాచారం. దీనిలో భాగంగా ముందుగా మొదటి లిరికల్ వీడియో సాంగ్ 'ఫైర్ స్ట్రోమ్'ను జూన్ లో విడుదల విషయం తెలిసిందే.

# ఆ ఇద్దరిని పక్కన పెట్టిన శివకార్తికేయన్ మరో క్రేజీ డైరెక్టర్ తో మూవీ



శివకార్తికేయన్ తదుపరి సినిమా దర్శకుడు : తమిళ చిత్ర పరిశ్రమలో ప్రముఖ నటుడు శివకార్తికేయన్. ప్రస్తుతం ఆయన నటించిన 'పరాశక్తి', 'మద్రాసి' అనే రెండు సినిమాలు నిర్మాణంలో ఉన్నాయి. 'పరాశక్తి' చిత్రానికి సుధా కొంగర దర్శకత్వం వహిసు_ండగా, 'మద్రాసి' చిత్రానికి ఎ. ఆర్. మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నారు. 'పరాశక్తి' చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతికి, 'మద్రాసి' చిత్రం ఈ ఏడాది సెప్టెంబర్ 5న విడుదల కానుంది.శివకార్తికేయన్ చేతిలో ఉన్న సినిమాలు'మద్రాసి' చిత్రంలో శివకార్తికేయన్ సరసన రుక్మిణి వసంత నటిస్తుండగా, విద్యుత్ జమాల్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. 'పరాశక్తి'లో శ్రీలీల కథానాయిక. ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్ పతాకంపై ఆకాష్ పాస్కరన్ నిర్మిస్తున్నారు.ఎస్కే తదుపరి సినిమా దర్శకుడు ఎవరు? ఈ రెండు సినిమాల తర్వాత శివకార్తికేయన్ ఎవరితో కలిసి పని చేయబోతున్నారనేది ఇప్పటివరకు ఒక రహస్యంగానే ఉంది.కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో నటించనున్న శివకార్తికేయన్. రజనీకాంత్‌తో 'పేట', విక్రమ్‌తో 'మహాన్' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన కార్తీక్ సుబ్బరాజ్

# టాలీవుడ్ సంచలన డైరెక్టర్‌తో అజిత్ 65వ సినిమా కోలీవుడ్ ని షేక్ చేస్తున్న వార్త వైరల్



కొత్త దర్శకులందరికీ అజిత్, విజయ్, కమల్, రజనీ లాంటి స్టార్ హీరోలతో సినిమా తీయాలనేది పెద్ద కల. విజయ్ రాజకీయాల్లోకి వెళ్ళిపోతున్నారు కాబట్టి సినిమాల్లో నటించరని ఇప్పటికే క్లారిటీ వచ్చేసింది.స్టార్ దర్శకుల ఫస్ట్ ఛాయిస్ అజిత్: రజనీ, కమల్ ఇద్దరూ వయసుకు తగ్గ కథలు ఎంచుకుంటున్నారు. యాక్షన్ సినిమాలకు అజిత్ పర్ఫెక్ట్. తమ సినిమాలతో 500, 1000 కోట్లు వసూలు చేసిన దర్శకులు కూడా అజిత్ తో సినిమా తీయడానికి ఆసక్తి చూపిస్తున్నారు.అజిత్ తర్వాతి సినిమా ఎవరితో? 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమా విజయవంతంగా ఆడుతున్న తరుణంలో, అజిత్ తర్వాతి సినిమా ఎవరి దర్శకత్వంలో ఉంటుందనేది అందరికీ ఆసక్తికరంగా మారింది.అజిత్ 65వ సినిమా గురించి ఒక వార్త వైరల్ అవుతోంది.'పుష్ప' దర్శకుడు సుకుమార్: తాజాగా 'పుష్ప' దర్శకుడు సుకుమార్ అజిత్ 65వ సినిమాకి దర్శకత్వం వహించే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.అజిత్ ప్రస్తుతం కారు రేసింగ్‌లో ఉన్నారు. ఆ పోటీలు అయినపోయిన తర్వాత నెక్స్ట్ సినిమాకి సంబంధించిన వార్తలు రానున్నాయి. ఫస్ట్ అజిత్ 64 మూవీ కూడా ఫైనల్ చేయాల్సి ఉంది.

# ప్రభాస్ తో ఇలియానా, ఛార్మి, ఆర్తి అగర్వాల్ నటించిన ఫ్లాప్ మూవీస్ గురించి తెలుసా



2003లో విడుదలైన ఈ సినిమా 3 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమై 2 కోట్లు వసూలు చేసింది. ప్రభాస్ కి ఇది రెండవ చిత్రం.
2004లో విడుదలైన 'అడవి రాముడు' 10 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమై 5 కోట్లు వసూలు చేసింది. ఈ చిత్రంలో ఆర్తి అగర్వాల్ హీరోయిన్ గా నటించింది. 2007లో విడుదలైన 'మున్నా' 12 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమై 10 కోట్లు మాత్రమే వసూలు చేసింది. ఈ మూవీలో ఇలియానా హీరోయిన్ గా నటించింది. 2009లో విడుదలైన 'ఏక్ నిరంజన్' కూడా ఫ్లాప్ సినిమా. ఈ చిత్రంలో కంగనా రనౌత్ హీరోయిన్ గా నటించింది. కంగనాకి తెలుగులో ఇది డెబ్యూ మూవీ. 2010లో విడుదలైన 'చక్రం' 12 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమై 10 కోట్లు వసూలు చేసింది.ఈ మూవీలో ఛార్మి, ఆసిన్ ప్రభాస్ తో కలసి నటించారు. 2012లో విడుదలైన 'రెబెల్' 50 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమై 47 కోట్లు వసూలు చేసింది. ప్రభాస్ తో ఈ మూవీలో తమన్నా నటించింది. 2022లో విడుదలైన 'రాధే శ్యామ్' 300 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమై 214 కోట్లు మాత్రమే వసూలు చేసింది. ఈ మూవీలో పూజ హెగ్డే నటించారు. 2023లో విడుదలైన 'ఆదిపురుష్' 650 కోట్ల బడ్జెట్‌తో నిర్మితమై 350 చేసింది.

# పహల్గాం ఉగ్రదాడిపై సల్మాన్ ఖాన్ సంచలన ట్వీట్



జమ్మూకశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పెహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన మారణహోమంలో 28 మంది టూరిస్టులు మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటనను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇదో పిరికిపంద చర్యగా అభివర్ణించాయి. అటు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. త్వరలోనే ప్రపంచం ఆశ్చర్యపోయే విధంగా ఉగ్రమూకలకు బదులు చెప్తామని అన్నారు.అటు సినిమా ఇండస్ట్రీ నుంచి అనేకమంది సెలబ్రిటీలు.. బాలీవుడ్, టాలీవుడ్ అని తేడా లేకుండా ఉగ్రమూకల చర్యను తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబాలను ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. అయితే తాజాగా ఈ ఘటనపై బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ సంచలన ట్వీట్ చేశారు. ఇప్పటికే ఆయనకు అనేక వర్గాల నుంచి డెత్ త్రెట్స్ వస్తున్నాయి. చంపేస్తాం అంటూ బెదిరింపు కాల్స్ హల్ చల్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఆయన చేసిన ట్వీట్ సర్వత్రా ఆసక్తిని రేపుతోంది.బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ ఈ ఘటనపై తన అధికారిక ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఉగ్రవాదుల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. భూతల స్వర్గమైన కశ్మీర్ నరకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని అన్నారు. బాధిత కుటుంబాల కోసం తన హృదయం పశ్చాత్తాపపడుతోందని తెలిపారు. ఒక్క అమాయకుడిని చంపినా అది మొత్తం విశ్వాన్నే చంపిన దానితో సమానమని ఎమోషనల్ అయ్యారు. ఈ మేరకు పహల్గాం ఉగ్రదాడిని తాను ఖండిస్తున్నానని సల్మాన్ ఖాన్ పేర్కొన్నారు. ఆయన ట్వీట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861